జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం



WANTED

గత 15 సంవత్సరాలుగా ప్రజల మన్ననలు పొందుతూ ప్రజల సమస్యలే ధ్యేయంగా పోరాడుతున్న "ప్రజాజ్యోతి" జాతీయ దినపత్రికకు తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ వ్యాప్తంగా జిల్లా స్టాఫ్ రిపోర్టర్, నియోజకవర్గ ఇంఛార్జీలు మరియు మండల రిపోర్టర్లు కావలెను.

అనుభవం కలిగిన రిపోర్టర్లు మరియు చక్కటి వార్తలు రాయగలిగే కొత్తవారికి కూడా అవకాశం కల్పించబడును.

ప్రజాజ్యోతి

సంప్రదించవలసిన నెంబర్లు 9440231967, 7989694528



రంగారెడ్డి సోమవారం 29 సెప్టెంబర్ 2025 సంపుటి : 15 సంచిక : 263 వెల: రూ.5 పేజీలు: 08 RNI NO.APTEL/2010/36516

విక్రం సంవత్సరం - పింగళ 2081, ఆషాఢము 3 ఇండియన్ సివిల్ క్యాలెండర్ - 1946, ఆషాఢము 17 పూర్ణిమంతా - 2081, ఆషాఢము 16 అమాంత - 2081, ఆషాఢము 3 తిథి శుక్లపక్షం తదియ నక్షత్రం పుష్యమి

Published from GUNTOORU, VIJAYAWADA, VISHAKAPATANAM, TIRUPATHI http://www.prajajyothinews.com Mail: prajajyothidaily@gmail.com





## 470 మంది పరిశీలకులు

- బిహార్, మరో 7 రాష్ట్రాలకు 470 మంది పరిశీలకులను నియమించిన ఈసీ
- ఎన్నికలు సజావుగా, నిష్పక్షికంగా నిర్వహించేలా అధికారులు తమ బాధ్యతలు నిర్వహిస్తారు
- 470 మంది అధికారుల్లో 320 మంది ఐఏఎస్‌లు, 60 మంది ఐపీఎస్‌లు, 90 మంది ఐఆర్ఎస్, ఐఆర్ఏఎస్, ఐసీఏఎస్ సర్వీసులకు చెందిన వారు ఉన్నారు
- అభ్యర్థుల ఎన్నికల వ్యయాన్ని పరిశీలించేందుకు ఎక్స్‌పెండిచర్ అబ్జర్వర్లను నియమించాం




## మళ్లీ భారీ ఎన్‌కౌంటర్

- మావోయిస్టుల మృతదేహాలు స్వాధీనం
- భారీ ఎన్‌కౌంటర్‌లో ముగ్గురు మావోయిస్టులు మృతి
- కొన్ని గంటల తర్వాత మావోయిస్టుల వైపు నుంచి కాల్పులు ఆగిపోయాయి
- తాజాగా ఛత్తీస్‌గఢ్‌లో దాదాపు 71 మంది మావోయిస్టులు.. ఒకే సారి రాష్ట్ర ప్రభుత్వం ఎదుట లొంగిపోయిన సంగతి తెలిసిందే

# జీఎస్టీ సంస్కరణలను ప్రజలకు వివరించాలి

- రాష్ట్రానికి ఆదాయం తగ్గినా ప్రజలకు లబ్ధి
- టీడీపీ కేడర్ తో చంద్రబాబు టెలికాన్ఫరెన్స్
- జీఎస్టీ ఉత్సవ్ నిర్వహణపై పార్టీ ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, కార్యకర్తలకు సూచనలు
- కేంద్రం తీసుకొచ్చిన ఈ మార్పులను ఈ మార్పులను ప్రజలకు వివరించాలని క్యాడర్కు దిశానిర్దేశం
- "పార్టీ కార్యకర్తలైనా, నాయకులైనా ప్రజలకు దగ్గరగా ఉండాలి
- ఎన్నికల సమయంలోనే ప్రజల వద్దకు వెళ్తానంటే ప్రజలు హర్షించరు
- జీఎస్టీ సంస్కరణలను ప్రజలకు కార్యకర్తలు వివరించాలి
- రాష్ట్రవ్యాప్తంగా 60 వేల సమావేశాలు పెట్టి ప్రజలకు వివరించాలి
- 11 మంది వైకాపా ఎమ్మెల్యేలు శాసనసభకు రారు
- కూటమిలోని పార్టీలు ఉమ్మడిగా జీఎస్టీ సంస్కరణల ఉత్సవ్ ప్రచారాన్ని నిర్వహించాలి



**అమరావతి**

"పార్టీ కార్యకర్తలైనా, నాయకులైనా ప్రజలకు దగ్గరగా ఉండాలి. ఎన్నికల సమయంలోనే ప్రజల వద్దకు వెళ్తానంటే ప్రజలు హర్షించరు. జీఎస్టీ సంస్కరణలను ప్రజలకు కార్యకర్తలు వివరించాలి. కూటమి పార్టీలు జీఎస్టీ సంస్కరణల ఉత్సవ్ ప్రచారం చేపట్టాలి. రాష్ట్రవ్యాప్తంగా 60 వేల సమావేశాలు పెట్టి ప్రజలకు వివరించాలి. 11 మంది వైకాపా ఎమ్మెల్యేలు శాసనసభకు రారు. ఆ పార్టీ ఎమ్మెల్సీలు మాత్రం సభకు వస్తున్నారు.. ఇదేం ద్వంద్వ వైఖరి" అని చంద్రబాబు ప్రశ్నించారు. వస్తు సేవల పన్ను (జీఎస్టీ) లో కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన సంస్కరణలు దేశం చరిత్రలోనే నూతన అధ్యాయమని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు పేర్కొన్నారు. ఈ సంస్కరణలతో రాష్ట్రానికి వచ్చే ఆదాయం తగ్గుతుందని, అయితే, రాష్ట్రంలోని పేద, మధ్య తరగతి ప్రజలకు పెద్ద - మిగతా3లో




## ప్రజారోగ్య సంరక్షణే ధ్యేయంగా కూటమి పాలన

- వైద్యారోగ్యశాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్
- మరో 3,402 మందికి రూ.7కోట్ల విలువైన 'గోల్డెన్ అవర్' చికిత్స
- 15 నెలల్లో 1.41 లక్షల మందికి గుండె సంబంధిత శస్త్రచికిత్సలు
- 161 ప్రైవేటు ఆస్పత్రులు, 26 ప్రభుత్వ ఆస్పత్రుల్లో గుండె సంబంధిత వ్యాధుల చికిత్స ప్రస్తుతం అందుబాటులో

**అమరావతి**

ఎన్టీఆర్ వైద్య సేవా ట్రస్టు ద్వారా గడిచిన 15 నెలల్లో 1.41 లక్షల మందికి గుండె సంబంధిత శస్త్రచికిత్సలు నిర్వహించినట్లు ఏపీ వైద్యారోగ్యశాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ తెలిపారు. దీని కోసం రూ.996 కోట్లు ఖర్చు చేసినట్లు చెప్పారు. మరో 3,402 మందికి రూ.7కోట్ల విలువైన 'గోల్డెన్ అవర్' చికిత్స నిర్వహించినట్లు చెప్పారు. ఈ నెల 29 (సోమవారం) ప్రపంచ హృదయ - మిగతా3లో

## మన వ్యవస్థలోనే ఏదో లోపముంది

- వరుస తొక్కిసలాట ఘటనలపై థరూర్
- దేశంలోని పలు ప్రాంతాల్లో జరుగుతున్న ఇటువంటి ఘటనలు మన వ్యవస్థలో ఉన్న లోపాలను ఎత్తి చూపుతున్నాయి
- భవిష్యత్తులో ఇటువంటి ప్రమాదాలు జరగకుండా ఉండాలంటే ఇకనైనా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అప్రమత్తమవ్వాలి



# ఏపీలో తగ్గనున్న విద్యుత్ ఛార్జీలు

- ట్రూడౌన్ ప్రకటించిన కూటమి సర్కారు
- గత ప్రభుత్వ హయాంలో పెంచిన ఛార్జీలను తిరిగివ్వనున్న విద్యుత్ శాఖ
- నవంబర్ నెల నుంచి వచ్చే ఏడాది అక్టోబర్ వరకు మినహాయింపు చేయనున్న సిబ్బంది



**అమరావతి**

ఆంధ్రప్రదేశ్ ప్రజలకు కూటమి ప్రభుత్వం శుభవార్త చెప్పింది. గత ప్రభుత్వం మోపిన విద్యుత్ ఛార్జీల భారాన్ని తగ్గిస్తున్నట్లు ప్రకటించింది. ట్రూఅప్ పేరుతో వైసీపీ ప్రభుత్వ హయాంలో వసూలు చేసిన సుమారు 923.55 కోట్లను ప్రస్తుతం మినహాయించనున్నట్లు పేర్కొంది. ఈ మేరకు ఏపీఈఆర్సీ శనివారం ఉత్తర్వులు జారీ చేసింది. దీంతో నవంబర్ నెల నుంచి వచ్చే ఏడాది అక్టోబర్ వరకు విద్యుత్ - మిగతా3లో



## అక్టోబర్ 2న ఖాదీ వస్త్రాలే ధరించండి

- స్వాతంత్ర్య పోరాట సమయంలో స్వదేశీ ఉత్పత్తులపై మహాత్మా గాంధీ ప్రజల్లో పెద్ద ఎత్తున అవగాహన కల్పించారు
- కాలక్రమంలో ఖాదీకి ప్రజాదరణ క్షీణించినప్పటికీ.. గత 11 ఏళ్లుగా మళ్లీ ఖాదీ ఉత్పత్తి పెరిగింది
- ప్రపంచ ఆర్థిక రంగం అస్థిరతను, అనిశ్చితిని ఎదుర్కొంటున్న తరుణంలో మిగతా దేశాల మాదిరిగానే మనం కూడా సొంత ఆర్థిక ప్రయోజనాల విషయంలో అప్రమత్తంగా ఉండాలి
- రాజకీయ పార్టీలు కూడా విభేదాలను పక్కనబెట్టి దీనిపై దేశవ్యాప్త విప్లవానికి నడుం బిగించాలి

# టెక్నాలజీతో ఫైట్



- టీడీపీ వర్సెస్ వైసీపీ
- 2019 నుంచి ఇటువంటి రాజకీయాలు ఆంధ్రప్రదేశ్‌లో ఊపందుకున్నాయి
- నాడు వైసీపీ అధికారంలో ఉన్నప్పుడు జనసేన అధినేత పవన్ కల్యాణ్, నాటి ప్రతిపక్ష నేత చంద్రబాబు నాయుడు, నారా లోకేశ్ లపై వ్యక్తిగత వ్యాఖ్యలు చేస్తూ వైసీపీ నేతలు రెచ్చగొట్టే విధంగా వ్యవహరించారు
- 2024 లో వైసీపీ అధికారం కోల్పోయిన నాటి నుంచి వైఎస్ జగన్ ను పులివెందుల ఎమ్మెల్యే అని మంత్రుల నుంచి అందరూ సంబోధిస్తున్నారు

**కడప**

నువ్వు ఒక మాటంటే.. నేను నాలుగంటా.. అన్నట్లుంది నేడు ఆంధ్రప్రదేశ్ రాజకీయాలు. అనడం ఎందుకు...? అనిపించుకోవడం ఎందుకు? అన్న సామెత ఇప్పుడు రాజకీయ పార్టీలకు ఖచ్చితంగా సరిపోతుంది. 2019 నుంచి ఇటువంటి రాజకీయాలు ఆంధ్రప్రదేశ్ లో ఊపందుకున్నాయి. నాడు వైసీపీ అధికారంలో ఉన్నప్పుడు జనసేన అధినేత పవన్ కల్యాణ్, నాటి ప్రతిపక్ష నేత చంద్రబాబు నాయుడు, నారా లోకేశ్ లపై వ్యక్తిగత వ్యాఖ్యలు చేస్తూ వైసీపీ నేతలు రెచ్చగొట్టే విధంగా వ్యవహరించారు. అప్పుడు అధికారంలో ఉండబట్టి నడిచింది.. ఇప్పుడు అదే అధికారం కోల్పోయిన తర్వాత అదే పరిస్థితి వైసీపీ నేతలకు మాత్రమే కాదు పార్టీ అధినేత జగన్ కు కూడా ఎదురవుతుంది. 2024 లో వైసీపీ అధికారం కోల్పోయిన నాటి నుంచి వైఎస్ జగన్‌ను - మిగతా3లో




## 'నా పార్టీ టాప్‌లో లేదా కింద ఉంటుంది'

- ప్రతిపక్ష కూటమి మూడో స్థానానికి పరిమితమవుతుంది
- తన పార్టీ జన్ సూరజ్ 243 సీట్లలో పోటీ చేస్తుంది
- బీహార్ ఎన్నికలపై ప్రశాంత్‌కిషోర్

## డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్‌ను పరామర్శించిన సీఎం చంద్రబాబు



- వైరల్ ఫీవర్‌తో బాధపడుతున్న ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్‌ను సీఎం చంద్రబాబు పరామర్శ
- ఆదివారం మధ్యాహ్నం హైదరాబాద్‌లోని పవన్ కల్యాణ్ నివాసానికి వెళ్లిన సీఎం చంద్రబాబు
- ఆయన ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్న సీఎం
- పవన్ కల్యాణ్ త్వరగా కోలుకోవాలని ఆకాంక్ష

# అక్టోబర్ 2న ఖాదీ వస్త్రాలే ధరించండి

**ఇంటర్నెట్ డెస్క్:** 'వికసిత్ భారత్' లక్ష్య సాధనకు దేశ ప్రజలు స్వయం సమృద్ధి బాటలో నడవడం తప్పనిసరని ప్రధాని నరేంద్ర మోదీ అన్నారు. ఇందుకోసం స్వదేశీ తయారీ ఉత్పత్తులే విక్రయించాలని దేశ ప్రజలకు విజ్ఞప్తి చేశారు. మన్‌కీ బాత్ 126వ కార్యక్రమంలో ఆదివారం మోదీ మాట్లాడుతూ.. అక్టోబర్ 2న గాంధీ జయంతిని పురస్కరించుకొని ప్రజలంతా ఖాదీ వస్త్రాలు కొనుగోలు చేసి.. ధరించాలని కోరారు. స్వాతంత్ర్య పోరాట సమయంలో స్వదేశీ ఉత్పత్తులపై మహాత్మా గాంధీ ప్రజల్లో పెద్ద ఎత్తున అవగాహన కల్పించారన్నారు. కాలక్రమంలో ఖాదీకి ప్రజాదరణ క్షీణించిన ప్పటికీ.. గత 11 ఏళ్లుగా మళ్లీ ఖాదీ ఉత్పత్తి పెరిగిందని అన్నారు. ప్రపంచ ఆర్థిక రంగం అస్థిరతను, అనిశ్చితిని ఎదుర్కొంటున్న తరుణంలో మిగతా దేశాల మాదిరిగానే మనం కూడా సొంత ఆర్థిక ప్రయోజనాల విషయంలో అప్రమత్తంగా ఉండాలని, స్వదేశీ ఉత్పత్తుల వాడకానికి పెద్దపీట వేయాలని ప్రధాని మోదీ పిలుపునిచ్చారు. రాజకీయ పార్టీలు కూడా విభేదాలను పక్కనబెట్టి దీనిపై దేశవ్యాప్త విప్లవానికి నడుం బిగించాలని, కేవలం భారతీయులు తయారుచేసిన వస్తువులనే కొనుగోలు చేయాలన్నారు.

**భారత పుత్రికలు ఎటువంటి పరిస్థితులనైనా ఎదుర్కోగలరు..**

భారత నావికాదళానికి చెందిన ఇద్దరు అధికారిణులు, లెఫ్టినెంట్ కమాండర్ దిల్నా, లెఫ్టినెంట్ కమాండర్ రూపల ధైర్య సాహసాలను ప్రధాని మోదీ ప్రశంసించారు. సముద్ర గర్భంలో వారు చూపుతున్న తెగువను కొనియాడారు. భారత పుత్రికలు కఠినమైన పరిస్థితులను సైతం సమర్థంగా ఎదుర్కొంటూ ముందుకు సాగుతున్నారన్నారు. మన్‌కీ బాత్‌లో భాగంగా వారిరువురితో ఫోన్‌లో సంభాషించారు.

**భగత్ సింగ్, లతా మంగేష్కర్‌లకు నివాళి..**

స్వాతంత్ర్య సమర యోధుడు భగత్ సింగ్ భారతరత్న, ప్రముఖ గాయని లతా మంగేష్కర్ ల జయంతి సందర్భంగా ప్రధాని మోదీ వారికి శ్రద్ధాంజలి ఘటించారు. దేశ



స్వాతంత్ర్యం కోసం భగత్ సింగ్ ఉరికంబం ఎక్కారని..దానికి ముందు ఆయన ఆంగ్లేయులకు లేఖ రాశారని అన్నారు. ఇందులో తమను ఉరి కంబాలకు బదులు తూటాలతో చంపాలని భగత్‌సింగ్ కోరినట్లు తెలిపారు. ఆ లేఖ ఆయన సాహసానికి నిదర్శనమని కొనియాడారు. ప్రజా సమస్యల పరిష్కారంలో భగత్ సింగ్ ఎప్పుడూ ముందుండే వారన్నారు. ఆయనను ఆదర్శంగా తీసుకొని ముందుకు వెళ్లాలని యువతకు సూచించారు. ప్రముఖ గాయని లతా మంగేష్కర్ పాడిన దేశభక్తి గీతాలు ప్రజలపై తీవ్ర ప్రభావాన్ని చూపాయన్నారు. భారతీయ సంస్కృతి, సంగీతంపై ఆసక్తి ఉన్న ఎవరైనా ఆమె పాటలను విని మంత్రముగ్ధులైపోతారని కొనియాడారు.

**ఛత్ పూజకు యునెస్కో గుర్తింపు: ప్రధాని మోదీ**

ప్రధాని నరేంద్ర మోదీ ఈరోజు (సెప్టెంబర్ 28) తన నెలవారీ రేడియో కార్యక్రమం 'మన్ కీ బాత్' 126వ ఎపిసోడ్‌లో ప్రసంగించారు. ముందుగా ఆయన స్వాంతత్ర్య సమరయోధుడు భగత్ సింగ్‌కు నివాళులర్పించారు. భగత్ సింగ్ ప్రతి భారతీయునికి, ముఖ్యంగా దేశంలోని యువతకు స్ఫూర్తిదాయకుడని అన్నారు. ఉరి తీయడానికి ముందు భగత్ సింగ్.. బ్రిటిష్ వారికి ఒక లేఖ రాశారు. 'నన్ను, నా సహచరులను యుద్ధ ఖైదీలుగా చూడాలని నేను కోరుకుంటున్నాను. అందుకే ఉరితీయడంతో కాకుండా నేరుగా కాల్చి చంపడం ద్వారా మా ప్రాణాలను తీయాలి' అని ఆయన కోరారని ప్రధాని మోదీ గుర్తు చేశారు. లతా మంగేష్కర్ జయంతి కూడా ఈ రోజే కావడంతో ప్రధానమంత్రి ఆమెను స్మరించుకున్నారు. ఆమె పాడిన దేశభక్తి గీతాలు ప్రజలపై తీవ్ర ప్రభావాన్ని చూపాయని అన్నారు. లతా దీదీకి హృదయపూర్వక నివాళి అర్పిస్తున్నానని పేర్కొన్నారు. ఆమె ప్రతి సంవత్సరం తప్పకుండా నాకు రాఖీ పంపేదని ?ప్రధాని పేర్కొన్నారు. ఇదే కార్యక్రమంలో ప్రధాని మోదీ లెఫ్టినెంట్ కమాండర్ దిల్నా, లెఫ్టినెంట్ కమాండర్ రూపతో సంభాషించారు. ఈ ఇద్దరు ధైర్యవంతులైన అధికారులను ప్రజలకు పరిచయం చేయాలనుకుంటున్నానని అన్నారు. ఛత్ పూజను యునెస్కో సాంస్కృతిక వారసత్వ జాబితాలో చేర్చడానికి భారత ప్రభుత్వం కృషి చేస్తోందని ప్రధానమంత్రి మోదీ తెలిపారు. ఛత్ పూజ సూర్య దేవునికి సంబంధించిన పూజ. భక్తులు అస్తమించే సూర్యుని ముందు ప్రార్థనలు చేస్తారని ప్రధాని వివరించారు. ఈ పండుగ ఇప్పుడు ప్రపంచవ్యాప్తంగా గుర్తింపు పొందుతోందన్నారు. ఛత్ పూజ దీపావళి తర్వాత వచ్చే ముఖ్యమైన పండుగ. భారత ప్రభుత్వం చేసిన ప్రయత్నాల కారణంగా, కోల్‌కతా దుర్గా పూజ కూడా యునెస్కో జాబితాలో భాగమైంది. మన సాంస్కృతిక కార్యక్రమాలకు ప్రపంచవ్యాప్త గుర్తింపు లభిస్తే, ప్రపంచం కూడా వాటి గురించి తెలుసుకుంటుందని మోదీ పేర్కొన్నారు. గాంధీ జయంతి సందర్భంగా అక్టోబర్ 2న కొన్ని ఖాదీ ఉత్పత్తులను కొనుగోలు చేయాలని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ప్రజలను కోరారు. గత 11 ఏళ్లలో దేశ ప్రజలలో ఖాదీపై ఆకర్షణ గణనీయంగా పెరిగిందన్నారు. మన చేనేత, హస్తకళల రంగం కూడా గణనీయమైన మార్పులను చూస్తోందన్నారు. ఇదే కార్యక్రమంలో 100 ఏళ్ల ఆర్‌ఎస్‌ఎస్ స్ఫూర్తిదాయక ప్రయాణాన్ని ప్రధానమంత్రి మోదీ ప్రశంసించారు. త్యాగం, సేవా స్ఫూర్తి, క్రమశిక్షణ సంఘ్‌కున్న నిజమైన బలమని ప్రధాని అన్నారు. లక్షలాది మంది స్వచ్ఛంద సేవకులు తమ ప్రతి ప్రయత్నంలో దేశం ముందు అనే స్ఫూర్తితో ముందడుగు వేస్తారని ప్రధాని మోదీ పేర్కొన్నారు.

# కరూర్ తొక్కిసలాటలో కుట్ర కోణం..
# మద్రాస్ హైకోర్టుకు టీవీకే

తమిళనాడు రాష్ట్రంలోని కరూర్ జిల్లాలో టీవీకే ప్రచార ర్యాలీలో జరిగిన తొక్కిసలాట అంశం రాజకీయరంగు పులుముకుంది. ఈ తొక్కిసలాట వెనుక కుట్ర కోణం ఉందని, స్వతంత్ర దర్యాప్తు జరపాలని టీవీకే మద్రాస్ హైకోర్టు ను ఆశ్రయించింది. ర్యాలీ జరుగుతుండగా కొందరు రాళ్లు రువ్వారని, ఆ వెంటనే పోలీసులు లాఠీ ఛార్జ్ చేశారని, దాంతో అక్కడ గందరగోళ పరిస్థితులు నెలకొన్నాయని టీవీకే కోర్టుకు తెలిపింది. ఆ గందరగోళ పరిస్థితుల్లోనే తొక్కిసలాట చోటుచేసుకుందని ఆరోపించింది. అందుకే ఘటనపై స్వతంత్ర దర్యాప్తు కోరుతున్నామని సోమవారం మద్రాస్ హైకోర్టులోని మధురై బెంచ్‌లో టీవీకే పిటిషన్ వేసింది. ఘటనపై విచారణను ప్రత్యేక దర్యాప్తు బృందం లేదా సీబీఐకి అప్పగించాలని కోరామని టీవీకే న్యాయవాది అరివళగన్ ఓ వార్తా సంస్థకు చెప్పారు. ఘటనలో కుట్ర కోణం ఉందనేందుకు స్థానిక ప్రజల నుంచి తమకు విశ్వసనీయ సమాచారం ఉందని చెప్పారు. అందుకు సంబంధించి కొన్ని సీసీటీవీ దృశ్యాలు కూడా ఉన్నట్లు తెలిపారు. టీవీకే ర్యాలీలో నిబంధనలను ఉల్లంఘించారంటూ రాష్ట్ర ప్రభుత్వం చేసిన ఆరోపణలను అరివళగన్ తోసిపుచ్చారు. గత రెండు నెలలుగా పలు ప్రాంతాల్లో కార్యక్రమాలు నిర్వహించగా.. ఎక్కడా ఇలాంటి ఘటన చోటుచేసుకోలేదన్నారు. కానీ కరూర్‌లోనే తొక్కిసలాట జరగడంపై సందేహాలు ఉన్నట్లు తెలిపారు. కాగా ఈ తొక్కిసలాటలో 39 మంది ప్రాణాలు కోల్పోయారు. 50 మందికిపైగా గాయపడ్డారు.

కరూర్ కన్నీరు.. హృదయవిదారక దృశ్యాలు

ఊపిరి సలపని పరిస్థితుల్లో ప్రాణాల కోసం పాకులాడిన





యువత.. చేతులు జోడించి ప్రాణభిక్ష కోరుతూ ఆర్థించిన వృద్ధురాలు.. తన బిడ్డ కనిపించడం లేదంటూ ఓ తల్లి పడ్డ ఆవేదన.. ఆ పక్కనే పడి ఉన్న ఓ చిన్నారి మృతదేహం.. ఇవన్నీ ఇప్పుడు కరూర్ విషాదాన్ని ప్రపంచానికి చూపిస్తున్నాయి. కరూర్ వెలుచామైపురం టీవీకే ర్యాలీలో ఘోర విషాదం.. 39 మందిని బలిగింది. అనుమతించిన దానికంటే రెట్టింపు సంఖ్యల్లో జనం హాజరు కావడం, వాళ్లను పోలీసులు అదుపు చేయలేకపోవడం, ఆంబులెన్స్‌లకు దారి ఇచ్చే క్రమంలో తొక్కిసలాట జరిగిందని స్పష్టమవుతోంది. ఈ ఘటనకు సంబంధించి కేసులు నమోదయ్యాయి. ఇటు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు, అటు టీవీకే పరిహారాలు ప్రకటించాయి. న్యాయపరమైన విచారణ జరుగుతోంది. అదే సమయంలో.. ఈ ఘటనకు సంబంధించిన ఘటన హృదయ విదారక దృశ్యాలు ఇప్పుడు నెట్టింట చక్కర్లు కొడుతున్నాయి. చెల్లా చెదురైన చెప్పులు, టీవీకే జెండాలు అక్కడి పరిస్థితి తీవ్రతను అద్దం పడుతున్నాయి. పరామర్శకు వచ్చిన నేతలకు తన రెండేళ్ల బిడ్డ విగతజీవిగా మారిందని చూపిస్తూ ఓ తండ్రి పెట్టిన రోదన అక్కడున్నవారిని కంటతడి పెట్టించింది.

## ఇజ్రాయెల్-హమాస్ యుద్ధం..
## గాజాలో 66 వేలు దాటిన మృతుల సంఖ్య

దాదాపు రెండేళ్లుగా ఇజ్రాయెల్-హమాస్ మధ్య యుద్ధం జరుగుతోంది. అంతర్జాతీయంగా తీవ్ర విమర్శలు ఎదురవుతు న్నప్పటికీ హమాస్ రెబెల్స్ లక్ష్యంగా గాజాపై ఇజ్రాయెల్ దాడులు ఆపడం లేదు. ఈ దాడువల్ల గాజాలో మృతుల సంఖ్య 66 వేలు దాటింది. దాదాపు 1.68 లక్షల మంది గాయపడ్డారు. గాజా ఆరోగ్య శాఖ ఈ విషయాన్ని వెల్లడించింది. మృతుల్లో దాదాపు సగం మంది మహిళలు, చిన్నారులేనని అంచనా వేసింది. శిథిలాల కింద వేల మంది చిక్కుకున్నట్లు భావిస్తోంది. గత 24 గంటల్లోనే 79 మంది మరణించినట్లు తెలిపింది. అయితే మొత్తం మృతుల సంఖ్యలో సామాన్య పౌరులు ఎందరు, యుద్ధంలో పాల్గొన్న వారు ఎంతమంది ఉన్నారనే విషయంపై స్పష్టత ఇవ్వలేదని పేర్కొంది.

**బ్రాంచ్ మూసివేత గురించి నోటీసు**

GRIHUM HOUSING FINANCE
Apna Ghar. Apni Pehchan.

**గృహం హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్**
(గతంలో పూనావాల హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్)
**CIN : U65922PN2004PLC208751**
**రిజిస్టర్డ్ ఆఫీస్:** 6వ అంతస్తు, బి బిల్డింగ్, గంగా ట్రూనో, లోహెగావ్, పూణే మహారాష్ట్ర-411 014, వెబ్‌సైట్: www.grihumhousing.com
**ఫోన్:** 020 67808091

**హైదరాబాద్ (తెలంగాణ)లోని** మా కింది శాఖ ఈ నోటీసు నుండి 90 రోజుల తర్వాత మూసివేయబడుతుందని మా కస్టమర్(లు), పాలసీదారు(లు) మరియు ప్రజలకు ఇందుమూలంగా తెలియజేయబడుతున్నది.

**హైదరాబాద్ బ్రాంచ్ లొకేషన్**
ఇం.నం. 5-5-35/164, ప్లాట్ నం.13 మరియు 14, సర్వే నం. 399
ప్రశాంత్ నగర్, కూకట్‌పల్లి, హైదరాబాద్, తెలంగాణ-500072

పైన పేర్కొన్న వ్యవధి తర్వాత, ఈ బ్రాంచ్‌లోని ఏదైనా దానితో ఏవైనా సందేహాలు లేదా పరిష్కారం కాని బిజినెస్ ఉన్న ఎవరైన వ్యక్తి(లు) **+91-1800-266-3204 (టోల్ ఫ్రీ)** నంబర్‌లో మమ్మల్ని సంప్రదించవచ్చు లేదా **customercare@grihumhousing.com** కు ఈ-మెయిల్ చేయవచ్చు.

## భారత్ విషయాల్లో జోక్యం చేసుకోం: రష్యా

**ఇంటర్నెట్‌డెస్క్:** ఈ ఏడాది చివర్లో రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్ భారత్‌లో పర్యటించనున్నట్లు ఆ దేశ విదేశాంగ మంత్రి సెర్గీ లవ్రోవ్ పేర్కొన్నారు. ఐక్యరాజ్యసమితి జనరల్ అసెంబ్లీ సమావేశాల కు ఆయన హాజరయ్యారు. అనంతరం భారత విలేకరులతో మాట్లాడారు. డిసెంబరులో పుతిన్ భారత్‌లో



పర్యటించేందుకు సిద్ధమవుతున్నారని లవ్రోవ్ తెలిపారు. ఇరు దేశాల మధ్య విస్తృతమైన ద్వైపాక్షిక అజెండా ఉందన్నారు. వాణిజ్యం, సైనిక, సాంకేతికత, కృత్రిమ మేధ వంటి కీలక విషయాల్లో సన్నిహిత సంబంధాలు ఉన్నాయని పేర్కొన్నారు. ఇరుదేశాల మధ్య జరిగే సాధారణ దౌత్య చర్చల్లో భాగంగా ఈ ఏడాదిలో విదేశాంగ మంత్రి ఎస్.జైశంకర్ మాస్కోలో పర్యటించే అవకాశం ఉందని, తాను కూడా భారత్‌లో పర్యటిస్తానని తెలిపారు. వాణిజ్యం, ఇంధన సంబంధిత అంశాల్లో భారత్ చర్యల్లో తాము జోక్యం చేసుకోమని లవ్రోవ్ స్పష్టం చేశారు. వీటిపై స్వయంగా నిర్ణయాలు తీసుకొనే సామర్థ్యం ఆ దేశానికి ఉందన్నారు. చమురు వాణిజ్య విధానాలపై భారత వైఖరిని ఆయన కొనియాడారు. ఈ సందర్భంగా చమురు కొనుగోళ్లపై ఇంతకుముందు జైశంకర్ పేర్కొన్న విషయాలను లవ్రోవ్ మరోసారి ప్రస్తావించారు. అమెరికా తన చమురును అమ్మాలనుకుంటే.. దీనికి సంబంధించిన నిబంధనలపై చర్చించేందుకు సిద్ధంగా ఉన్నామని జైశంకర్ పేర్కొన్నట్లు తెలిపారు. కానీ, యూఎస్‌తో కాకుండా రష్యా లేదా ఇతర దేశాలతో వాణిజ్యం కొనసాగించడం అనేది తమ సొంత విషయమని ఆయన తెలిపినట్లు వెల్లడించారు. దీనిని ఉదహరిస్తూ భారత్‌కు ఆత్మగౌరవం ఉందని లవ్రోవ్ వ్యాఖ్యానించారు.

## మన వ్యవస్థలోనే ఏదో లోపముంది



**ఇంటర్నెట్ డెస్క్:** కరూర్‌లో సినీనటుడు, టీవీకే పార్టీ వ్యవస్థాపకుడు విజయ్ ర్యాలీలో జరిగిన తొక్కిసలాట లో 39మంది ప్రాణాలు కోల్పోవడంపై కాంగ్రెస్ సీనియర్ నేత శశి థరూర్ విచారం వ్యక్తం చేశారు. దేశంలోని పలు ప్రాంతాల్లో జరుగుతున్న ఇటువంటి ఘటనలు మన వ్యవస్థలో ఉన్న లోపాలను ఎత్తి చూపుతున్నాయన్నారు. ఇటీవల బెంగళూరులో జరిగిన తొక్కిసలాటలో అమాయకులు ప్రాణాలు కోల్పోవడాన్ని గుర్తు చేసుకున్నారు. భవిష్యత్తులో ఇటువంటి ప్రమాదాలు జరగకుండా ఉండాలంటే ఇకనైనా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అప్రమత్తమవ్వాలని అన్నారు. ప్రముఖులు నిర్వహించే అన్ని రకాల కార్యక్రమాలకు కఠిన నియమాలను, భద్రతా ప్రోటోకాల్‌లను రూపొందించాలని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు విజ్ఞప్తి చేశారు. మన దేశంలో జనసమూహ నిర్వహణను అమలు చేయడంలోనే ఏదో తప్పు జరుగుతోందని..అందువల్లే ప్రతి ఏడాది ఏదో ఒక ప్రాంతంలో ఇటువంటి ఘటనలు చోటుచేసుకుంటున్నాయని అన్నారు. సాధారణ ప్రజల భద్రత, ప్రాణాలను దృష్టిలో పెట్టుకొని.. జాతీయ స్థాయిలో ఇటువంటి సభలు, సమావేశాల ఏర్పాటుకు కఠిన నిబంధనలు రూపొందించాలని కోరారు. తమిళనాడు కరూర్‌లో విజయ్ ప్రచార ర్యాలీలో ఈ తొక్కిసలాట ఘటన చోటుచేసుకున్న సంగతి తెలిసిందే. ఇక్కడ జరిగిన తొక్కిసలాటలో 40 మంది మంది ప్రాణాలు కోల్పోయారు. ఈ క్రమంలో విజయ్ ఎక్స్‌గ్రేషియా ప్రకటించారు. మృతుల కుటుంబాలకు రూ.20లక్షలు, గాయపడిన వారికి రూ.2లక్షలు చొప్పున ఇవ్వనున్నట్లు తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం తరపున మృతుల కుటుంబాలకు రూ.10లక్షలు, గాయపడినవారికి రూ.లక్ష పరిహారం అందిస్తామని తమిళనాడు సీఎం స్టాలిన్ పేర్కొన్నారు.

## నా పార్టీ టాప్‌లో లేదా కింద ఉంటుంది

పాట్నా: బీహార్ అసెంబ్లీ ఎన్నికల్లో తన పార్టీ టాప్‌లో లేదా అట్టడుగున ఉంటుందని జన్ సూరజ్ పార్టీ చీఫ్ ప్రశాంత్ కిషోర్ తెలిపారు. జేడీ(యూ) 25 కంటే తక్కువ సీట్లు గెలుచుకుంటుందని, బీజేపీ కూడా ఓడిపోతుందని జోస్యం చెప్పారు. ప్రతిపక్ష కూటమి మూడో స్థానానికి




పరిమితమవుతుందని అంచనా వేశారు. తన పార్టీ జన్ సూరజ్ 243 సీట్లలో పోటీ చేస్తుందని ప్రశాంత్ కిషోర్ తెలిపారు. అయితే ఎవరితోనూ పొత్తులు పెట్టుకోదని స్పష్టం చేశారు. తన పార్టీ అగ్రస్థానంలో లేదా దిగువన ఉంటుందని అన్నారు. కాగా, బీహార్ అసెంబ్లీ ఎన్నికల్లో పోటీ చేయాలా వద్దా అన్నది నాలుగు లేదా ఐదు రోజుల్లో తాను నిర్ణయిస్తానని ఎన్నికల వ్యూహకర్తగా, సలహాదారుగా పనిచేసి రాజకీయ నేతగా మారిన ప్రశాంత్ కిషోర్ తెలిపారు. అయితే తన కుటుంబంలో ఎవరూ ఎన్నికల్లో పోటీ చేయబోరని స్పష్టం చేశారు. మరోవైపు సీఎం నితీశ్ కుమార్ ప్రభుత్వంపై ప్రశాంత్ కిషోర్ మండిపడ్డారు. జేడీ(యూ) నేత, బీహార్ మంత్రి అశోక్ చౌదరికి పరువు నష్టం నోటీసు పంపుతానని తెలిపారు. రూ. 200 కోట్ల అవినీతికి ఆయన పాల్పడినట్లు ఆరోపించారు. కోట్ల విలువైన ఆ భూమిని తన పీఏ పేరుతో ఆయన ఎందుకు కొన్నారు? అని ప్రశ్నించారు. త్వరలోనే నలుగురు లేదా ఐదుగురు ప్రముఖ నేతల గుట్టు బయటపెడతానని ఆయన అన్నారు.

## 470 మంది పరిశీలకులు

**న్యూఢిల్లీ:** బీహార్ అసెంబ్లీ ఎన్నికలు మరో ఏడు అసెంబ్లీ ఉప ఎన్నికలకు జనరల్, పోలీస్, ఎక్స్‌పెండిచర్ పరిశీలకులుగా 470 మంది అధికారులను కేంద్ర ఎన్నికల కమిషన్ ఆదివారంనాడు నియమించింది. ఎన్నికలు సజావుగా, నిషాక్షికంగా నిర్వహించేలా అధికారులు తమ బాధ్యతలు నిర్వహిస్తారని తెలిపింది. 470 మంది అధికారుల్లో 320 మంది ఐఏఎస్‌లు, 60 మంది ఐపీఎస్‌లు, 90 మంది ఐఆర్‌ఎస్, ఐఆర్ఏఎస్, ఐసీఏఎస్ సర్వీసులకు చెందిన వారు ఉన్నారు. ఎన్నికల పరిశీలకులు బీహార్‌లోని నియోజకవర్గాలతో పాటు బుద్గాం, నగ్రోటా (జమ్మూ అండ్ కశ్మీర్), అంతా (రాజస్థాన్) ఘాట్‌సిలా (జారా?ండ్), జూబ్లీహిల్స్ (తెలంగాణ), తరన్ తారన్ (పంజాబ్), డంపా (జార?ండ్), నువాపడా (ఒడిశా)లో మోహరిస్తారు. రాజ్యాంగ నిర్దేశించిన ప్రకారం ఎన్నికలు స్వేచ్ఛగా, సజావుగా, నిష్పాక్షికంగా నిర్వహించేందుకు ఎన్నికల కమిషన్‌కు పరిశీలకులు సహకరిస్తారని, ఎప్పటికిప్పుడు కమిషన్‌కు రిపోర్ట్ చేస్తుంటారని ఎలక్షన్ కమిషన్ ఒక ప్రకటనలో తెలిపింది. అడ్మినిస్ట్రేటివ్ సర్వీసులలో తమకున్న సీనియారిటీ, సుదీర్ఘ అనుభవంతో ఎన్నికల సజావుగా జరిగేందుకు వీరంతా ఈసీకి సహకరిస్తారని, అభ్యర్థుల ఎన్నికల వ్యయాన్ని పరిశీలించేందుకు ఎక్స్‌పెండిచర్ అబ్జర్వర్లను నియమించామని పేర్కొంది. రాజ్యాంగంలోని 324వ నిబంధన, ప్రజా ప్రాతినిధ్య చట్టం-1951లోని సెక్షన్ 20బి కింద తమకు లభించిన ప్లీనరీ పవర్స్‌తో పరిశీలకులను నియమించినట్టు ఈసీ తెలిపింది. ఎన్నికల ప్రక్రియ పూర్తయ్యేంత వరకూ ఈసీ పర్యవేక్షణ, క్రమశిక్షణ కింద వీరు పనిచేస్తారని వివరించింది.

## మళ్లీ భారీ ఎన్‌కౌంటర్..

**రాయపూర్** : ఛత్తీస్‌గఢ్ - ఒడిశా సరిహద్దుల్లో జరిగిన భారీ ఎన్‌కౌంటర్‌లో ముగ్గురు మావోయిస్టులు మృతి చెందారు. కాంకేర్ జిల్లా దుమార్తి పోలీస్ స్టేషన్ పరిధిలోని అటవీ ప్రాంతంలో మావోయిస్టులు ఉన్నారని నిఘా వర్గాల నుంచి ఆదివారం భద్రతా దళాలకు సమాచారం అందింది. దీంతో భద్రతా దళాలు ఆ ప్రాంతానికి చేరుకుని కూంబింగ్ చేపట్టాయి. ఈ విషయాన్ని గమనించిన మావోయిస్టులు.. భద్రతా దళాలపైకి కాల్పులు ప్రారంభించారు. ఈ వెంటనే భద్రతా దళాలు సైతం ఎదురు కాల్పులకు దిగాయి. దీంతో ఇరు వైపులా హెూరాహెూరీగా కాల్పులు జరిగాయి. కొన్ని గంటల తర్వాత మావోయిస్టుల వైపు నుంచి కాల్పులు ఆగిపోయాయి. ఈ నేపథ్యంలో భద్రతా దళాలు ముందుకు వెళ్లాయి. ఈ కాల్పులు జరిగిన ప్రాంతంలో ముగ్గురు మావోయిస్టుల మృతదేహాలను భద్రతా దళాలు గుర్తించి.. వాటిని స్వాధీనం చేసుకున్నాయి. అలాగే ఈ సంఘటన స్థలంలో కొన్ని ఆయుధాలను సైతం భద్రతా దళాలు స్వాధీనం చేసుకున్నాయి. ఆ తర్వాత ఆ ప్రాంతంలో మావోయిస్టుల కోసం కుంబింగ్ ఆపరేషన్‌ను భద్రతా దళాలు చేపట్టాయి. 2026, మార్చి మాసాంతానికి దేశంలో మావోయిస్టులను నిర్మూలించడమే లక్ష్యంగా కేంద్రం వ్యూహాత్మంగా అడుగులు వేస్తోంది. అందులో భాగంగా మావోయిస్టుల ఏరివేతకు చర్యలు చేపట్టింది. ఆ క్రమంలో మావోయిస్టుల ప్రాబల్యం అధికంగా ఉన్న ఛత్తీస్‌గఢ్‌లో వరుసగా ఎన్‌కౌంటర్లు చోటు చేసుకొంటున్నాయి. దీంతో మావోయిస్టుల్లో పలువురు అగ్రనేతలు సైతం వివిధ సమయాల్లో జరిగిన ఎన్‌కౌంటర్‌లో నెలకొరిగారు. అలాగే వందల మంది మావోయిస్టులు మరణించారు. ఇక పలువురు మావోయిస్టులు పోలీసుల ఎదుట లొంగిపోయారు. తాజాగా ఛత్తీస్‌గఢ్‌లో దాదాపు 71 మంది మావోయిస్టులు.. ఒకే సారి రాష్ట్ర ప్రభుత్వం ఎదుట లొంగిపోయిన సంగతి తెలిసిందే. ఛత్తీస్‌గఢ్ సరిహద్దు రాష్ట్రం మహారాష్ట్ర, జార?ండ్‌లలో సైతం అడపాదడపా ఎన్‌కౌంటర్లు చోటు చేసుకుంటున్న విషయం విదితమే.

# జీఎస్టీ సంస్కరణలను ప్రజలకు వివరించాలి

-మొదటిపేజీ తరువాయి

ఎత్తున లబ్ధి జరుగుతుందని చెప్పారు. ఈ మేరకు ఆయన ఆదివారం ఉదయం తెలుగుదేశం పార్టీ ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, గ్రామస్థాయి కార్యకర్తలతో టెలీకాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా పార్టీ క్యాడర్ కు చంద్రబాబు పలు కీలక సూచనలు చేశారు. కేంద్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా చేపడుతున్న 'జీఎస్టీ ఉత్సవ్' కార్యక్రమాల నిర్వహణకు సంబంధించి పార్టీ శ్రేణులకు దిశానిర్దేశం చేశారు. జీఎస్టీ సంస్కరణలతో ఎన్డీయే ప్రభుత్వం తీసుకొచ్చిన ఈ మార్పులను ప్రజలకు వివరించి చెప్పాలని పేర్కొన్నారు. కనీసం రాష్ట్రవ్యాప్తంగా 60 వేల సమావేశాలు పెట్టి జీఎస్టీ సంస్కరణలతో కలిగే ప్రయోజనాలను ప్రజలకు వివరించాలని సూచించారు. కూటమిలోని పార్టీలు ఉమ్మడిగా జీఎస్టీ సంస్కరణల ఉత్సవ్ ప్రచారాన్ని నిర్వహించాలని చెప్పారు. ప్రధాని తీసుకున్న నిర్ణయాన్ని స్వాగతిస్తూ అసెంబ్లీలో తీర్మానం కూడా చేశామని ఆయన గుర్తుచేశారు.

జీఎస్టీ సంస్కరణలతో ప్రజలకు రూ. 8 వేల కోట్ల మేర లబ్ధి జరగుతుందని చంద్రబాబు పేర్కొన్నారు. పారిశ్రామిక, ఆటో మొబైల్, ఫార్మా, వంటి కంపెనీలకు మేలు జరుగుతుందన్నారు. టూ వీలర్, ఏసీలు, కార్లు, వంటి ఇంటి వస్తువుల ధరలు తగ్గుతాయని, నిత్యావసర వస్తువుల ధరలు తగ్గాయని చెప్పారు. రోగులు వాడే మందులపై జీఎస్టీ లేదన్నారు. రాష్ట్రానికి వచ్చే ఆదాయం తగ్గినా సంస్కరణల వల్ల ప్రజలు ఆర్థికంగా బలోపేతం అవుతారని వివరించారు.



సుపరిపాలన కార్యక్రమం ద్వారా ప్రజలకు ఏం చేశామో వివరించాం.. ఇప్పుడు కూడా అదే తరహాలో జీఎస్టీ ఉత్సవ్ కార్యక్రమాన్ని చేపట్టాలని చంద్రబాబు సూచించారు. కార్యకర్తల భాగస్వామ్యంతోనే యోగాడే సక్సెస్ అయిందని, అలాగే జీఎస్టీ ఉత్సవ్ ను కూడా సక్సెస్ చేయాలని పార్టీ కేడర్ కు చెప్పారు. కార్యకర్తలైనా.. నాయకులైనా ఎల్లప్పుడూ ప్రజలకు చేరువగా ఉండాలని, మంచి చెడులను ప్రజలకు వివరించాలని ఆయన పేర్కొన్నారు. ఎన్నికల సమయంలోనే ప్రజల వద్దకు వెళ్తానంటే జనం హర్షించరని హెచ్చరించారు.

**వైసీపీ ప్రభుత్వంపై విసుర్లు..**

వైకాపా హయాంలో అవలంబించిన అసమర్థ విధానాలతో ప్రజలపై విద్యుత్ ఛార్జీల భారం పడిందని తెదేపా అధినేత, సీఎం చంద్రబాబు అన్నారు. విద్యుత్ రంగాన్ని గాడిన పెట్టి అనేక సమస్యలను పరిష్కరించామని చెప్పారు. తక్కువ ధరకు విద్యుత్ కొనుగోళ్లు చేపట్టామని.. దీంతో రూ.వెయ్యి కోట్లు ఆదా అయినట్లు తెలిపారు.

గత ప్రభుత్వం విద్యుత్ శాఖను సంక్షోభంలోకి నెట్టేసిందని ముఖ్యమంత్రి చంద్రబాబు ఆరోపించారు. వైసీపీ ప్రభుత్వం అసమర్థ విధానాల వల్ల ప్రజలపై విద్యుత్ ఛార్జీల రూపంలో భారం పడిందన్నారు. కూటమి ప్రభుత్వం ఏర్పడ్డాక 15 నెలల కాలంలోనే విద్యుత్ రంగాన్ని గాడిన పెట్టామని, అనేక సమస్యలను పరిష్కరించామని ఆయన చెప్పారు. ప్రస్తుతం తక్కువ ధరకు విద్యుత్ కొనుగోళ్లు చేపట్టామని వివరించారు. కూటమి ప్రభుత్వం తీసుకున్న చర్యల కారణంగా విద్యుత్ కొనుగోళ్లల్లో సుమారు రూ.1000 కోట్లు ఆదా చేశామని వెల్లడించారు. ఆ మేరకు రానున్న కాలంలో ప్రజలపై రూ.1000 కోట్ల భారాన్ని తగ్గిస్తున్నట్లు తెలిపారు. సూపర్ సిక్స్ సహా అనేక మేనిఫెస్టో హామీలను నెరవేర్చామని, ప్రభుత్వం చేపడుతున్న ప్రతి కార్యక్రమాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లే బాధ్యతను కార్యకర్తలు తీసుకోవాలని చంద్రబాబు ఈ సందర్భంగా పార్టీ క్యాడర్ కు సూచించారు.

# పవన్‌కు శత్రువులే... మిత్రులు



**కాకినాడ :** జనసేన అధినేత పవన్ కల్యాణ్ కు మిత్రుల్లోనే శత్రువులు ఉన్నారు. ఆయన రాజకీయంగా ఎదగలేని వారు ఇబ్బందులు పెట్టే ప్రయత్నం చేస్తున్నారు తన సొంత నియోజ కర్గం పిఠాపురం నియోజకవర్గంలోని ఉప్పాడ మత్స్యకారుల ఆందోళన వెనక అదృశ్యశక్తి ఉన్నారన్న ప్రచారం జరుగుతుం ది. పిఠాపురం నియోజకవర్గంలో ఏ సమస్య వచ్చినా వెంటనే ఉప ముఖ్యమంత్రిగా ఉన్న పవన్ కల్యాణ్ స్పందిస్తారు. అయితే ఆయన ఉప ముఖ్యమంత్రి కావడంతో నియోజక వర్గంలో తక్కువగానే పర్యటిస్తుంటారు. తనకు బదులు ఫైవ్ మెన్ కమిటీని నియమించిన జనసేనాని టీడీపీ, జనసేన పార్టీలో గ్రూపు విభేదాలకు చెక్ పెట్టేందుకు ప్రయ త్నించారు. అయితే తాజాగా ఉప్పాడ తీరంలో మత్స్యకారులు రోడ్డెక్కడం వెనక టీడీపీ నేతల ప్రమేయం ఉందన్న అనుమా నాలు వ్యక్తమవుతున్నాయి. అసలు సమస్య ఏంటంటే.. తీరప్రాంతంలో రసాయన పరిశ్రమల వల్ల ఉప్పాడ తీరంలో మత్స్యసంపదను కోల్పోతున్నామని మత్స్యకారులు రసాయన పరిశ్రమలు వెదజల్లుతున్న కాలుష్య జలాలతో మత్స్య సంపద కనుమరుగవుతుందనిఅంటున్నారు. తమకు నష్ట పరిహారం చెల్లించాలని, పవన్ కల్యాణ్ వచ్చేంత వరకూ తాము ఆందోళన విరమించే ప్రసక్తి లేదని తేల్చిచెప్పారు. అయితే వచ్చే నెలపదో తేదీన తాను వచ్చి కలుస్తానని పవన్ కల్యాణ్ హామీ ఇవ్వడంతో వారు తాత్కాలికంగా ఆందోళనను విరమిం చినప్పటికీ ఈ ఆందోళనలు మత్స్యకారులు చేయడానికి వెనక ఒక టీడీపీ నేత ప్రమేయం ఉందని జనసేన నేతలు అనుమానిస్తున్నారు. ఇదే విషయాన్ని పవన్ కల్యాణ్ కు చేరవేసినట్లు తెలిసింది. పవన్ కల్యాణ్ పర్యావరణ, కాలుష్య నియంత్రణ వంటి విభాగాలకు మత్రి కావడంతో ఆయనను లక్ష్యంగా చేసుకుని ఈ ఆందోళనలకు మత్స్యకారులను ఆ టీడీపీ నేత రెచ్చగొట్టారంటున్నారు. దీనిపై పవన్ కల్యాణ్ సీరియస్ గానే ఉన్నట్లు కనిపిస్తుంది... తనపై ఉన్న ఆగ్రహంతో పాటు జనసేన ను బలహీనం చేయాలన్న ఆలోచనతో మాజీ ఎమ్మెల్యే ఎస్ఎస్ఎన్ వర్మ వర్గీయులు ఈ ఆందోళనల వెనక ఉన్నారని జనసేన నేతలు భావిస్తున్నారు. పవన్ కల్యాణ్ ను డీ ఫేమ్ చేయడానికి పిఠాపురం నియోజకవర్గంలో వర్మ అనుచరులు ఈ రకమైన స్ట్రాటజీని ప్లే చేస్తున్నారంటున్నారు. ఈ విషయం తెలిసిన పవన్ కల్యాణ్ తాను నేరుగా వచ్చి సమావేశం అవ్వడమే కాకుండా కాలుష్య నియంత్రణ మండలి, పరిశ్రమలు, ఫిషరీస్, రెవెన్యూ ఉన్నతాధికారులు, కాకినాడ జిల్లా కలెక్టర్ తో కమిటీ ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చారు. ఆ కమిటీలో స్థానిక మత్స్యకార ప్రతినిధులకు కూడా చోటు కల్పిస్తామని తాత్కాలికంగా ఆందోళనను విరమించే ప్రయత్నంచేసినా భవిష్యత్ లో ఇలా ఎన్ని రకాలుగా పవన్ కల్యాణ్ పై బురద చల్లే ప్రయత్నం జరుగుతాయని, మిత్రులుగానే ఉంటూ ఈ పనికి పాల్పడుతున్న వారిపై ఒక కన్నేసి ఉంచాలని జనసేన పార్టీ నేతలకు చెప్పారని తెలిసింది.

# టెక్నాలజీతో ఫైట్

-మొదటిపేజీ తరువాయి

పులివెందుల ఎమ్మెల్యే అని మంత్రుల నుంచి అందరూ సంబోధిస్తున్నారు. తొలిసారి మంత్రి అయిన వాళ్లు.. ఒక్కసారి ఎమ్మెల్యేగా గెలిచిన వారు కూడా జగన్ ను ఏకవచనంతో సంబోధించడమే కాకుండా పులివెందుల ఎమ్మెల్యే అనే మాట్లాడుతున్నారు. ఇది వైసీపీ నేతలకు కాలుతున్నట్లుంది. ఇప్పటి వరకూ భరాయిస్తూ వచ్చిన వైసీపీ నేతలు ఇక తాము కూడా ఊరుకోబోమని శాసనమండలిలో గట్టిగా చెప్పకనే చెప్పారు. ఇకపై తాము కూడా ముఖ్యమంత్రి చంద్రబాబును పులివెందుల ఎమ్మెల్యే అని, మంత్రులయినా వారి నియోజకవర్గం పేర్లు పెట్టి పిలుస్తామని గట్టిగా చెబుతున్నారు.పవన్ కల్యాణ్ ను పిఠాపురం ఎమ్మెల్యే అని, లోకేశ్ ను మంగళగిరి ఎమ్మెల్యే అనే తాము ఇక పిలుస్తామని వారు నేరుగా చెబుతున్నారు. నిన్న శాసనమండలిలో రమేష్ యాదవ్ చంద్రబాబును ఉద్దేశించి కుప్పం ఎమ్మెల్యే అని అనడంతో అధికార పార్టీ నేతలకు చిర్రెత్తుకొచ్చింది. దీనిపై అభ్యంతరాలు తెలిపారు. అయితే దీనికి సీనియర్ నేత బొత్స కూడా తమ పార్టీ అధినేత మాజీ ముఖ్యమంత్రి అయినా పులివెందుల ఎమ్మెల్యే అని ఎందుకు అంటున్నారని ఎదురుదాడికి దిగారు. మొత్తం మీద జగన్ ను పులివెందుల ఎమ్మెల్యే అంటే.. తాము కుప్పం ఎమ్మెల్యే అని పిలుస్తామని తెగేసి చెప్పారు. ముఖ్యమంత్రి పదవికి గౌరవం ఇవ్వాలి. అలాగే మాజీ ముఖ్యమంత్రిని పట్టుకుని ఒకసారి గెలిచిన వారు సయితం పులివెందుల ఎమ్మెల్యే అనడం అర్థరహితమని, అవహేళన చేయడమేనన్న అభిప్రాయం వ్యక్తమవుతుంది. ఇప్పటికైనా ఏపీ రాజకీయ నేతలు హుందాగా రాజకీయం చేస్తే మంచిదని చెబుతున్నారు

**టెక్నాలజీతో ఫైట్...**

ఒకప్పుడు రాజకీయాలు ఇలా ఉండేవి కావు. అధికార, ప్రతిపక్షాల మధ్య విధానాల పరంగానే రాజకీయాలు సాగేవి. అవి అక్కడితోనే ఆగిపోయేవి. కానీ ఇప్పుడు రాజకీయాలు వ్యక్తిగత కక్షలకు దారితీస్తున్నాయి. కుటుంబ వ్యవహారాలలోకి కూడా ప్రవేశిస్తున్నాయి. నేతల నోటి వెంట నుంచి బూతులు యధావిధిగా వస్తున్నాయి. విలువలు అనేవి మంట కలిసి పోతున్నాయి. వలువలు అనేవి లేకుండా పోతున్నాయి. అలాంటి రాజకీయాలలో తెలుగు రాష్ట్రాలు ముందున్నాయి. ఇక ఏపీ గురించి ఎంత తక్కువ చెప్పుకుంటే అంత మంచిది.కూటమి వర్సెస్ ఫ్యాన్ పార్టీ మధ్య రాజకీయాలు తారాస్థాయికి చేరుతున్నాయి. ప్రతిరోజు ఏపీలో ఎన్నికల వాతావరణమే కనిపిస్తోంది. పోటాపోటీగా విమర్శలు.. ప్రతి విమర్శలతో అక్కడ వాతావరణం యుద్ధ రంగాన్ని తలపిస్తోంది. ప్రస్తుతం ఏపీలో అసెంబ్లీ సమావేశాలు జరుగుతున్నాయి. ఈ సమావేశాలకు ఫ్యాన్ పార్టీ అధినేత జగన్ హాజరు కావడం లేదు. వాస్తవానికి అసెంబ్లీ సమావేశాలకు ఆయన హాజరవుతారని వార్తలు వచ్చినప్పటికీ.. అవన్నీ నిజం కావని తేలిపోయింది. ప్రతిపక్ష హోదా లేనందున తాను అసెంబ్లీకి రాబోనని జగన్



అంటున్నారు. నిబంధనల ప్రకారం సీట్లు గెలుచుకోలేదు కాబట్టి ప్రతిపక్ష హోదా ఎలా ఇస్తామని చంద్రబాబు అంటున్నారు. ఈ వ్యవహారం ఇలా సాగుతుండగానే చంద్రబాబు జగన్మోహన్ రెడ్డికి సరికొత్త స్కెచ్ వేశారు.కృత్రిమ మేధ సాంకేతిక ప్రపంచాన్ని ఊపేస్తోంది. కృత్రిమ మేధ తోనే జగన్మోహన్ రెడ్డికి చెక్ పెట్టాలని చంద్రబాబు భావిస్తున్నారు. ఎందుకంటే ఏపీ అసెంబ్లీలో కృత్రిమ మేధా ఆధారంగా హాజరు విధానాన్ని ప్రవేశపెట్టాలని ప్రభుత్వం భావిస్తోంది. కొద్దిరోజులుగా దీనిని ప్రయోగాత్మకంగా పరిశీలిస్తోంది. డిసెంబర్లో జరిగే శీతాకాల సమావేశంలో దీనిని అందుబాటులోకి తీసుకొస్తుందని తెలుస్తోంది. సభ్యుల హాజరు పట్టికలో సంతకం చేసి వెళ్తూ ఉండడంతో కచ్చితంగా లోపిస్తోందని ప్రభుత్వం భావిస్తోంది. ఈ దుర్వినియోగానికి చెక్ పెట్టాలని ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. కృత్రిమ మేధ సహకారంతో పని చేసే కెమెరాలు సభ్యుల వివరాలను ఎప్పటికప్పుడు నమోదు చేస్తాయి. తద్వారా సంతకం పెట్టి వెళ్లడం కుదరదు. అన్నిటికంటే ముఖ్యంగా సభకు హాజరు కాకుండా రావడం కుదరదు. ఇది ఒక రకంగా జగన్మోహన్ రెడ్డికి ఇబ్బందికరమైన పరిణామమని ఏపీ రాజకీయ విశ్లేషకులు అంటున్నారు. అయితే ఈ ఏఐ ఆధారిత హాజరు విషయంలో ఇంతవరకు వైసీపీ మాట్లాడలేదు. దీనిపై ఆ పార్టీ నాయకులు ఏమంటారో చూడాల్సి ఉంది.

## డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్‌ను పరామర్శించిన సీఎం చంద్రబాబు

గత ఐదు రోజులుగా వైరల్ జ్వరంతో బాధపడుతున్న ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కళ్యాను ఏపీ సీఎం చంద్రబాబు పరామర్శించారు. ఆదివారం మధ్యాహ్నం హైదరాబాద్‌లోని పవన్ కల్యాణ్ నివాసానికి వెళ్లిన సీఎం చంద్రబాబు ఆయన ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. ప్రస్తుతం జ్వరం తీవ్రత లేదని, దగ్గు ఎడతెరిపి లేకుండా వస్తోందని పవన్ కల్యాణ్ సీఎంకు తెలిపారు. పరీక్షలు చేసి క్రానిక్ బ్రాంకైటిస్ మూలంగా దగ్గు ఎక్కువగా వస్తోందని, ఫలితంగానే గొంతు దగ్గర నొప్పి కూడా ఉందని వైద్యులు చెప్పినట్లు వివరించారు. పవన్ కళ్యాణ్ గారు త్వరగా కోలుకోవాలని ముఖ్యమంత్రి చంద్రబాబు ఆకాంక్షించారు. ఆరోగ్యం విషయంలో ప్రత్యేక శ్రద్ధ చూపాలని సూచించారు. ఇదిలా ఉండగా రాష్ట్రంలో మెగా డీఎస్సీని విజయవంతంగా నిర్వహించి ఒకేసారి 15,941 మందికి ఉపాధ్యాయ ఉద్యోగాలు ఇవ్వడాన్ని డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ ప్రస్తావించారు. ఉద్యోగాలకు ఎంపికైనవారికి నియామకపత్రాలు అందించే కార్యక్రమాన్ని నిర్వహించి యువతలో మనోధైర్యాన్ని, స్ఫూర్తిని నింపారని ముఖ్యమంత్రివర్యులకు కృతజ్ఞతలు తెలిపారు. అక్టోబర్ 4వ తేదీన 'ఆటో డ్రైవర్ల సేవలో..' కార్యక్రమంపై చర్చించారు. స్త్రీ శక్తి పథకం ద్వారా మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం హామీని విజయవంతంగా అమలు చేయగలిగామని, తద్వారా మహిళలకు ఆర్థికపరమైన వెసులుబాటు కలుగుతోందని ముఖ్యమంత్రి తెలిపారు. ఈ పథకం మూలంగా ఆటో డ్రైవర్లకు ఇబ్బంది కలగకూడదనే ఆలోచనతో ఆటో డ్రైవర్లకు రూ.15 వేలు చొప్పున ఆర్థిక భరోసాను కల్పించే దిశగా తీసుకున్న నిర్ణయాన్ని అమలు చేస్తున్నామని, 4 వ తేదీన విజయవాడలో ఈ కార్యక్రమాన్ని నిర్వహించనున్నామన్నారు. మరోవైపు అక్టోబర్ 16వ తేదీన ప్రధానమంత్రి నరేంద్ర మోడీ రాష్ట్ర పర్యటనపై సీఎం, డిప్యూటీ సీఎం చర్చించారు. ప్రధాని పర్యటనను విజయవంతం చేయాలని నిర్ణయించారు. జి.ఎస్.టి. సంస్కరణలపై అవగాహన కల్పించేందుకు చేపడుతున్న రోడ్ షో నిర్వహణ, అందుకు సంబంధించిన ప్రణాళికలపై చర్చించారు.

## ఏపీలో తగ్గనున్న విద్యుత్ ఛార్జీలు



-మొదటిపేజీ తరువాయి

బిల్లుల భారం తగ్గనుంది. గత ఐదేళ్లలో ట్రూఅప్ పేరుతో విద్యుత్ ఛార్జీల బాదుడే తెలిసిన వినియోగదారులకు కూటమి ప్రభుత్వం ట్రూడౌన్ (ఛార్జీల తగ్గింపు) ను పరిచయం చేస్తోందని విద్యుత్ శాఖ అధికారులు చెబుతున్నారు. 2024-25 ఆర్థిక సంవత్సరానికి గాను డిస్కంలు రూ.2,758.76 కోట్లకు ట్రూఅప్ కోసం దాఖలు చేయగా ఏపీఈఆర్సీ మాత్రం రూ.1,863.64 కోట్లకే ఆమోదం తెలిపింది. డిస్కంలు వినియోగదారుల నుంచి రూ. 2,787 కోట్లు వసూలు చేశాయి. దీంతో ఆ మొత్తం నుంచి రూ. 1,863.64 కోట్లను మినహాయించి మిగిలిన రూ. 923.55 కోట్లను వినియోగదారులకు తిరిగి చెల్లించాలని ఏపీఈఆర్సీ ఆదేశించింది. దీంతో ఈ మొత్తాన్ని ట్రూడౌన్ ఛార్జీల రూపంలో నవంబర్ నుంచి వచ్చే ఏడాది అనగా 2026 అక్టోబర్ వచ్చే విద్యుత్ బిల్లుల్లో సర్దుబాటు చేస్తారు. దీని వల్ల యూనిట్‌కు 13 పైసలు చొప్పున వినియోగదారులకు లబ్ధి చేకూరనుంది.

**ట్రూఅప్.. ట్రూడౌన్..**

ట్రూఅప్ అంటే ఛార్జీల పెంపు అయితే.. ట్రూడౌన్ అంటే ఛార్జీల తగ్గింపు. వినియోగదారుల నుంచి ట్రూఅప్ పేరుతో వసూలు చేసిన మొత్తం కన్నా తక్కువ ఖర్చు అయితే.. డిస్కంల దగ్గర నుంచి ఆ మిగిలిన మొత్తాన్ని వసూలు చేసి వినియోగదారులకు సర్దుబాటు చేయడాన్నే ట్రూడౌన్ అంటారు.

## ప్రజారోగ్య సంరక్షణే ధ్యేయంగా కూటమి పాలన:

-మొదటిపేజీ తరువాయి

దినోత్సవం సందర్భంగా మంత్రి సత్యకుమార్ ఆదివారం ఓ ప్రకటన విడుదల చేశారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత గుండె సంబంధిత వ్యాధులకు చికిత్స అందించే ఆస్పత్రుల సంఖ్యను పెంచినట్లు చెప్పారు. 161 ప్రైవేటు ఆస్పత్రులు, 26 ప్రభుత్వ ఆస్పత్రుల్లో గుండె సంబంధిత వ్యాధుల చికిత్స ప్రస్తుతం అందుబాటులో ఉందన్నారు. మంగళగిరి ఎయిమ్స్, శ్రీకాకుళంలోని మల్టీ స్పెషాలిటీ ఆస్పత్రిలోనూ ఎన్టీఆర్ వైద్య సేవా ట్రస్టు ద్వారా గుండె వ్యాధులకు చికిత్సలను అందుబాటులోకి తీసుకొచ్చామన్నారు. 2022-23లో కంటే 2024-25లో ప్రభుత్వాస్పత్రుల్లో చికిత్స పొందిన వారి సంఖ్య 13,921 నుంచి 17,500కు పెరిగిందని సత్యకుమార్ యాదవ్ వెల్లడించారు.

## తిరుమలలో శ్రీవారి గరుడ సేవ.. మాడవీధుల్లో కిక్కిరిసిన భక్తులు..



**తిరుమల :** శ్రీవారి వార్షిక సాలకట్ల బ్రహ్మోత్సవాలు తిరుమలలో ఘనంగా జరుగుతున్నాయి. ఆదివారం ఐదో రోజు కలియుగ దైవం శ్రీ వేంకటేశ్వర స్వామివారు గరుడ వాహనంపై భక్తులకు దర్శనమిచ్చారు. ఈ రోజు సాయంత్రం గరుడ వాహన సేవ ప్రారంభమైంది. మాడవీధుల గ్యాలరీల్లోకి దాదాపు రెండు లక్షల మందికి పైగా భక్తులు చేరుకున్నారు. స్వామివారి దర్శించుకుని పులకించిపోయారు. మరోవైపు భక్తుల తాకిడితో తిరుపతిలోని అలిపిరి ప్రాంతం, తిరుమలలోని భక్తుల కాటేజీల ప్రాంతాలు భారీగా వాహనాలతో నిండిపోయాయి. ఇక శ్రీవారి మూలవిరాట్టుకు అలంకరించే లక్ష్మీహారం, మకరకంఠి ఆభరణాలను ఏడాదిలో ఒక్కసారి.. అంటే గరుడ సేవ రోజు ఉత్సవమూర్తి శ్రీమలయప్పస్వామికి అలంకరిస్తారు. కాగా, ఇవాళ ఉదయం స్వామి వారు సర్వాలంకార భూషితుడై మోహినీ అవతారంలో భక్తులను తన్మయపరిచారు. పద కవితా పితామహుడు అన్నయమ్య సైతం కలియుగవైకుంఠనాథుని గరుడ సేవ వైభవాన్ని ప్రస్తావించిన సంగతి తెలిసిందే. ఈ గరుడ సేవలో టీటీడీ చైర్మన్ బీఆర్ నాయుడు, ఈవో అనిల్ కుమార్ తదితరులు పాల్గొన్నారు. తిరుమల బ్రహ్మోత్సవాలు సెప్టెంబర్ 23వ తేదీ నుంచి ప్రారంభమయ్యాయి. ఇవి అక్టోబర్ 2వ తేదీతో ముగియనున్నాయి. టీటీడీ చైర్మన్‌గా బీఆర్ నాయుడు బాధ్యతలు చేపట్టిన తర్వాత తొలిసారిగా జరుగుతున్న బ్రహ్మోత్సవాలు ఇవి. వీటిని ప్రతిష్టాత్మకంగా నిర్వహించేందుకు టీటీడీ అన్ని ఏర్పాట్లూ చేసింది. ఈ బ్రహ్మోత్సవాలకు ప్రపంచం నలుమూలల నుంచి భక్తులు భారీగా తరలివస్తారు. ఈ నేపథ్యంలో వారికి ఎటువంటి ఇబ్బంది కలగకుండా టీటీడీ చర్యలు చేపట్టింది

## సంపాదకీయం

# లేహ్ లో ఏం జరుగుతోంది

లేహ్‌లో జరిగిన హింసాత్మక నిరసనల నేపథ్యంలో విద్యావేత్త, పర్యావరణ కార్యకర్త సోనమ్ వాంగ్‌చుక్‌ను ఆయన స్వగ్రామం ఉలే టోక్పోలో అరెస్టు చేశారు. ఇంజినీర్, ఇన్నోవేటర్, విద్యావేత్త, పర్యావరణ కార్యకర్త అయిన సోనమ్ గత ఏడాది కాలంగా వివిధ సందర్భాల్లో ఆమరణ నిరాహార దీక్ష చేశారు. లద్దాఖ్‌ను రాజ్యాంగంలోని 6వ షెడ్యూల్‌లో చేర్చాలని కోరుతూ దిల్లీకి పాదయాత్ర కూడా చేశారు.కేంద్ర పాలిత ప్రాంతం లద్దాఖ్ రాజధాని లేహ్‌లో యువత చేపట్టిన నిరసన ప్రదర్శన హింసాత్మకంగా మారింది. ఈ ఘటనలో నలుగురు చనిపోగా, 50 మందికి పైగా గాయపడ్డారు. లద్దాఖ్‌కు రాష్ట్ర హోదా ఇవ్వాలని, ఆరో షెడ్యూల్ కింద రక్షణ కల్పించాలని నిరసనకారులు డిమాండ్ చేస్తున్నారు.లేహ్ అపెక్స్ బాడీ (ఎల్‌ఏబీ), కార్గిల్ డెమొక్రటిక్ అలయన్స్ ఈ ఆందోళనకు నాయకత్వం వహిస్తున్నాయి.కార్గిల్‌లో ముస్లింలు, లేహ్‌లో బౌద్ధులు ఎక్కువగా ఉంటారు.రాజ్యాంగంలోని ఆరో షెడ్యూల్ గిరిజనుల హక్కులు, వారి గుర్తింపు, ప్రయోజనాలను రక్షిస్తుంది.తమ డిమాండ్లను నెరవేర్చాలంటూ లేహ్ అపెక్స్ బాడీ సెప్టెంబర్ 10న నిరాహార దీక్ష ప్రారంభించింది.ఈదీక్షలో ప్రముఖ సామాజిక కార్యకర్త సోనమ్ వాంగ్‌చుక్ కూడా పాల్గొన్నారు. బుధవారం జరిగిన హింస తర్వాత నిరాహార దీక్షను తాత్కాలికంగా నిలిపేశామని, ప్రభుత్వంతో చర్చలు జరుగుతున్నాయని సోనమ్ వాంగ్‌చుక్ చెప్పారు.”ఈ ఆందోళనలో పెద్ద సంఖ్యలో యువకులు పాల్గొన్నారు. వారికి ఓర్పు నశించింది. ఇంతమంది ఇన్ని రోజులుగా నిరాహార దీక్ష చేస్తుంటే, ప్రభుత్వం మాత్రం అక్టోబర్ 6న మాట్లాడదాం అని చెప్పడం వారికి కోపం తెప్పించింది. కానీ, పోలీసులు కాస్త సంయమనం పాటించి ఉండాల్సింది. ప్రాణనష్టం లేకుండా పోలీసులు హెచ్చరించాల్సింది. మొదట్లో పోలీసుల తప్పు లేదు. కానీ, ఆ తర్వాత వారు నిరాయుధులైన ప్రజలపై కాల్పులు జరిపారు” అని సోనమ్ వాంగ్‌చుక్ వివరించారు. హింసకు సోనమ్ వాంగ్‌చుక్ కారణమని పేర్కొంటూ కేంద్ర హోం మంత్రిత్వ శాఖ ఒక ప్రకటన విడుదల చేసింది.”సోనమ్ వాంగ్‌చుక్ తన ప్రకటనల ద్వారా ప్రజల్ని రెచ్చగొట్టారు. హింస మొదలవగానే నిరాహార దీక్ష ముగించి అంబులెన్స్‌లో తన గ్రామానికి వెళ్లిపోయారు. పరిస్థితిని అదుపులోకి తీసుకురావడానికి సోనమ్ వాంగ్‌చుక్ ఎలాంటి ప్రయత్నం చేయలేదు. లద్దాఖ్ ప్రజల ఆశయాలకు తగినంత రాజ్యాంగ రక్షణ కల్పించడానికి ప్రభుత్వం కట్టుబడి ఉంది” అని ఆ ప్రకటనలో పేర్కొంది.హోం మంత్రిత్వ శాఖ చేసిన ఈ వ్యాఖ్య గురించి సోనమ్ వాంగ్‌చుక్‌ను అడిగినప్పుడు ‘ఇదేమంత ఆందోళన చెందాల్సిన విషయం కాదు’ అన్నారు.”ప్రభుత్వం నా గొంతును అణచివేయాలని చూస్తోంది. బుధవారం జరిగిన దానికి నన్నే బాధ్యుడిని చేస్తోంది. ప్రభుత్వం నన్ను జైల్లో వేయచ్చు. నా స్కూల్‌కు చెందిన భూమిని తిరిగి తీసుకున్నారు. చాలా ఎఫ్ఐఆర్‌లు నమోదు అయ్యాయి. రాజద్రోహం ఆరోపణ కూడా మోపారు. నన్ను లద్దాఖ్‌కు దూరంగా ఉంచాలనుకుంటున్నారు. అందుకే పీఎస్ఏ విధించడానికి కూడా ప్రయత్నిస్తున్నారు” అని ఆయన బదులిచ్చారు.ఈ హింస తర్వాత సోనమ్ వాంగ్‌చుక్, పాకిస్తాన్ పర్యటన గురించి సోషల్ మీడియాలో చాలా మంది ప్రశ్నిస్తున్నారు.పాకిస్తాన్ పర్యటన గురించి ఆయన మాట్లాడుతూ, “ఐక్యరాజ్యసమితికి సంబంధించిన పర్యావరణ కార్యక్రమంలో పాల్గొనేందుకు నేను ఈ ఏడాది జనవరిలో పాకిస్తాన్ పర్యటనకు వెళ్ళాను. ఆ కార్యక్రమంలో పర్యావరణానికి సంబంధించి మోదీ సాబ్ చేస్తున్న మంచి కార్యక్రమాలను మెచ్చుకున్నాను కూడా. అది చాలా మంచి కార్యక్రమం. అందులో నేను మాత్రమే కాదు, భారత్ నుంచి మరో ఆరుగురు నిపుణులు కూడా పాల్గొన్నారు. ఇది నేను రహస్యంగా చేసిన పర్యటనేమీ కాదు” అని వివరించారు. లద్దాఖ్ ప్రజల డిమాండ్లను చాలా సున్నితత్వంతో వినాలని భారత సైన్యంలో నార్తర్న్ కమాండ్‌కు కమాండింగ్-ఇన్-చీఫ్‌గా పనిచేసిన లెఫ్టినెంట్ జనరల్ (రిటైర్డ్) దీపేంద్ర హుడా అన్నారు.లద్దాఖ్‌ను కేంద్ర పాలిత ప్రాంతంగా ప్రకటించిన కొత్తలో అక్కడి ప్రజలు ఈ నిర్ణయంపై సానుకూలంగానే ఉన్నారని, క్రమంగా ఈ నిర్ణయం తమకు అనుకూలంకాదనుకోవడం మొదలుపెట్టారని హుడా అభిప్రాయపడ్డారు.”తమ ఉద్యోగాలను బయటివాళ్లు లాక్కుంటున్నారని, తమ సంస్కృతి దెబ్బతింటోందని లద్దాఖ్ ప్రజలు భావించారు. నా అభిప్రాయం ప్రకారం లద్దాఖ్ ప్రజల డిమాండ్లు తప్పు కాదు. కానీ, వాటిని సాధించుకోవడానికి హింస సరైన మార్గం కాదు”“చైనా, పాకిస్తాన్ దేశాలతో సరిహద్దును పంచుకుంటున్న లద్దాఖ్, భారత్‌కు వ్యూహాత్మకంగా చాలా ముఖ్యమైనది. చైనాతో సరిహద్దుల్లో భారత్ కొన్నేళ్లుగా ఉద్రిక్తతలు ఎదుర్కొంటోంది. ఇక పాకిస్తాన్‌తో ఉద్రిక్తత ఎప్పుడూ ఉంటుంది. భారత్ భద్రతకు లద్దాఖ్ చాలా ముఖ్యమైన ప్రాంతం” అని జనరల్ హుడా వివరించారు.”లద్దాఖ్‌కు రాష్ట్ర హోదా ఇస్తామని ఎప్పుడూ చెప్పలేదు. 2019లో లద్దాఖ్‌ను కేంద్ర పాలిత ప్రాంతంగా చేసినప్పుడు ఇక్కడి ప్రజలు హర్షం వ్యక్తం చేశారు. కానీ, ఇప్పుడు కోపంగా ఉన్నారు. మోసపోయినట్లుగా భావిస్తున్నారు. జమ్మూ కశ్మీర్‌కు రాష్ట్ర హోదా ఇవ్వకపోతే మేం ఎంత బాధ పడతామో, నష్టపోయినట్లుగా భావిస్తామో ఇప్పుడు మీరు అర్థం చేసుకోవచ్చు. మేం మా డిమాండ్‌ను ప్రజాస్వామ్యయుతంగా, శాంతిపూర్వకంగా, బాధ్యతాయుత పద్ధతిలో చేస్తున్నాం” అని లద్దాఖ్‌లో జరుగుతున్న నిరసనలపై జమ్మూ కశ్మీర్ ముఖ్యమంత్రి ఒమర్ అబ్దుల్లా సోషల్ మీడియా ఎక్స్‌లో ట్వీట్ చేశారు.లద్దాఖ్‌ను 2019లో కేంద్ర పాలిత ప్రాంతంగా మార్చినప్పుడు చాలా సానుకూల వాతావరణం ఉంది. హఠాత్తుగా ఈ పరిస్థితులు ఎందుకు మారాయి?లద్దాఖ్ ప్రజలు అప్పటి పరిస్థితులను తప్పుగా అర్థం చేసుకున్నారా? అని ప్రస్తుత లద్దాఖ్ ఉద్యమం వెనుక ఉన్న ప్రధాన వ్యక్తి సోనమ్ వాంగ్‌చుక్‌ను ప్రశ్నిస్తే.“మేమెప్పుడు చట్టసభలతో కూడిన కేంద్రపాలిత ప్రాంతాన్ని డిమాండ్ చేశాం. కశ్మీర్ తరహాలో లద్దాఖ్ కూడా శాసనసభతో కేంద్రపాలిత ప్రాంతంగా ఉంటుందని భావించాం. ఇక్కడ ఒక వ్యక్తే పాలిస్తారు. ఆయన చేతుల్లోనే సర్వాధికారాలు ఉంటాయి. ఇక్కడ ఎటువంటి ప్రజాస్వామ్య వ్యవస్థలు ఉండవు. అంతా ఏకపక్షం, అవినీతి ఉంటాయి..లద్దాఖ్ ఆందోళనలను ప్రభుత్వం సరిగ్గా నిర్వహించలేకపోతే, వాటి ప్రభావం కశ్మీర్‌పై కూడా పడుతుందని రాహుల్ పండిత అన్నారు.”దేశ అంతర్గత, బాహ్య భద్రతలకు లద్దాఖ్ చాలా కీలకం. ఇక్కడ జరిగే పరిణామాలను కశ్మీర్ యువకులు చాలా శ్రద్ధగా చూస్తుంటారని నేను అనుకుంటున్నా. కశ్మీర్ ప్రజలు రాజకీయంగా చాలా చురుకుగా ఉంటారు. 2019లో కశ్మీర్ ప్రత్యేక హోదా రద్దు అయిన తర్వాత కశ్మీర్‌లో నిరసనలు జరగలేదు. వారిలో కోపం అలాగే ఉండొచ్చు. అందుకే లద్దాఖ్ నిరసన ప్రదర్శనల ప్రభావం కశ్మీర్‌పై కూడా పడొచ్చు” అని రాహుల్ వివరించారు.జమ్మూకశ్మీర్‌కు రాష్ట్ర హోదా ఇవ్వడాన్ని సోనమ్ వాంగ్‌చుక్ కూడా సమర్థిస్తున్నారు. ప్రభుత్వం వాగ్దానం చేసింది కాబట్టి దాన్ని నెరవేర్చాలని ఆయన అన్నారు.కేంద్ర ప్రభుత్వం మొదట్లో లద్దాక్‌కు రాష్ట్ర హోదా, ఆరో షెడ్యూల్ ఇవ్వాలని కోరుకుందని, కానీ ఆ తర్వాత పారిశ్రామిక లాబీ ఒత్తిడి రావడంతో ప్రభుత్వం నిర్ణయాన్ని మార్చుకుందని సోనమ్ వాంగ్‌చుక్ అన్నారు. ఇప్పుడు ఇక్కడ కార్పొరేట్ సంస్థలకు భూమి లభిస్తోందని వాంగ్‌చుక్ ఆరోపించారులేహ్‌లో హృదయాన్ని కలిచివేసే ఘటనలు జరిగాయని, ఇవన్నీ స్వచ్ఛందంగా జరిగినవి కావని, వీటన్నింటి వెనుక ఒక కుట్ర ఉందని లద్దాక్ లెఫ్టినెంట్ గవర్నర్ కవిందర్ గుప్తా అన్నారు.”ఇక్కడి వాతావరణాన్ని చెడగొట్టే వారిని మేం వదిలిపెట్టం” అని హెచ్చరించారు.లద్దాఖ్‌లో 1989 ఆగస్టు 27న ఒక పెద్ద హింస జరిగిందని, అప్పుడు కేంద్ర పాలిత ప్రాంతం హోదాను డిమాండ్ చేస్తూ నిరసనలు జరిగిన సమయంలో పోలీసు కాల్పుల్లో ముగ్గురు మరణించారని ఆయన గుర్తు చేశారు.“లద్దాఖ్‌కు రాష్ట్ర హోదా, ఆరో షెడ్యూల్ కోసం డిమాండ్ చేస్తూ సోనమ్ వాంగ్‌చుక్ నిరాహారదీక్ష ప్రారంభించారు. లేహ్, కార్గిల్ డెమొక్రటిక్ అలయెన్స్‌తో చర్చలు జరుపుతున్నాం. ఈ ప్రక్రియ కొనసాగుతోంది. వీటిల్లో కొన్ని చక్కటి ఫలితాలు కూడా వచ్చాయి” అని తెలిపింది.

# ప్రాణాంతకం జలభీతి వ్యాధి



ర్యాబీస్ అనేది ఒక వైరస్ వల్ల సంభవించే ఒక వ్యాధి, ఇది వ్యాధి సోకిన జంతువు యొక్క లాలాజలం ద్వారా వ్యాపిస్తుంది. ర్యాబీస్ వ్యాధిని వ్యాపింపజేయు అనేక వాహకాలు ఉన్నాయి. ఎక్కువ గా కుక్కలు మరియు గబ్బిలా లు. వైరస్ ఒక కాటు ద్వారా లేదా వ్యాధి సోకిన జంతువు యొక్క లాలాజలం ఒక గాయం కలిగిన చోట తాకినా సంక్రమిం చ వచ్చు. ఒకసారి సంక్రమించి నప్పుడు, వైరస్ శరీరంలో ప్రవేశిస్తుంది మరియు నాడీ వ్యవస్థపై దాడి చేసి కోమాకు దారి తీస్తుంది మరియు సరియైన చికిత్స చేయకపోతే చివరకు మరణానికి దారి తీస్తుంది. ర్యాబీస్‌లో రెండు రకాల ఉన్నాయి -అధిక కోపం మరియు పక్షవాతం. ర్యాబీస్ యొక్క ప్రధాన లక్షణాలు కాంతి కి తట్టుకోలేక పోవడం, నొప్పి, కండరాల స్పందనలు, చొంగ కార్చడం (అధిక - లాలాజలం, నీటిని చూసి భయపడటం. వ్యాధి యొక్క తదుపరి దశలలో, పక్షవాతం, కోమా సాధారణంగా సంభవిస్తాయి. ప్రపంచంలోని అనేక దేశాలలో రాబిస్ ఒక ముఖ్యమైన ఆరోగ్య సమస్యగా మిగిలి పోయింది. ప్రపంచ ఆరోగ్య సంస్థ 18 నిర్లక్ష్యం చేసిన ఉష్ణమండల వ్యాధులలో ఇది ఒకటిగా జాబితా చేయబడింది. రాబిస్ దాదాపు ఎల్లప్పుడూ ప్రాణాంతకం. ఇది ఏదైనా వ్యాధి యొక్క అత్యధిక మరణాల రేటులో ఒకటి. ఏదేమైనా, రాబిస్ 100% నివారించ దగినది. క్రూరమైన కుక్క కాటు వలన సంభవించే మానవ మరణాలలో 99% పైగా అభివృద్ధి చెందుతున్న దేశాలలో జరుగుతున్నాయి. రాబిస్ గురించి ప్రపంచ అవగాహన పెంచడానికి, ప్రమాదంలో ఉన్న వర్గాలలో వ్యాధిని ఎలా నివారించాలో సమాచారం అందించడానికి మరియు రాబిస్ నియంత్రణలో పెరిగిన ప్రయత్నాలకు మద్దతు ఇవ్వడానికి 2007 లో ప్రపంచ రాబిస్ దినోత్సవం ఏర్పాటు చేయబడింది. ఇది ఏటా సెప్టెంబర్ 28 న జరుగుతుంది. అంతర్జాతీయ ప్రభుత్వ సంస్థలు, విద్యావేత్తలు, ఎన్జిఓలు మరియు వ్యాక్సిన్ తయారీదారుల నెట్వర్క్ 2011 లో చేసిన సమీక్షలో రాబిస్ నివారణకు సహాయ పడటా నికి, ప్రమాదకర వర్గాలను లక్ష్యంగా చేసుకుని, జంతు ఆరోగ్య కార్యకర్తలు, ప్రజారోగ్య అభ్యాసకులు, ప్రభుత్వాలు, ముఖ్య అభిప్రాయ నాయకులు ప్రపంచ రాబిస్ దినోత్సవాన్ని ఉపయోగకరమైన సాధనంగా గుర్తించారు. మొదటి రాబిస్ వ్యాక్సిన్‌ను అభివృద్ధి చేసిన ఫ్రెంచ్ రసాయన శాస్త్రవేత్త మరియు మైక్రోబయాలజిస్ట్ లూయిస్ పాశ్చర్ మరణించిన సందర్భాన్ని సెప్టెంబర్ 28 కూడా సూచిస్తుంది. 59,000 మంది ప్రతి సంవత్సరం ప్రపంచ వ్యాప్తంగా వ్యాధి మరణి స్తున్నారు. సెంటర్స్ ఫర్ డిసీజ్ కంట్రోల్ అండ్ ప్రివెన్షన్ , యునై టెడ్ స్టేట్స్ డిపార్ట్మెంట్ ఆఫ్ అగ్రికల్చర్ (యుఎస్డిఎ)తో సహ ప్రధాన ఆరోగ్య సంస్థలు, ప్రపం చ ఆరోగ్య సంస్థ, వరల్డ్ ఆర్గనైజేషన్ ఫర్ యాని మల్ హెల్త్, ఐక్యరాజ్య సమితి యొక్క ఆహార మరియు వ్యవసాయ సంస్థ, 2030 నాటికి కుక్కల ద్వారా వ్యాపించే రాబిస్ నుండి మానవ మరణాలను తొలగిస్తా మని ప్రతిజ్ఞ చేశారు. రేబీస్ ను పిచ్చికుక్క వ్యాధి, జలభీతి వ్యాధి అని కూడా అంటారు. ఇది క్షీరదాలకు చెందిన జంతువుల నుండి జంతువులకు వ్యాపించే ఒక వైరల్ వ్యాధి. ఉదాహరణకు కుక్కలు, నక్కలు, తోడేళ్లు, పిల్లులు, ఎలుగు బంట్లు, కోతులు, తదితర కార్నివరస్ తదితర జబ్బుతో ఉన్న జంతువు మనిషికి కరిచినచో ఈ వ్యాధి మనుషులలో వ్యాప్తి చెందును. జంతువులలో నైనా, మనుషులలో నైనా ఈ వ్యాధి కనిపిస్తే చని పోవడము తప్ప మందులేదు. పిచ్చికుక్క కరిచిన వెంటనే టీకాలు (వ్యాక్షిన్) వేసుకుంటే ప్రమాదమేమీ ఉండదు. నూటికి నూరుపాళ్లు సురక్షితము.రేబిస్ నరాలకు, మెదడుకు సంబంధించిన వ్యాధి. మెదడులో ‘ఎన్-సెఫలైటిస్’ అనే ఇన్ఫ్లమేషన్ లక్షణాలను కలుగజే యును. మిగతా ఏ వైరస్ వ్యాధి వలనైనా ఈ ఎన్-సెఫలైటిస్ లక్షణాలు కనిపించ వచ్చును. హెర్పీస్ వైరస్, ఎంటిరో వైరస్, ఆర్బో వైరస్, ముఖ్యముగా హెర్పెస్ సింప్లెక్ష్ టైప్ 1, వేరిసెల్లా జోస్టర్, మొదలగునవి. కొన్ని లేబొరేటరీ పరీక్షల వలన తేడాను కనిపెట్టాలి. ఏ క్షీరదమైనా, మానవులతో కలిపి ఈ వ్యాధికి గురి కావచ్చును. ఈ వైరస్ ఉన్న జంతువు ఇతర జంతువులను, మనుషులను కరడం వలన ఒకరి నుండి ఇంకొకరికి ఈ వ్యాధి వ్యాపిం చును. కొన్ని సమయాలలో గాలిలో ఈ వైరస్ ఎగిరి వ్యాపించే అవకాశమూ ఉంది. గబ్బిలాలు కరడం ద్వారానే ఈ జబ్బు సోకే అవకాశము చాలా ఎక్కువ. మనుషుల నుండి మనుషులకు కరుచుట వలన, కొంతమేరకు చర్మం లేదా కార్నియా ట్రాన్స్ - ప్లాంటేషన్, ముద్దుల వలన వ్యాపించే అవకాశమూ ఉంది. జబ్బుతో బాధ పడుతున్న ఏ జంతువైనా మనుషులకు కరిస్తే రేబీస్-వైరస్ బాహ్య నాడీ మండలము ద్వారా కేంద్రనాడీ మండలం చేరి వ్యాధి లక్షణాలు కలుగ జేయును. ఇలా జరుగ డానికి పట్టే కాలము 9 రోజుల నుండి 90 రోజులలో జరుగును, దీనినే ఇంకుబేషన్ కాలము అంటాము. మన శరీరము పై మెదడుకు ఎంత దగ్గరగా కరిస్తే అంత తొందరగా వ్యాధి మెదడుకు చేరే అవకాశ ముంది. గాభరాగా ఉండడం, తికమక పడడం మితిమీరిన భయము, భయంకర మైన చూపు, తనదైన లోకములో విహరించ డం, నోటి వెంబడి లాలాజలం కారడం, గొంతు నొప్పి, ఏమీ మింగలేక పోవడం, నీటిని, ద్రావకాలను చూస్తే భయ పడడం. ఈ లక్షణాలు ముదిరి, గొంతు కండరాలు పెరాలసిస్ కి గురియై మనిషి ఏమీ తినలేక కోమాలోకి పోయి చని పోవును. జబ్బు లక్షణాలు కనిపించిన 2 నుండి 10 రోజులలో చని పోవును. ఒక వేళ అరుదుగా బ్రతికినా మెదడు దెబ్బతిని పిచ్చి వాడుగా బ్రతుకును. మనుషుల లోను, జంతువుల లోను ఈ వ్యాధి రాకుండా టీకా మందు వేసుకొని కాపాడు కోవచ్చు. 1885 లో లూయిస్ పాచ్చర్, ఇమిలె రౌక్స్ ఈ వాక్షిన్ ని కనుగొన్నారు. దీనిని ూ=ఎ(ూత్ఱ ఋఎఆం ఋఎఎఆఅవ) అంటాము. దీనిని మొదట 9 సంవత్సరాల బాలుని (జోసెఫ్ మైస్టర్) పై 1885 జూలై 06 లో ఉపయోగించారు. రేబిస్ వైరస్ క్రిములను జంతువుల (గొర్రె) మెదడు కణాలలో ప్రయోగ శాలలో పెంచి వాటిని నిర్జీవము చేసి శుద్ధిచేసి తగినటువంటి ద్రావకములో నిలువచేసి సుబ్కుటేనియస్ గా ఇంజక్షన్ చేస్తారు. ఈ పాత వాక్షిన్ వల్ల పోస్టు వాక్షినేషన్ ఎన్కెఫలైటిస్ అనే సీడు ఎఫక్ట్ ఊన్నందున రాను రాను హూమన్ డిప్లోయిడ్ సెల్ వాక్షిన్ 1967 లో తయారవడం మొదలైనది. తరువాత చిక్ ఎంబ్రియో, డక్ ఎంబ్రియో, ఆ తరువాత వెరో సెల్ కల్చర్ ద్వారా కోతి మూత్రపిండాల కణాల కల్చర్ ద్వార, పూరిఫైడ్ వెరోసెల్ రేబిస్ - వాక్షిన్ తయారవుతుంది. ఎక్కువగా పెంపుడు జంతువులతో గడిపే వారు, పశు వైద్యులకు, పశు వైద్య సిబ్బందికి, జంతు ప్రదర్శన శాలలో పనిచేసే వారికి రేబిస్ ఎక్కువగా వున్న ప్రదేశాలలో తిరిగేవారికి ఇవ్వాలి. వీరోసెల్ కల్చర్ వాక్షిన్ 1వ,7వ,14వ రోజులలో 3 వాక్షిన్లు తీసుకొని, ప్రతి సంవత్సరము 1 డోసు బూస్టర్ డొసుగా తీసుకోవాలి. ఇలా చేయడం వలన ఎటు వంటి ప్రమాదము ఉండదు. ఈ కుక్క కాటు (ఏ జంతువైనా సరే) మూడు రకాలు మైల్డ్, మోడరేట్, సివియర్. ఏది ఏమైనా కరిచిన చోట సబ్బుతో బాగా కడగాలి, యాంటిసెప్టిక్ లోషన్ రాయాలి. గాయము బాగా ఎక్కువైనా కుట్లు వేయ కూడదు, వేసితే వైరస్ క్రిములు కుట్లు లోపల ఉండిపోయి జబ్బు ఎక్కువ అవడానికి ఆస్కార ముంటుంది. రోజూ క్లీనింగ్ చేసుకోవడం మంచిది. సివియర్ కాటు అయితే గాయము చుట్టూ పాసివ్ వాక్షిన్ ఇంజక్షన్ చేయాలి. నొప్పి తగ్గడానికి డాక్టర్ సలహా మేరకు నొప్పిని తగ్గించే మాత్రలు వాడాలి.

# జ్ఞాన సంపన్నులు దివ్యాంగులు

ప్రపంచవ్యాప్తంగా సెప్టెంబర్ చివరి వారం, అనగా 22 నుంచి 28 సెప్టెంబర్ 2025 వరకు “అంతర్జాతీయ వినికిడా లోప దివ్యాంగుల వారం (ఇంటర్నేషనల్ వీక్ ఆఫ్ డెఫ్ పీపుల్)”ను పాటించడంతో పాటు సెప్టెంబర్ చివరి ఆదివారం, అనగా 28 సెప్టెంబర్ 2025 రోజు “అంతర్జాతీయ వినికిడి లోప దివ్యాంగుల దినం (ఇంటర్నేషనల్ డే ఆఫ్ డెఫ్ పీపుల్స్ డే)” పాటించడం కూడా జరుగుతోంది. అంతర్జాతీయ వినికిడిలోప దివ్యాంగుల వారం-2025 ఇతివృత్తంగా “సంజ్ఞ భాషా హక్కులు లేకుండా చెవిటి వారికి మానవ హక్కులు సాధ్యపడవు” అనబడే అంశాన్ని తీసుకొని ప్రచారం నిర్వహిస్తున్నారు. దివ్యాంగుల్లో వినికిడి లోపం, చెవిటితనం, చెవుడు లేదా బధిర లక్షణాలను గుర్తించి ఆ వర్గాలకు మానవ హక్కుల కల్పనతో పాటు సంజ్ఞ భాషలను నేర్పడం విధిగా జరగాలని ప్రచారం నిర్వహించడం కొనసాగుతోంది. ప్రపంచ ఆరోగ్య సంస్థ అంచనాల ప్రకారం ప్రపంచవ్యాప్తంగా 466 మిలియన్ల అభాగ్యుల వినికిడిలోప సమస్యలతో బాధ పడుతున్నట్లు తేలింది. వినిడిలోప సమస్యలు అనుభవిస్తున్న వారిలో 34 మిలియన్ల పిల్లలు కూడా ఉండడం విచారకరం. వినికిడిలోప సమస్యల్లో 60 శాతం నివారించదగినవే. నేటి డిజిటల్ యుగంలో డిజే మోతలు, శబ్ద కాలుష్య కోరల్లో చిక్కి 1.1 బిలియన్ల యువత వినికిడిలోప విష వలయం బారిన పడుతున్నట్లు తేల్చారు. చెవిటి సమస్యలతో బాధపడుతున్న దివ్యాంగుల హక్కులను కాపాడడం, ఉచిత విదియను కల్పించడం, సంజ్ఞ భాషలను నేర్పడం, జీవనోపాధులు కల్పించడం, వినికిడి పరికరాలను పంపిణీ చేయడం, వృత్తి ఉద్యోగాల్లో ప్రాధాన్యం ఇవ్వడం, వారి కుటుంబాలకు చేయూత ఇవ్వడం, దివ్యాంగులను గౌరవించడం, క్రీడల్లో ప్రోత్సహించడం, పలు ఉత్సవాల్లో భాగస్వామ్యం కల్పించడం, పలు రంగాల్లో రాణించిన వారిని సన్మానించుకోవడం లాంటి చర్యలు నిరంతరం కొనసాగాలి. దివ్యాంగులు 21 రకాలుగా ఉన్నారు. భారత్‌లో 2.21 శాతం జనాభా దివ్యాంగుల వర్గంలో ఉన్నారు. వీరిలో 56 శాతం వరకు పురుషులు, 44 శాతం మహిళలు ఉన్నారు. భారతీయ దివ్యాంగుల్లో 69 శాతం వరకు గ్రామాల్లోనే నివసిస్తున్నారు అంగవైకల్య జనాల్లో 20 శాతం నడవలేని వారు, 19 శాతం దృష్టిదోషం ఉన్న వారు, 18 శాతం ఇతర వైకల్యాలు ఉన్న వారు, 8 శాతం బహు విధ వైకల్యాలతో బాధ పడుతున్న అభాగ్యులు ఉన్నారు. దివ్యాంగుల్లో 42 శాతం వరకు వివాహాలకు దూరంగా దుర్భర జీవితాలను గడుపుతున్నారు. అంగవైకల్య వర్గాల్లో 36 శాతం మాత్రమే ఉద్యోగ ఉపాధులు పొంది ఉన్నారు. దివ్యాంగుల్లో 62 శాతం పురుషులు, 42 శాతం స్త్రీలు మాత్రమే అక్షరాస్యతను కలిగి ఉన్నారు. వీరిలో 8.5 శాతం మంది గ్రాడ్యుయేట్లు ఉన్నారు. అంగవైకల్యం పుట్టుకతో లేదా ప్రమాదాలు, అసంబద్ధ జీవనశైలి పాటించడంతో రావచ్చు. అంగవైకల్యం ఎలా సంభవించినా వారి బాధలు మాత్రం వర్ణణాతీతం. సాధారణంగా వినికిడి లోపంతో మాట్లాడలేక పోవడమనే సమస్య కూడా ఇమిడి ఉంటుంది. చెవిటి వ్యక్తులు సమాజంతో మమేకం కావడంలో ఇబ్బందులు, విద్యా సమపార్జన సమస్యలు, సంభాషణా సామర్థ్య ఇక్కట్లు లాంటివి ఎదురు అవుతాయి. దివ్యాంగుల్లో దైవత్వాన్ని దర్శిస్తూ, చేయి చేయి కలిపి, సాధారణ జనజీవన స్రవంతిలో కలిసి పోయే విధంగా ఆదరిద్దాం, గుండెల్లో పెట్టి చూసుకుందాం.

# టారిఫ్ ఎఫెక్ట్... వేగంగా ఇండియా అడుగులు

భారత్‌పై టారిఫ్‌లతో ఒకవైపు.. ఇంకోవైపు హెచ్?1బీ వీసాల చార్జీల పెంపుతో విరుచుకుపడుతున్న అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్‌కు ఇప్పటికే టాటా కంపెనీ బిగ్ షాక్ ఇచ్చింది. 40 వేల బిలియన డాలర్ల డీల్ రద్దు చేసుకుంది. తాజాగా రియలన్స్ సంస్థ కూడా ట్రంప్‌కు షార్ ఇవ్వబోతోంది. రిలయన్స్ కన్జూమర్ ప్రొడక్ట్స్ లిమిటెడ్ (ఆర్‌సీపీఎల్) భారతదేశంలో ఆహార ఉత్పత్తి రంగంలో భారీ పెట్టుబడులతో ముందడుగు వేస్తోంది. దేశవ్యాప్తంగా రూ.40 వేల కోట్లతో ఇంటిగ్రేటెడ్ ఫుడ్ మాన్యుఫాక్చరింగ్ యూనిట్లను ఏర్పాటు చేసేందుకు కేంద్ర ప్రభుత్వంతో ఒప్పందం కుదుర్చుకుంది. ఇవీ భారత్‌ను మాన్యుఫాక్చరింగ్ రంగంలో కీలకంగా మారనున్నాయి. యువతకు ఉపాధి పెంచడంతోపాటు ఎగుమతులకూ అవకాశం ఉంటుంది.ఆర్‌సీపీఎల్ కర్నూల్‌లో ఏర్పాటు చేయనున్న ఫుడ్ మాన్యుఫాక్చరింగ్ యూనిట్ రాష్ట్రంలో ఆహార పరిశ్రమను బలోపేతం చేయనుంది. స్థానిక రైతులకు, చిన్న వ్యాపారులకు కొత్త మార్కెట్ అవకాశాలను అందించనుంది. ఈ యూనిట్ ద్వారా వ్యవసాయ ఉత్పత్తుల సమీకరణ, ప్రాసెసింగ్, ప్యాకేజింగ్ వంటి అనేక రంగాల్లో ఉపాధి కల్పన జరుగుతుంది. అంతేకాకుండా, రిలయన్స్ యొక్క ఈ పెట్టుబడి స్థానిక ఆర్థిక వ్యవస్థను ఉత్తేజపరిచే అవకాశం ఉంది.రిలయన్స్‌తోపాటు, ఎల్‌ఎంజీ, హిందుస్థాన్ కోకకోలా బెవరేజెస్, కంధారి గ్రూప్‌లు కూడా ఆంధ్రప్రదేశ్‌తో సహా తొమ్మిది రాష్ట్రాల్లో రూ.27,760 కోట్ల పెట్టుబడులు పెట్టనున్నాయి. ఈ సంయుక్త పెట్టుబడులు రాష్ట్రంలో ఆహార, పానీయరంగాల్లో మరింత వృద్ధిని సాధించే అవకాశం ఉంది. ఈ ప్రాజెక్టుల ద్వారా ఆంధ్రప్రదేశ్ ఆహార పరిశ్రమలో ఒక కీలక కేంద్రంగా మారే సామర్థ్యం కనిపిస్తోంది.రిలయన్స్, ఇతర సంస్థల పెట్టుబడులు దేశ ఆర్థిక వృద్ధికి దోహదపడను న్నాయి. ఆంధ్రప్రదేశ్‌లో ఆర్థిక వృద్ధికి బలమైన పునాది వేయ నున్నాయి. కర్నూల్‌లో రిలయన్స్ యూనిట్ ఏర్పాటు వల్ల స్థానికంగా వేల సంఖ్యలో ఉపాధి అవకాశాలు సృష్టించబడ తాయి. అదనంగా, ఈ ప్రాజెక్టులు రైతుల ఆదాయాన్ని పెంచడం, స్థానిక ఉత్పత్తులకు జాతీయ, అంతర్జాతీయ మార్కెట్‌లలో గుర్తింపును తెచ్చిపెట్టడం వంటి ప్రయోజనాలను అందించనున్నాయి.మొత్తంగా ట్రంప్ ఆడుతున్న టారిఫ్ నాటకంలో భారత్ నిలబడేలా మోడీ ప్లాన్ చేస్తున్నాడు. దానికి అంబానీ కూడా పెట్టుబడులతో ముందుకొస్తున్నాడు. అమెరికా ఫుడ్ మ్యానూఫ్యాక్చరింగ్ కు చెక్ పెట్టేలా ఇండియాలోనే ఆ యూనిట్లను నెలకొల్పి మన వస్తువులను మనమే అమ్ముకొని అమెరికా వస్తువులకు చెక్ పెట్టి భారత ఆర్థికాభివృద్ధిని పడకుండా చూడడం.. నిలబెట్టడమే లక్ష్యంగా ముందుకు సాగుతున్నారు.

# పార్టీ కార్యకర్తలకి అండగా నిలిచేందుకు..

## డిజిటల్ బుక్ తీసుకొచ్చిన వై.యస్.ఆర్. కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి బుట్టాయిూ రేణుక






**ఎమ్మిగనూరు ప్రజా జ్యోతి న్యూస్ (సెప్టెంబర్ 28):** వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ( శిల్పా ఎస్టేట్) కార్యాలయంలో వైయస్సార్సీపి కార్యకర్తలు కోసం డిజిటల్ బుక్ యాప్ ను ఎమ్మిగనూరు నియోజకవర్గం వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బుట్టా రేణుక ఆధ్వర్యంలోఆవిష్కరించారు.ఈ సందర్భంగా బుట్టా రేణుక మాట్లాడుతూ- కూటమి ప్రభుత్వం లో వైఎస్ఆర్ సీపీ కార్యకర్తలకు ఎక్కడైనా అన్యాయం జరిగితే ఆ సంఘటనలను డిజిటల్ బుక్ లో నమోదు చేసుకోవాలి అని రాష్ట్రంలో మన కార్యకర్తల కోసం అన్యాయానికి గురైన ఏ కార్యకర్త అయిన డిజిటల్ బుక్ ను ఉపయోగించుకొని వారి పిర్యాదులను నమోదు చేసుకోవడానికి రెండు రకాలుగా డిజిటల్ బుక్ పనిచేస్తుంది మొదటిది లింక్ ను ఓపెన్ చేయగానే మొబైల్ నెంబర్ ఎంటర్ చేస్తే ఓటిపి అడుగుతుంది దాన్ని ఎంటర్ చేయగానే లొకేషన్ కెమెరా పర్మిషన్ అడుగుతుంది. అది మీరు ఇవ్వగానే మొదట మీకు జరిగిన ఆన్యాయం గురించి వివరాలు అడుగుతుంది. మీరు నమోదు చేయాలి.ఆ తర్వాత మీ దగ్గర ఏమైనా అన్యాయానికి సంబంధించిన ఫోటోగ్రాఫ్ ఆధారాలు ఇంకా ఏదైనా ప్రూఫ్ ఉంటే నమోదు చేయాలి. ఆ తర్వాత డిజిటల్ బుక్ లో స్టోర్ అయిపోతుంది. రెండోవ పద్ధతి.. టెలిఫోన్ నెంబర్ 040-49171718 ఈ నెంబర్ కు ఫోన్ చేస్తే వైఎస్సార్సీపీ కార్యకర్తలకు జరిగిన అన్యాయాన్ని డిజిటల్ బుక్కు ద్వారా ఫిర్యాదు చేయొచ్చు ఫోన్ చేసిన వెంటనే సౌండ్ వస్తుంది వెంటనే ఫిర్యాదు చేయాలనుకునేవారు తమకు జరిగిన అన్యాయం,ఏ నియోజకవర్గం వారు చేస్తున్నారో చెప్పాలి. ఆ తర్వాత ఎవరిమీద కంప్లైంట్ చేస్తున్నారో జరిగిన అన్యాయం ఏమిటో చెప్పాలి అని తెలిపారు. కె జగన్మోహన్ రెడ్డి మాట్లాడుతూ :-కూటమీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత వైఎస్ఆర్సిపి నాయకులపై హత్యలు,దాడులతో పాటు అక్రమ కేసులు పెడుతున్నారు.చట్టం అందరికి ఒకేలాగా పని చేయాలని తెలుగుదేశం పార్టీ నాయకులకు ఒకలాగా వైయస్సార్సీపి నాయకులకు ఒకలాగా పోలీసులు ప్రవర్తిస్తున్నారని, ఎవరైనా శిక్ష అనుభవించక తప్పదు అన్నారు. రెడ్ బుక్ కు దీటుగా డిజిటల్ బుక్ పనిచేస్తుందని తెలియజేశారు.అధికారం ఎప్పుడూ శాశ్వతం కాదని మేము అధికారంలోకి వచ్చిన తర్వాత మంచి పాలన అందిస్తామని తెలిపారు.. వైఎస్ఆర్సిపి అధికారంలోకి వచ్చిన తర్వాత తప్పు చేసిన అధికారులను వదిలిపెట్టే ప్రసక్తిలేదని తెలిపారు.ఈ కార్యక్రమంలో పార్టీ స్టేట్ పార్లమెంటు సెక్రెటరీ ఎర్రకోట జగన్మోహన్ రెడ్డి,పార్టీ సీనియర్ నాయకులు బుట్టా శివ నీలకంఠ , కె ఆర్ మురారి రెడ్డి ,ఎమ్మిగనూరు నియోజకవర్గం పరిధిలోని రాష్ట్ర జిల్లా నియోజకవర్గ పట్టణ మండల అనుబంధ విభాగాల అధ్యక్షులు నాయకులు,మండలలా పార్టీ అధ్యక్షులు, కౌన్సిలర్లు వార్డ్ ఇన్చార్జిలు, జడ్పిటిసిలు, ఎంపీటీసీలు, ఎంపీపీలు, సర్పంచులు,మండలాల నాయకులు, ఆయా గ్రామాల నాయకులు,అనుబంధ విభాగాల వివిధ హెూదాల్లో ఉన్నవారు తదితరులు పాల్గొన్నారు.

# ఉచిత కంటి వైద్య శిబిరానికి విశేష స్పందన





**బద్వేల్ సెప్టెంబర్ 28 (ప్రజా జ్యోతి న్యూస్)** బద్వేల్ పట్టణంలోని శ్రీ వీరభద్ర కాళీ సమేత వీరభద్ర దేవస్థానం వర్తక కమిటీ, మరియు యువజన సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన ఉచిత కంటి వైద్య శిబిరానికి విశేష స్పందన లభించింది సుమారు 300 మంది ఈ శిబిరానికి వచ్చి తమ కంటి సమస్యలను డాక్టర్లు రవితేజ, కృష్ణవంశీల వద్ద చూపించుకున్నారు వారికి డాక్టర్లు కంటి పరీక్షలు నిర్వహించి అవసరమైన మందులు ఉచితంగా అందజేశారు. ఈ సందర్భంగా నిర్వాహకులు మాట్లాడుతూ శ్రీ శ్రీనివాస కళ్యాణమండపంలో శ్రీ వెంకటేశ్వర అరవింద కంటి ఆసుపత్రి (మధురై) వారి సౌజన్యంతో ఉచిత కంటి వైద్య శిబిరం ఏర్పాటు చేశామని ఈ అవకాశాన్ని ప్రతి ఒక్కరూ ఉపయోగించుకుని వైద్య సేవలు పొందాలని వారు కోరారు పరీక్షలు నిర్వహించి అవసరం ఉన్నవారికి అద్దాలను ఇవ్వడం జరుగుతుందని అలాగేకంటి పొర, కంటి శుక్లములు ఉన్నవారికి ఈరోజు మధ్యాహ్నం తిరుపతి అరవింద కంటి ఆసుపత్రి తీసుకువెళ్లి ఉచిత ఆపరేషన్లను చేయించడం జరుగుతుందని వారు తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా అర్బన్ సీఐ లింగప్ప, రూరల్ సీఐ కృష్ణయ్య విచ్చేసి కంటి వైద్య శిబిరాన్ని సందర్శించి సంతృప్తి వ్యక్తం చేశారు బద్వేల్ ప్రజలందరూ కూడా ఈ అవకాశాన్ని ప్రతిఒక్కరూ ఉపయోగించుకోవాలని వారు కోరారు. ఈ కార్యక్రమాన్ని ఆలయ కమిటీ ధర్మకర్త పొద్దుటూరు కిషోర్ కుమార్, అధ్యక్షులు దేవతి సురేంద్ర, వైస్ ప్రెసిడెంట్ వడ్లపూడి నాగభూషణం మరియు కమిటీ సభ్యుల పర్యవేక్షణలో వైద్య శిబిరాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో శ్రీ భద్రకాళి సమేత వీరభద్ర స్వామి దేవస్థానం ఆలయ కమిటీ సభ్యులు మరియు ఆర్యవైశ్యులు తదితరులు పాల్గొన్నారు.

# భగత్ సింగ్ స్ఫూర్తితో ఉద్యోగ ఉపాధికై పోరాడుదాం

- ఎస్ఎఫ్ఐ - డివైఎఫ్ఐ



**బద్వేల్ సెప్టెంబర్ 28 (ప్రజా జ్యోతి న్యూస్)** దేశ స్వాతంత్రం కోసం చిన్న వయసులోనే ఉరి కొయ్యను ముద్దాడిన ధీరుడు భగత్ సింగ్ అని ఆయన స్ఫూర్తితో యువత ఉద్యోగ ఉపాధి కోసం పోరాడాలని డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు ముడియం చిన్ని ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు రాహుల్ లు అన్నారు. బద్వేల్ పట్టణంలోని బస్టాండ్ సర్కిల్ నందు ఎస్ఎఫ్ఐ డివైఎఫ్ఐ ఆధ్వర్యంలో భగత్ సింగ్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించడం జరిగింది. ఈ సందర్భంగా డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు ముడియం చిన్ని ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి ఎద్దు రాహుల్ లు మాట్లాడుతూ..... దేశం గర్వించదగ్గ యోధుడు షాహిద్ భగత్ సింగ్ అని నేటి యువత స్ఫూర్తి ప్రదాత అన్నారు భగత్ సింగ్ 1907. సెప్టెంబర్ 28 న పంజాబ్లోని బంగ పంజాబ్లోని బంగ గ్రామంలో జన్మించాడు చిన్నతనం నుండి స్వతంత్ర పట్టిమ ఆకాంక్ష ఎక్కువ అని స్వాతంత్ర పోరాటంలో పాల్గొనేవాడు అన్నారు జలియన్ వాలాబాగ్ ఉదంతం ఆయన జీవిత చరిత్రని మార్చేసింది రవి అస్తమించిన బ్రిటిష్ సామ్రాజ్యాన్ని సైతం గడగడ లాడించి నటువంటి వీరుడు భగత్ సింగ్ అన్నారు ఆయన అనునిత్యం స్వచ్ఛ స్వాతంత్రం కోసం పరితపించేవాడని మత సామరస్యాన్ని ఎక్కువ ప్రాధాన్యత నిచ్చేవాడు అన్నారు ఆయన స్ఫూర్తితో విభజన హామీల సాధన కోసం ఉద్యోగ ఉపాధి హక్కుల కోసం యువత పోరుబాట పట్టాలని అన్నారు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రభుత్వ శాఖలలో ఖాళీల భర్తీకి చర్యలు చేపట్టడం లేదన్నారు కేంద్ర ప్రభుత్వం విభజన హామీలను మరిచిందని ఏపీకి టోపీ పెట్టిందని అన్నారు రాష్ట్ర ప్రభుత్వం కేంద్రాన్ని నిలదీసి హక్కుకు సాధించడంలో విఫలం చెందిందన్నారు ఏపీ అంటే కేవలం అమరావతి పోలవరం కాదని వెనకబడిన రాయలసీమలో ఉపాధి పరిశ్రమలు ఏర్పాటు చేయాలని ముఖ్యంగా కడప ఉక్కు పరిశ్రమ ప్రారంభానికి చర్యలు చేపట్టాలన్నారు ఉక్కు పరిశ్రమ శిలాఫలకాలు కార్యక్రమం అవుతుంది తప్ప పుణ నిర్మాణానికి ఎక్కడ చర్యలు చేపడం లేదని ప్రభుత్వాలు మారుతున్న ఉక్కు పరిశ్రమ ముందుకు సాగలేదని అన్నారు ఉక్కు పరిశ్రమ వస్తే ప్రత్యక్షంగా పరోక్షంగా వందలాది మంది నిరుద్యోగ యువతకు ఉపాధి లభిస్తుందని ఇతర రాష్ట్రాలకు దేశాలకు వలసలు పోవడం తగ్గుతుందన్నారు కావున కేంద్ర రాష్ట్ర ప్రభుత్వంలో కడప ఉక్కు పరిశ్రమ ఏర్పాటు చేయకపోతే భవిష్యత్తులో ఉద్యమ కార్యచరణ చేపడతామని హెచ్చరించారు ఈ కార్యక్రమంలో డివైఎఫ్ఐ పట్టణ కార్యదర్శి ఎస్ కే ఆదిల్, ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు అజయ్, డివైఎఫ్ఐ రూరల్ అధ్యక్షులు ముడమాల ఓబుల్ రెడ్డి, పట్టణ నాయకులు ఎస్కే ఫయాజ్,శ్రీనివాసులు, మౌలాలి, నరసింహ తదితరులు పాల్గొన్నారు.

## గ్రామ కంఠం స్థలంలో తాసిల్దార్ బోర్డును అడ్డుకుంటున్న ఉపాధి ఫీల్డ్ అసిస్టెంట్





**బద్వేల్ సెప్టెంబర్ 28 (ప్రజా జ్యోతి న్యూస్)** బద్వేల్ నియోజకవర్గం కాశి నాయన మండలం కత్తెర గండ్ల పంచాయతీ చెన్నవరం గ్రామంలో జిల్లా కలెక్టర్ గారి ఆదేశాల మేరకు కాశినాయన మండలం తాసిల్దార్ వెంకటసుబ్బయ్య ఆదేశానుసారం వీఆర్వో నాయక్ ఆధ్వర్యంలో వీఆర్ఏలు చెన్నయ్య ,చిన్న చెన్నయ్య లు కలిసి కత్తెర గండ్ల రెవిన్యూ పొలంలో సర్వేనెంబర్ 1601 , 1617 సర్వే నెంబర్ల పైకి నాలుగు ఎకరాల 19 సెంట్లు విస్తీర్ణం కలదు ఆ విస్తీర్ణంలో ఈరోజు అనగా 28-09-2025 తేదీన ఆ స్థలంలో తాసిల్దార్ గారి సూచకతో బోర్డు ఏర్పాటు చేస్తుంటే ఉపాధి హామీ ఫీల్డ్ అసిస్టెంట్ మాబు, చెన్నవరం స్కూల్ వంట ఏజెన్సీ భర్త పోతగంటి ఖాజావలి , మునిరెడ్డి, దశరథరామి రెడ్డి లు సూచిక బోర్డు నాటకుండా రెవిన్యూ అధికారులకు అడ్డు తగులుతున్నారని విఆర్ఓ నాయక్ తెలిపారు. అంతేకాకుండా ఇంతకుముందు కత్తెర గండ్ల శివాలయం టు చెన్నవరం చెన్నకేశవ స్వామి గుడి వరకు రోడ్డు సర్వే చేస్తుండగా రెవెన్యూ అధికారులకు అప్పుడు కూడా ఉపాది ఫీల్డ్ అసిస్టెంట్ మాబు అడ్డు తగలరని ఈయన ఫీల్డ్ అసిస్టెంట్ పనిచేస్తున్నాడా లేక కార్యకర్తగా పనిచేస్తున్నాడా అనే సందేహం ప్రజల్లో ఏర్పడుతుందని ప్రజలు అనుకుంటున్నారు ఈ విషయం తాసిల్దార్ కు తెలియపరుస్తానని ఆయన తెలిపారు అయితే ఇప్పటికైనా చెన్నవరం గ్రామంలో దూదేకుల కులస్తులు 75 కుటుంబాలు ఉన్న స్మశానానికి ఎకరం స్థలం అడగడం తప్ప ! అధికారులు ఎందుకు నిర్లక్ష్యం చేస్తున్నారు కొందరి వ్యక్తులకు భజన చేస్తున్నారని అధికారులు జీతాలు తీసుకునేది ప్రభుత్వం దగ్గర నుంచి నా లేక వ్యక్తుల దగ్గర నుంచి నా అనే అనుమానం ప్రజల్లో ఏర్పడుతుందని దీనిపై ఇప్పటికైనా రెవెన్యూ అధికారులు స్పందించి దూదేకుల స్మశాన వాటిక సమస్య తీర్చగలరా లేదా అని చెన్నవరం దూదేకుల కులస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు సూచిక బోర్డు విషయమై కాశి నాయన మండల తాసిల్దార్ ను వివరణ కోరడానికి ఫోన్ చేస్తే ఫోన్ లిఫ్ట్ చేయడం లేదు ఇందులో ఎమ్మార్వో గారి ఆంతర్యం ఏమిటో అర్థం కావడం లేదని ప్రజలు అనుకుంటున్నారు.

## ఘనంగా భగత్ సింగ్ జయంతి



**కుక్కునూరు,ప్రజా జ్యోతి,సెప్టెంబర్,28 :** మండలంలోని సీపీఐ పార్టీ కార్యాలయంలో ఆదివారం ఏఐఎస్ఎఫ్ మండల కమిటీ ఆధ్యర్యంలో భగత్ సింగ్ 118వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించి,ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళలర్పించారు.ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా పాల్గొన్న సీపీఐ కుక్కునూరు మండల కార్యదర్శి కొన్నె.లక్ష్మయ్య మాట్లాడుతూ, బ్రిటిష్ పాలకుల కబంధ హస్తాల నుంచి భారతదేశాన్ని విడిపించుకోవడంలో అతని చేసిన ప్రాణత్యాగం, సిద్ధాంతాలు ఎందరికో స్ఫూర్తి దాయకమన్నారు.దేశం కోసం పోరాటమే ఊపిరిగా ప్రయాణం సాగించి అతి చిన్న వయస్సులోనే ఉరి తాడును ముద్దాడిన గొప్ప దేశ భక్తుడు,ఆదర్శప్రాయుడు భగత్ సింగ్ అని గుర్తుచేశారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ మండల కార్యదర్శి సారంగి. శౌర్య, మండల కమిటీ సభ్యులు ప్రేమ్ సాగర్,లక్కీ, మహేశ్,రాము,ప్రదీప్ పాల్గొన్నారు.

## మహా చండీ దేవి అలంకరణలో అమ్మవారు





**పొందూరు , ప్రజాజ్యోతి న్యూస్:** పొందూరు మండల కేంద్రంలో ఎమ్మార్వో కార్యాలయానికి సమీపంలో ఆటో యూనియన్ ఆధ్వర్యంలో దేవి శరన్నవ రాత్రి ఉత్సవాలు ఘనంగా జరుగుతున్నాయి. ఇందులో భాగంగా 7 వ రోజు అమ్మవారు మహా చండీ అవతారంలో భక్తులకు దర్శనమిచ్చారు. పురోహితులు కూన పులి విశ్వనాథ శర్మ వేద మంత్రూర్చనలతో అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. మహిళలు ఈ కుంకుమ పూజలో భక్తిశ్రద్ధలతో పాల్గొన్నారు. ప్రతీ ఏటా ఆటో యూనియన్ ఆధ్వర్యంలో దేవి శరన్నవ రాత్రి వేడుకలు అంగరంగ వైభవంగా నిర్వహించడం విశేషం.

## దసరా సెలవుల్లో తల్లిదండ్రులు అప్రమత్తంగా ఉండాలి

జిల్లా ఎస్పీ బి.ఉమామహేశ్వర్ ఐపీఎస్

నీటి లోతు తెలుసుకొని మాత్రమే ఈతకు దిగాలి.

మద్యం సేవించి నీటిలోకి దిగరాదు.

అకస్మాత్తుగా వచ్చే అలలపై అప్రమత్తంగా ఉండాలి.

పోలీసుల సూచనలు తప్పనిసరిగా పాటించాలి.



**బాపట్ల సెప్టెంబర్ 28 (ప్రజాజ్యోతి జిల్లా ప్రతినిధి)** దసరా సెలవుల నేపథ్యంలో తల్లిదండ్రులు తమ పిల్లలపై కచ్చితంగా నిఘా ఉంచాలని జిల్లా ఎస్పీ బి. ఉమామహేశ్వర్ ఐపీఎస్ తెలిపారు. ఇటీవలి వర్షాల వల్ల నదులు, వాగులు, చెరువులు ఉధృతంగా ప్రవహిస్తున్నందున పిల్లలు, యువకులు ఈతకు దిగడం ప్రమాదకరమని హెచ్చరించారు.సూర్యలంక, వాడరేవు, రామాపురం వంటి సముద్రతీరాల్లో పోలీస్ గస్తీ పెంచి, గజ ఈతగాళ్లు, ఎరుపు జెండాలు, డ్రోన్ పర్యవేక్షణ వంటి చర్యలు చేపట్టినట్లు తెలిపారు. యాత్రికులు ఎట్టి పరిస్థితుల్లోనూ హెచ్చరికలను లెక్కచేయకుండా లోతు ప్రాంతాల్లోకి వెళ్లరాదని సూచించారు సరదా కోసం ప్రాణాలను ప్రమాదంలోకి నెట్టకండి. మీ పిల్లలను గమనించి కాపాడండి అని ఎస్పీ తల్లిదండ్రులను కోరారు.

## వైభవంగా షిరిడీ సాయిబాబా విగ్రహానికి పంచామృత అభిషేకాలు





**పొందూరు , ప్రజాజ్యోతి న్యూస్:** పొందూరు మండల కేంద్రంలో అగ్రహారం వీధిలో వెలసియున్న సత్యసాయి సేవా సమితి మందిరం లో సత్యసాయి సేవా సమితి కన్వీనర్ దున్నా రాధాకృష్ణ ఆధ్వర్యం లో షిరిడీ సాయి బాబా జయంతి వేడుకలు ఆదివారం ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా షిరిడి సాయి బాబా విగ్రహానికి పంచామృత అభిషేకాలు భక్తులతో సామూహికంగా నిర్వహించారు.భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని బాబావారిని దర్శించుకున్నారు. ఈ కార్యక్రమంలో సత్యసాయి సేవా సమితి సభ్యులు పాల్గొన్నారు.

## కుటుంబ సమేతంగా పాలపోలమ్మ తల్లిని దర్శించుకున్న తమ్మినేని సీతారాం

- ఘన స్వాగతం పలికిన ఆలయ కమిటీ సభ్యులు
- పురోహితుల వేదమంత్రోర్చనల మధ్య ప్రత్యేక పూజలు





**ఆమదాలవలస , ప్రజా జ్యోతి న్యూస్:** ఆముదాలవలసలో కొలువైయున్న శ్రీ పాలపోలమ్మ తల్లి అమ్మవారిని మాజీ స్పీకర్ రాష్ట్ర రాజకీయ వ్యవహారాల కమిటీ సభ్యులు తమ్మినేని సీతారాం కుటుంబ సమేతంగా దర్శించుకున్నారు.శ్రీ దుర్గా దేవి శరన్నవరాత్రుల్లో భాగంగా ఏడవ రోజు చండిక దేవి అవతారంలో ఉన్న అమ్మవారిని ఆదివారం తమ్మినేని సీతారాం దర్శించుకున్నారు.వీరికి ఆలయ కమిటీ సభ్యులు స్వాగతం పలికారు. అనంతరం అమ్మవారికి కుటుంబ సమేతంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు. దర్శనం చేసుకున్న అనంతరం తమ్మినేని సీతారాం దంపతులకు వేద ఆశీర్వచనం అందజేశారు ఆలయ కమిటీ తీర్థ ప్రసాదాలు అందజేసి తమ్మినేని కుటుంబ సభ్యులకు ప్రత్యేక వస్త్రాలతో సత్కరించారు

# నరేంద్ర మోడీ కర్నూలు పర్యటన సందర్భంగ రాష్ట్రానికి రావలసిన నిధుల కోసం ప్రశ్నించాలి





**బద్వేల్ సెప్టెంబర్ 28 (ప్రజా జ్యోతి న్యూస్)** ప్రధానమంత్రి కర్నూలు జిల్లా పర్యటన కోసం రానున్న నేపథ్యంలో గతంలో రాష్ట్ర అభివృద్ధి కోసం ఇచ్చిన వాగ్దానాల అమలు కోసం ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ప్రధానమంత్రిని నిలదీయాలని సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు వెంకటేశ్వర్లు డిమాండ్ చేశారు. బద్వేలులో జరుగుతున్న సిపిఎం రాజకీయ శిక్షణ తరగతులు రెండవ రోజు సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు కే,వెంకటేశ్వర్లు గారు హాజరైనారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేశ ప్రధానమంత్రి నరేంద్రమోడీ గారు కర్నూలు పర్యటన కోసం రానున్నారని ఏ ఘనకార్యం చేయడానికి వస్తున్నారో తెలియదు కానీ జిఎస్టి తగ్గించాము కాబట్టి రాష్ట్ర ప్రజలకు శుభవార్త చెప్పడానికి కర్నూలుకు వస్తున్నామని అంటున్నారు, 30 శాతం జీఎస్టీ పెంచి అందులో 15% తగ్గించి గొప్ప ఘనకార్యం చేసినట్లు అది ప్రజలకు వివరించడానికి ముఖ్యమంత్రి ఉపముఖ్యమంత్రితో కలసి అంత దూరంనుండి వస్తున్నామని ప్రధానమంత్రి చెప్పడం హాస్యాస్పదంగ ఉందన్నారు, రాయలసీమకు ప్రత్యేక ప్యాకేజీ, కడప ఉక్కు ఈ రాష్ట్ర అభివృద్ధి కోసం ఆరోజు ఇచ్చిన వాగ్దానం మేరకు ప్రత్యేక హోదా ఇవ్వకుండా రాష్ట్రానికి తీవ్రమైన ద్రోహం చేశారని వారు విమర్శించారు. కర్నూలు పర్యటన సందర్భంగ ముఖ్యమంత్రి ఉప మంత్రిగారు మనకు రావాల్సిన వాటిని అడగాలని వారు డిమాండ్ చేశారు. తరతరాలుగా రైతులు పేదలు సాగు చేసుకుంటున్న భూముల్ని సోలార్ పేరు మీద హైవేల పేరు మీద విమానాశ్రయాల పేరు మీద లక్షల ఎకరాలు భూములు లాక్కుంటున్నారు 2013 భూ సేకరణ చట్టం అమల్లో ఉండగా చట్టాన్ని అమలు చేయకుండా రైతు కూలీల ఆత్మహత్యలు ఆప కుండా 2013 చట్టం ప్రకారం పునరావాసం కల్పించకుండా దాదాపు రెండు లక్షల ఎకరాల భూమిని రాయలసీమలో గతంలో జగన్మోహన్ రెడ్డి ఇప్పుడు చంద్రబాబు నాయుడు పవన్ కళ్యాణ్ ముగ్గురు కలిసి అదాని అంబానీలకు కట్టబెడుతున్నారని వారు ఆరోపించారు, అందువలన సిపిఎం పార్టీగా రాష్ట్రమంతా బలవంతపు సేకరణకు వ్యతిరేకంగా రాష్ట్ర సంపాదన ఆదాని అంబానీలకు కట్టబెడుతున్న విధానాలకు వ్యతిరేక ఈ రాష్ట్రంలో పరిశ్రమలు నిర్మించాలని విశాఖ ఉక్కు ప్రభుత్వమే నడపాలని, కడప ఉక్కును వెంటనే ప్రారంభించాలని వీటితోపాటు పోలవరం నిర్వాసితులకు ప్యాకేజీలను, ప్రాజెక్టుకు నిధులు తీసుకురా వడానికి రాష్ట్ర ప్రభుత్వం కృషి చేయాలని సిపిఎం పార్టీ పోరాడుతుందనివారు తెలిపారు, రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటికైనా చంద్రబాబు ప్రధానమంత్రి కర్నూలుకు వస్తున్న సందర్భం లోనైనా ప్రత్యేక హోదా ప్యాకేజీ కడప ఉక్కు కోసం మాట్లాడాలి లేదంటే ఆ రకమైన ప్రయత్నం చేయకపోతే కూటమి నుండి బయటకు వచ్చి మాతోనైనా కలిసి పోరాడాలని లేదంటే ప్రజలు తగిన బుద్ధి చెప్తారని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి జి చంద్రశేఖర్ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు జి,శివకుమార్, వి,అన్వేష్ బద్వేల్ టౌన్ కార్యదర్శి కే,శ్రీనివాసులు జిల్లా కమిటీ సభ్యులు చాంద్ బాషా,గౌసియా బేగం, రేషన్ కార్డు మండల కార్యదర్శి రమణ గోపవరం మండల కార్యదర్శి నరసింహ, నాయకులు, చిన్ని, బాబు శివ,మోక్షమ్మా, కైరున్ భీ, అన0తమ్మ,కొండయ్య, దుర్గమ్మ, స్వప్న,చంద్ర,జయరాజ్, ఐదు మండలాల పార్టీ సభ్యులు పాల్గొన్నారు.

## శ్రీమతి వైకుంఠం జ్యోతి గారి ఆదేశాల మేరకు దేవనకొండ మండలంలోని రైతులను ఆదుకోవాలని దేవనకొండ మండల తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో టిడిపి నాయకులు కోరారు.

మాజీ ఎంపీపీ రామచంద్ర నాయుడు




**ప్రజా జ్యోతి దేవనకొండ** ఆదివారం ఆలూరు నియోజకవర్గ ఇంచార్జి శ్రీమతి వైకుంఠం జ్యోతి గారి ఆదేశాల మేరకు దేవనకొండ మండల తెలుగుదేశం పార్టీ కార్యాలయం లో మండలంలోని రైతులను ఆదుకోవాలని దేవనకొండ మండలంలో అతి వృష్టి కారణంగా రైతులు తీవ్రంగా నష్టపోతున్నారని, ప్రభుత్వం తక్షణమే వారిని ఆదుకోవాలని తెలుగుదేశం పార్టీ నాయకులు కోరారు. ఖరీఫ్ సీజన్‌లో ఉల్లి, పత్తి, టమోటా, వేరుశెనగ పంటలను పెద్ద ఎత్తున సాగు చేసిన రైతులు, ఎన్నడూ లేని స్థాయిలో కురిసిన భారీ వర్షాలకు తీవ్రంగా దెబ్బతిన్నారని ఆయన తెలిపారు. అధికారుల వివరాల ప్రకారం 14 సెంటీమీటర్ల వర్షపాతం నమోదైందని, దాని ప్రభావంతో పత్తి, మిర్చి, వేరుశెనగ పంటలకు దిగుబడి రాని పరిస్థితి ఏర్పడిందని పేర్కొన్నారు. ప్రభుత్వం ఇప్పటికే ఉల్లి రైతులకు హెక్టార్‌కు రూ.50,000 నష్టపరిహారం ప్రకటించడం సానుకూలమని అభినందించిన ఆయన, అదే విధంగా పత్తి, మిర్చి, వేరుశెనగ రైతులకు కూడా తగిన ఆర్థిక సహాయం అందించాలని డిమాండ్ చేశారు. ఈ సమస్యను జిల్లా అధికారుల దృష్టికి, ముఖ్యమంత్రి గారి దృష్టికి తీసుకెళ్లి తగిన చర్యలు తీసుకునేలా కృషి చేస్తామని స్పష్టం చేశారు. అలాగే ప్రతి రైతు తప్పనిసరిగా “ఈ-క్రాప్” నమోదు చేసుకోవాలని సూచించారు. త్వరలో ప్రభుత్వం సీసీఐ ద్వారా పత్తి కొనుగోలు ప్రారంభించనుందని, ఎవరూ మధ్యవర్తులపై ఆధారపడకుండా రైతులు నేరుగా గిట్టుబాటు ధర పొందేలా చర్యలు తీసుకుంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ విజయభా స్కర్ గౌడ్ గారు మాజీ ఎంపీపీ రామచంద్ర నాయుడు మాజీ జడ్పీటీసీ ఉచిరప్ప రామారావు నాయుడు అలారుదిన్నె మల్లయ్య మల్లికార్జున గౌడ్ రాజశేఖర్ గౌడ్ కాకర్ల శాంత కుమార్ రాజగోపాల్ గౌడ్ నాగరాజు గౌడ్ పొట్లపాడు వెంకటేష్ బంటుపల్లి ఉమేష్ తదితరులు పాల్గొన్నారు

# పెద్దగమళ్ళ నాగరాజు మాస్టారుకు మహాకవి జాషువా పురస్కారం



జి.కొండూరు:(సెప్టెంబర్ 28,ప్రజా జ్యోతి రిపోర్టర్ బి.నాగేశ్వరరావు):ఎన్టీఆర్ జిల్లా మైలవరం నియోజవర్గం జి.కొండూరు గ్రామానికి చెందిన తెలుగు రచయిత పండితులు డాక్టర్ పెదగమళ్ళ నాగరాజు మాస్టారుకు గుర్రం జాషువా అవార్డును అందుకున్నారు.మహాకవి,కవి కోకిల గుర్రం జాషువా 130వ జయంతి, అలాగే భగత్ సింగ్ 119వ జయంతి సందర్భంగా......ఆదివారం సాయంత్రం విజయవాడలో తెలుగు కళా రత్నాలు సాంస్కృతిక సేవా సంస్థ ఆంధ్రప్రదేశ్ వారు ఈ పురస్కారాన్ని పెద్దగమళ్ళ నాగరాజు మాస్టారుకు అందజేశారు.ఈ సందర్భంగానే తెలుగు కళా రత్నాలు సాంస్కృతిక సేవా సంస్థ వారు మాట్లాడుతూ....తెలుగు భాషకు చేస్తున్న సేవలకు గాను....ఈ అవార్డును తెలుగు రచయిత పండితులు డాక్టర్ పెదగమళ్ళ నాగరాజు మాస్టారుకు అందచేయడం జరిగిందన్నారు.ఈ సందర్భంగానే వారు మాట్లాడతూ, తెలుగు పండిట్ పెద్దగమళ్ళ నాగరాజు నీతి... నిజాయితీగా ఎంతోమంది ఉపాధ్యాయులకు ఆదర్శంగా.... తెలుగు భాషను విద్యార్థులకు అర్థమయ్యే విధంగా బోధించడంలో.... పెద్దగమళ్ళ నాగరాజు ఎంతో కృషి చేశారన్నారు. ఆయన చేసిన సేవలకు ఇప్పటికే ఎన్నో అవార్డులను అందుపుచ్చుకోవడం జరిగిందన్నారు. పెదగమళ్ళ నాగరాజు మాస్టారు మాట్లాడుతూ..సమాజంలోని మానసిక రుగ్మతలకు అద్దం పడుతూ ప్రతిఒక్కరినీ చైతన్యపథం వైపు నడిపించిన గొప్ప కవి గుర్రం జాషువా అన్నారు.వారిని సమాజం ఆదర్శంగా తీసుకోవాలని ఆయన భావాలను వెలుగులోకి తీసుకురావాలన్నారు.అలాగే విజయవాడ లో సంస్థ సీఈవో డాక్టర్ యువి రత్నం సంస్థ జాతీయ అధ్యక్షురాలు ఉషారాణి, అడిషనల్ సూపర్డెంట్ ఆఫ్ పోలీస్ చంద్రశేఖర్ చేతుల మీదుగా ఈ అవార్డును ఆనందదాయకమన్నారు.సాహిత్య సేవ చేస్తున్న సందర్భంగా ఇటీవల పలు అవార్డులను అందుకోవడం పట్ల పలువురు సాహితీవేత్తలు ఉపాధ్యాయులు గ్రామస్తులు నాగరాజు మాస్టారును అభినందించారు.

## లలిత కళాభిరామ ఆధ్వర్యంలో చెక్కభజన సామ్రాట్ ఎస్. భజన పుల్లయ్య సంస్మరణ సభ



**బద్వేల్ సెప్టెంబర్ 28 (ప్రజా జ్యోతి న్యూస్)** బద్వేల్ పట్టణమునందు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ విశ్రాంత ఉద్యోగ భవనము నందు ఆదివారం బద్వేల్ పట్టణానికి అతి సమీపంలో ఉన్న చింతపుత్తయ పల్లి గ్రామానికి చెందిన హస్తకళ శిల్పి, కళా రత్న అవార్డు గ్రహీత, గొల్లపల్లి జయన్న , వారి సతీమణి గొల్లపల్లి ,మంజుల రాణి మరియు రాష్ట్ర ప్రభుత్వ అవార్డు గ్రహీత, స్వర్గీయ చెక్కభజన సామ్రాట్, భజన పుల్లయ్య( డిస్కో) సతీమణి అయ్యావారమ్మ అధ్యక్షతన ఈ కార్యక్రమం ప్రారంభించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జాతీయ ఎం ఈ ఎఫ్ నాయకుడు ఎస్. చిన్న బాబు, దళిత సేవా సంఘం నాయకులు, ఓ ఎస్ వి ప్రసాద్, సిపిఐ రాష్ట్ర నాయకులు వెంకటసుబ్బయ్య, మరాఠీ సంఘ రాష్ట్ర నాయకులు సాగర్. గురుమూర్తి, ఎల్ఐసి ఆఫీసర్ కాకర్ల. చెన్నారెడ్డి, విచ్చేశారు. ఈ సందర్భంగా లలిత కళాభిరామ పించం అధ్యక్షులు గొల్లపల్లి జయన్న మాట్లాడుతూ జానపద కళలకు వన్నెతెచ్చిన ఎస్. భజన పుల్లయ్య గురించి చెప్పాలంటే, ఎంత చెప్పినా తక్కువే అనిపిస్తుంది. గ్రామీణ ప్రాంతాలలో హిందూ సంప్రదాయ పద్ధతిలో చెక్కభజనను వెలికి తీయాలని ఆయన అన్నారు.

## కొండుబోట్ల పాలెం పూర్వ విద్యార్థుల ఆత్మీయ కలయిక ఘనంగా




**బాపట్ల సెప్టెంబర్ 28 (ప్రజాజ్యోతి జిల్లా ప్రతినిధి)** బాపట్ల మండలం కొండుబోట్ల పాలెం జిల్లా పరిషత్ ప్రాథమిక పాఠశాల ఆవరణలో 199293 టెన్త్ క్లాస్ బ్యాచ్ పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం ఆదివారం అంగరంగ వైభవంగా జరిగింది.ఈ సందర్భంగా రాష్ట్ర మాజీ సైనిక సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు తాంద్ర సాంబశివరావు అధ్యక్షత వహించగా, 1993లో బోధన చేసిన ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించారు. విద్యార్థులు ప్రధానోపాధ్యాయులు ఎస్.ఎమ్. సుభానికి గడ్డి కోత మిషన్ (గ్రాస్ హార్వెస్టర్) అందజేశారు.పూర్వ ఉపాధ్యాయులు పేరయ్య, ఉయ్యూరు వెంకటేశ్వరరావు, పున్నారావు, రామచంద్రరావు, నిర్మలా కుమారి, పరమేశ్వరి, రజనీ, అరుణా కుమారి తదితరులు సన్మానాలు స్వీకరించారు. పూల వర్షంతో ఉపాధ్యాయులను స్వాగతించడం నభూతో నభవిష్యత్‌గా నిలిచిందని ఉపాధ్యాయులు,అభిప్రాయపడ్డారు.కొండుబోట్ల పాలెం, నందిరాజు తోట, నల్లమోతు వారి పాలెం, హైదరపేట, సమ్మెట వారి పాలెం, పిన్నిబోయిన వారి పాలెం గ్రామాల నుంచి పూర్వ విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొని, పాత జ్ఞాపకాలను తలచుకుంటూ కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## లారీ యూనియన్ నూతన కమిటీ ఎన్నిక



**కుక్కునూరు,ప్రజా జ్యోతి, సెప్టెంబర్ 28** :ఆదివారం ది.లారీ మరియూ మినీ వ్యాన్,టాటా ఏ.సి.బొలెరో ఓనర్స్,డ్రైవర్స్ అసోసియేషన్ సమావేశం కుక్కునూరు లోని సిఐటియు కార్యాలయంలో జరిగింది.ఈ సమావేశంలో సీఐటీయూ కార్యదర్శి సాయికిరణ్ మాట్లాడుతూ, రవాణా రంగం డ్రైవర్లు ఆర్థిక వ్యవస్థకు వెన్నుముక్క లాంటివారు.సరుకులు ఒక చోట నుండి మరొక చోటుకు చేరవేయడంలో లారీ డ్రైవర్లు కీలకంగా ఉన్నారని,కానీ, వారికి తగిన భద్రత,విశ్రాంతి, వేతనం,గౌరవం అందక అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు గౌరవ అధ్యక్షులు సాయి కిరణ్ అన్నారు.ఈ సమావేశంలో లారీ యూనియన్ నూతన కమిటీని ఎన్నుకోవడం జరిగిందిని,గౌరవ అధ్యక్షులుగా యర్నం సాయికిరణ్,అధ్యక్షులుగా గంజి రాంబాబు,కార్యదర్శిగా మహమ్మద్ వలిపాషా,కోశాధికారిగా ఓగిరాల నాగరాజు, ఉపాధ్యక్షులుగా కొప్పెర శ్రీను,మహేష్,సహాయ కార్యదర్శులుగా నిర్మల వెంకటేశ్వరరావు, విశ్వేశ్వరరావు తదితరులు ఎన్నికయ్యారురని అన్నారు. ఈ సమావేశంలో నాగరాజు,సంజెయ్ తదితరులు పాల్గొన్నారు.

## కోల్లూరు మండలంలో వరద ముప్పు ప్రాంతాలను పరిశీలించిన జిల్లా కలెక్టర్



**బాపట్ల సెప్టెంబర్ 28 (ప్రజాజ్యోతి జిల్లా ప్రతినిధి)** కృష్ణ నది వరద ముప్పు పరిస్థితులను ప్రత్యక్షంగా పరిశీలించేందుకు జిల్లా కలెక్టర్ డాక్టర్ వి. వినోద్ కుమార్ ఆదివారం కోల్లూరు మండల పరిధిలో పర్యటించారు.తోకల వారి పాలెం, ఫోతార్లలంక గ్రామాల్లో ప్రజలతో మాట్లాడి వరదల ప్రభావం వల్ల కలిగే నష్టాలను అడిగి తెలుసుకున్నారు. గ్రామ సర్పంచ్, ప్రజలతో చర్చిస్తూ సమస్యలను గుర్తించి తగిన చర్యలు తీసుకుంటామని భరోసా ఇచ్చారు.ఈ సందర్భంగా కలెక్టర్ వెంట ఆర్డీవో రామలక్ష్మి, మండల స్థాయి అధికారులు పాల్గొన్నారు.


## మైసమ్మ అమ్మవారి నూతన నెమలి గొడుగు ఊరేగింపు

ఊరేగింపులో పాల్గొన్న వడ్డెర ప్రముఖులు



**సంబేపల్లి సెప్టెంబర్ 28 (ప్రజాజ్యోతి జిల్లా రిపోర్టర్ రాణా ప్రతాప్)** సంబేపల్లి మండలం గోరావాండ్ల పల్లెలో మైసమ్మ అమ్మవారికి నూత న నెమలి గొడుగును భక్తాదులు సమర్పించారు. హైందవ సాంప్రదా య పద్ధతిలో గొడుగును బావికి కలిశంతో, మంగళవాయిద్యాలతో తీసుకునిపోయి పూజించిన అనం తరం గ్రామోత్సవం నిర్వహించా రు.ఊరేగింపు కార్యక్రమంలో ఏ.పి వడ్డెర విద్యావంతుల వేదిక గౌరవ సలహాదారులు ఎ.జి.యం డి.రమ ణయ్య,వ్యవస్థాపక అధ్యక్షులు సీనియర్ న్యాయవాది టి.ఈశ్వర్, రాయచోటి బార్ అసోసియేషన్ ఉపాధ్యక్షుడు డి.నాగముని వేదిక రాష్ట్ర నాయకుడు జీవానందం వడ్డెరసంఘం రాష్ట్ర నాయకుడు వీరభాస్కర్ రెడ్డయ్య రామకృష్ణ వెంకటరమణ, శివ,రవి పాల్గొన్నా రు.గ్రామస్తులు సమిష్టిగా నిర్మించు కున్న కోదండ రామాలయాన్ని సందర్శించిన వేదిక నాయకులను ఆలయ మర్యాదలతో మంగళ వాయిద్యాలతో ఆలయ మర్యా దలతో ఆలయ కమిటీ సభ్యులు బత్తుల గంగాధర్ వెంకట రమ ణ,రమణయ్య,ప్రసాద్,రమణ మరియు కమిటీ సభ్యులు సాద రంగా ఆహ్వానించి రాములవారి దర్శనం కల్పించి సత్కరించారు.

# హత్యరాల లో చమర్తికి ఘన స్వాగతం





దేవస్థానం చైర్మన్ మరియు ఆలయ కమిటీ సభ్యులకు ఘన సన్మానం

చమర్తికి పూర్ణకుంభంతో స్వాగతం పలికిన ఆలయ సిబ్బంది

శ్రీ శ్రీ శ్రీ కామాక్షి త్రేతేశ్వర స్వామి వారి రుద్రాభిషేకం లో పాల్గొన్న చమర్తి

చమర్తిని ఘనంగా సన్మానించిన హత్యరాల దేవస్థానం చైర్మన్ మరియు కమిటీ సభ్యులు

**రాజంపేట సెప్టెంబర్ 28 (ప్రజాజ్యోతి జిల్లా రిపోర్టర్ రాణా ప్రతాప్)** హత్యరాల దేవస్థానం కమిటీ సభ్యుల ఆహ్వానం మేరకు ఆదివారం రుద్రాభిషేకం కు రాజంపేట టిడిపి నియోజకవర్గ ఇన్చార్జ్ చమర్తి జగన్ మోహన్ రాజు హాజరయ్యా రూ. ఈ సందర్భంగా ఆయనకు హత్యరాల దేవస్థానానికి నూతనంగా ఎన్నికైన చైర్మన్ మరియు కమిటీ సభ్యులు పూర్ణకుంభంతో ఘన స్వాగతం పలికారు. అనంతరం స్వామివారి రుద్రాభిషేకంలో పాల్గొని ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించారు. ఈ సందర్భంగా చమర్తి మాట్లాడుతూ ఆలయ అభివృద్ధికి కూటమి ప్రభుత్వంలో అన్ని విధాల సహకరిస్తానని, స్వామివారికి అనునిత్యం అభిషేకాలు జరపాలని, దేవాలయాన్ని పరిశుభ్రంగా ఉంచి స్వామివారి దర్శనానికి వచ్చే భక్తులకు సౌకర్యాలు కల్పించాలని ఆలయ సిబ్బందికి ఆయన తెలియజేయడం జరిగినది. ఈ కార్యక్రమంలో దేవస్థాన చైర్మన్ ఆలయ కమిటీ సభ్యులు, భక్తులు, తెలుగుదేశం పార్టీ ముఖ్య నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# కృష్ణాపురం గ్రామాన్ని మింగేస్తున్న మహమ్మారి

కృష్ణాపురం గ్రామాన్ని మింగేస్తున్న మహమ్మారి

- దాహాన్ని తీర్చే నీళ్లే ప్రాణాలను దహించేస్తున్నాయి
- గత కొన్నేళ్లుగా కిడ్నీ సమస్యతో బాధపడుతున్న గ్రామస్తులు
- రోజురోజుకు ప్రబలుతున్న వ్యాధి విస్తరణ
- ఇప్పటివరకు గ్రామంలో సుమారుగా కిడ్నీ సమస్యతో 20 మంది మృతి చెందినట్లు గ్రామస్తుల ఆరోపణ
- తాజాగా మరొకరి ప్రాణాలను తీసుకున్న మహమ్మారి
- రెక్కాడితే గాని డొక్కాడిన కుటుంబం లో నెలకొన్న విషాదం
- ఇంకెన్నాళ్ళు ఈ బాధలు అంటూ ఆవేదన వ్యక్తం చేస్తున్న గ్రామస్తులు

**పొందూరు , ప్రజాజ్యోతి న్యూస్:** పొందూరు మండలం కృష్ణాపురం గ్రామాన్ని కిడ్నీ మహమ్మారి మింగేస్తుంది. కిడ్నీ సమస్యతో ఆ గ్రామంలోని చాలా మంది ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. దాహాన్ని తీర్చే నీళ్లే ప్రాణాలను దహించేస్తున్నాయి. కలుషితమైన నీరు త్రాగడంతో ఆరోగ్యాన్ని కాపాడాల్సిన కిడ్నీలు వ్యాధి బారిన పడుతున్నాయి. జ్వరం ,కడుపు నొప్పి , కండరాల నొప్పి ,కాళ్ల పొంగులు వంటి లక్షణాలతో సాధారణ వైద్య పరీక్షలకు వెళ్తున్న వారికి కిడ్నీ వ్యాధి సోకిందంటూ వైద్యులు చెప్పడంతో గ్రామస్తులు భయాందోళన చెందుతున్నారు. 2018 లో మొదటగా కాయల శ్రీను అనే వ్యక్తి ఈ వ్యాధి బారిన పడగా నాటి నేటి వరకు గ్రామంలో వ్యాధి తీవ్రత విస్తరిస్తూ కేసుల సంఖ్య పెరుగుతూ ఉంది. ఈ సమస్యతో ఇప్పటికే 20 మంది గ్రామంలో మృతి చెందారని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. తాజాగా ఆదివారం నాడు గ్రామానికి చెందిన గార వెంకటమ్మ ( వయసు 48 ) మృతి చెందారు. కొన్నేళ్లుగా డయాలసిస్ చేయించుకున్నారు. ఈమెకు ఒక కుమార్తె ,ఒక కుమారుడు ఉన్నారు. కిడ్నీ సమస్యతో బాధపడుతూ నరకం అనుభవించారు. రెక్కాడితే కానీ తొక్కాడని ఆ కుటుంబంలో ఈమె మరణం విషాదాన్ని నెలకొల్పింది. దీంతో కుటుంబ సభ్యులు కన్నీరు మున్నీరు అవుతున్నారు. దీంతో గ్రామస్తులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. గ్రామంలో చాలా మంది కిడ్నీ సమస్యతో బాధపడుతున్న వారు ఉన్నారని వారు తరచూ ఆసుపత్రికి వెళ్లి డయాలసిస్ చేయించుకుంటున్నారని తెలిపారు. తాడివలస పి. హెచ్.సి మెడికల్ ఆఫీసర్ డాక్టర్ కె నవీన్ కుమార్ గ్రామంపై ప్రత్యేక శ్రద్ధ వహించి తన సిబ్బంది తో పలుమార్లు గ్రామంలో మెడికల్ క్యాంపులు నిర్వహించడం జరిగిందని గ్రామస్తులు తెలిపారు. వైద్య అధికారులు , ప్రజా ప్రతినిధులు ఈ విషయం పై దృష్టి సారించి వివిధ పరీక్షలు జరిపి సమస్యకు గల కారణాన్ని కనిపెట్టి తమను ఈ మహమ్మారి నుండి కాపాడాలని కోరుతున్నారు.



## ఇటీవల కురిసిన భారీ వర్షానికి నష్టపోయిన

# రైతులకు వెంటనే నష్టపరిహారం అందించాలి





: బుట్ట రేణుక

**గోనెగండ్ల ప్రజా జ్యోతి (సెప్టెంబర్ 28):** మండలంలోని గంజిహళ్లి,యనగండ్ల, ఐరన్ బండ గ్రామాలలో ఇటీవల కురిసిన భారీ వర్షాలకు నీటి మునిగిన పంట పొలాలను పరిశీలించి, నష్టపోయిన రైతుల సమస్యలను అడిగి తెలుసుకున్న వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఎమ్మిగనూరు నియోజకవర్గ ఇంచార్జ్ బుట్టా రేణుక, పార్టీ సీనియర్ నాయకులు బుట్టా శివ నీలకంఠ. ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ నియోజకవర్గం లో ఇటీవల కురిసిన భారీ వర్షాలకు పంట పొలాలు నీటిలో మునిగి నష్టపోయిన రైతులకు నష్టపరిహారం అందించాలని, గోనెగండ్ల మండలంలోని గంజిహళ్లి గ్రామంలో నీట మునిగిన పంట పొలాలను, యనగండ్ల, ఐరన్ బండ, గ్రామాలలో గాజులుదిన్నె ప్రాజెక్ట్ బ్యాక్ వాటర్ వచ్చి చుట్టుపక్క గ్రామాలలో పంట పొలాల్లో కి నీరు వచ్చి మునిగిన పంటలను అధికారులు వచ్చి నష్టాన్ని అంచనా వేసి వెంటనే నష్టపరిహారం ఇవ్వాలని, ఉల్లి పంటకు సరైన మద్దతు ధర లేక రైతులు ఇబ్బంది పడుతుంటే, ఇటీవల భారీగా కురిసిన వర్షాలకు పంట నష్టపోయి రైతులు చాలా ఇబ్బందులు పడుతున్నారని వెంటనే రైతులకు నష్టపరహారం అందించి ఆదుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో గోనెగండ్ల మండల అధ్యక్షులు వేముగోడు కృష్ణారెడ్డి, రాష్ట్ర వాణిజ్య విభాగం నాయకులు అల్వాల ప్రమోద్ రెడ్డి, రాష్ట్ర సాంస్కృతి విభాగం నాయకులు కాశీవిశ్వనాథ్ రెడ్డి,జిల్లా యువజన విభాగం కార్యదర్శి ఇమ్రాన్, గోనెగండ్ల మండలం యువజన విభాగం అధ్యక్షులు జహంగీర్ భాష, నియోజవర్గ యువజన విభాగం అధ్యక్షులు నజీర్ అహ్మద్, ఎమ్మిగనూరు మండలం యువజన విభాగం అధ్యక్షులు బసిరెడ్డి,గంజిహళ్లి సర్పంచ్ రాముడు, పుట్టపాశం గంగాధర్,గంజహళ్లి బందే నవాజ్, గంజిహళ్లి నాయకులు మల్లేష్, గంజయ్య, వెంకటేష్, బడేసాబ్,తిక్కయ్య,కోదండ, యనగండ్ల ఐరన్ బండ నాయకులు సర్పంచ్ నరసన్న, పాండురంగడు, రాజశేఖర్ రెడ్డి,వీరారెడ్డి, ఈశ్వర్ రెడ్డి,రాముడు,నాగరాజు, పెద్ద రంగస్వామి, గజేందర్ రెడ్డి, ఉపేంద్ర, తదితరులు పాల్గొన్నారు.

# తోగూరుపేట అభివృద్ధికి చేయూత అందిస్తా

దాచాలమ్మ అమ్మవారిని దర్శించుకున్న

రాజంపేట టిడిపి ఇన్చార్జ్ చమర్తి

**రాజంపేట సెప్టెంబర్ 28 ప్రజా జ్యోతి జిల్లా రిపోర్టర్ రాణా ప్రతాప్** నందలూరు మండలం తోగూరుపేట గ్రామస్తుల మరియు అరుణాచలం ఆహ్వానం మేరకు దాచాలమ్మ అమ్మవారిని రాజంపేట టిడిపి ఇన్చార్జ్ శ్రీ చమర్తి జగన్మోహన్ రాజు గారు దర్శించుకున్నారు. ఈ సందర్భంగా రాజు గారికి గ్రామంలో ఘనస్వాగతం పలికి ఘనంగా సన్మానించడం జరిగినది. దేవాలయం వద్దకు చేరుకొని దాచాలమ్మ అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. అలాగే అమ్మ వారి కృప ఆశీస్సులు గ్రామ ప్రజలకు ఉండాలని ఆయన ప్రార్థించారు. తోగురుపేట గ్రామస్తులు చమర్తి దృష్టికి పలు విషయాలు వీధిలైట్లు, సిమెంట్ రోడ్లు, ఇండ్ల పట్టాలు అడగడంతో ఆయన సానుకూలంగా స్పందించి కూటమి ప్రభుత్వంలో మీ గ్రామ అభివృద్ధికి సహకరిస్తానని ఆయన వారికి హామీ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు, తెలుగుదేశం పార్టీ ముఖ్య నాయకులు కార్యకర్తలు భక్తులు ప్రజలు పాల్గొన్నారు.



## ఆధునిక తెలుగు కవులలో జాషువాది ప్రముఖ స్థానం

**తెలుగు సాహిత్య సామ్రాజ్య పాదుషా జాషువా జయంతి వేడుకలు ఘనంగా జరిపించిన పటాన్ రాజేష్**



**బాపట్ల సెప్టెంబర్ 28 (ప్రజాజ్యోతి జిల్లా ప్రతినిధి)** బాపట్ల పట్టణంలో పద్మభూషణ్, నవయుగ కవి చక్రవర్తి, విశ్వకవి సమ్రాట్ గుర్రం జాషువా 130వ జయంతి వేడుకలు అబ్దుల్ కలాం ఫౌండేషన్ చైర్మన్ పఠాన్ రాజేష్ ఆధ్వర్యంలో ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా మున్సిపల్ ఆఫీస్ వద్ద గల జాషువా విగ్రహానికి పట్టణ ప్రముఖులతో కలిసి పూలమాలలు వేసి నివాళు లు అర్పించారు. అనంతరం మాట్లాడిన పఠాన్ రాజేష్ మాట్లాడుతూ ఆధునిక తెలుగు కవులలో జాషువాకు ప్రత్యేక స్థానం ఉందని పేర్కొన్నారు. సామాజిక ప్రయోజనం కోసం రచనలు చేస్తూ మూఢాచారాలపై తిరగబడిన మహాకవి అని ఆయనను కొనియాడారు. జాషువా తన బాల్యంలోనే వివక్షను ఎదుర్కొన్నా ధైర్యంగా నిలబడి, ప్రజల్లో చైతన్యం నింపే రచనలు చేశారని,గబ్బిలం వంటి ఖండకావ్యాలు ఆనాటి సమాజాన్ని కుదిపేశాయని వివరించారు. రాజు మరణించగానే ఒక తార నేలరాలె, కవియు మరణించగానే ఒక తార గగనమెక్కె అన్న కవితా పంక్తులు ఆయన ఔన్నత్యాన్ని చాటాయని తెలిపారు .తిరుపతి వెంకట కవులలో ఒకరైన చెళ్ళపిళ్ళ వెంకటశాస్త్రి స్వయంగా జాషువా పాదం తాకి తన జన్మ ధన్యమైందని అన్నారంటే, ఆ మహాకవి గొప్పతనం స్పష్టమవుతుందని పఠాన్ రాజేష్ పేర్కొన్నారు.

## అమ్మవారి సేవలో.... తెలుగుదేశం మండల పార్టీ అధ్యక్షులు వేములకొండ వెంకటేశ్వరరావు

**మహాచండి దేవి అలంకారంలో దుర్గమ్మ!**



**జి.కొండూరు:(సెప్టెంబర్ 28,ప్రజా జ్యోతి రిపోర్టర్ బి.నాగేశ్వరరావు):**ఎన్టీఆర్ జిల్లా మైలవరం నియోజవర్గం జి.కొండూరు గ్రామ పరిధిలోని పినపాక గ్రామానికి చెందిన తెలుగుదేశం పార్టీ నాయకులు, తెలుగుదేశం మండల పార్టీ అధ్యక్షులు వేములకొండ వెంకటేశ్వరరావు ఆదివారం జి కొండూరు మండల పరిధిలోని సున్నపాడు గ్రామంలో రామాలయం సెంటర్ నందు శ్రీ దుర్గా భవాని ఉత్సవ కమిటీ వారు కనకదుర్గమ్మ అమ్మవారి విగ్రహం ఏర్పాటు చేసి దేవి శరన్నవరాత్రులు అంగరంగ వైభవంగా ఏర్పాటు చేసిన సందర్భంగా పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా నే తెలుగుదేశం మండల పార్టీ అధ్యక్షులు వేములకొండ వెంకటేశ్వరరావు మాట్లాడుతూ....అమ్మవారి ఆశీస్సులు ప్రజలు అందరిపై ఉండాలని వెంకటేశ్వరరావు ప్రత్యేక పూజలు నిర్వహించారు. దేవతల కార్యసిద్ధి, దుష్టశిక్షణ, విష్ట రక్షణ కొరకు మహాలక్ష్మి , మహాకాళీ, మహా సరస్వతి, త్రిశక్తి రూపిణీగా శ్రీ మహాచండీ ఉద్భవించిందని....చండీ అమ్మవారిలో అనేకమంది దేవతలు కొలువైఉన్నారని... శ్రీ మహా చండీ అమ్మవారిని ప్రార్థిస్తే సర్వదేవతలను ప్రార్థించినట్లే అంటున్నారు పండింతులు. ఈ కార్యక్రమంలో ఉత్సవ కమిటీ సభ్యులు యర్రబోలు నాగేశ్వరరావు, చీళ్ళ రమేష్, యమ ప్రసాద్, ముత్యాల సాంబశివరావు, యర్రబోలు వెంకటేశ్వరరావు, చట్టు నాగరాజు, తిరుమలశెట్టి నారయ్య, యర్రబోలు వెంకట నరసయ్య, పగడాల నాగేశ్వరరావు, ముత్యాల శ్రీనివాసరావు, యర్రబోలు రాంబాబు మరియు తదితరులు పాల్గొన్నారు.

## కార్యకర్తలకు అండగా.. డిజిటల్ బుక్

**వైఎస్ఆర్సిపి మండల అధ్యక్షులు బుగ్గ మురళీకృష్ణ**



**పోలవరం ప్రజా జ్యోతి న్యూస్ సెప్టెంబర్ 28** మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్ మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు పోలవరం మండలం ఏటిగట్టు సెంటర్లో వైఎస్ఆర్సిపి మండల అధ్యక్షులు బుగ్గ మురళీకృష్ణ ఆధ్వర్యంలో వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల కోసం డిజిటల్ బుక్ క్యూఆర్ కోడ్ ను వైఎస్ఆర్సిపి మండల అధ్యక్షులు బుగ్గ మురళీకృష్ణ, పోలవరం ఎంపీపీ సుంకర వెంకటరెడ్డి, జెడ్పిటిసి కలుం హేమ కుమారి లు ఆవిష్కరించారు. అనంతరం వారు మాట్లాడుతూ.. వైయస్ఆర్సీపీ శ్రేణులను ఇబ్బంది పెట్టే వారికి భవిష్యత్తులో ఇబ్బందులు తప్పవని పార్టీ అధినేత మాజీ సీఎం వైఎస్ జగన్మోహన్ రెడ్డి అండగా ఉంటారని మండల నాయకులు భరోసా కల్పించారు. ఈ కార్యక్రమంలో టౌన్ ప్రెసిడెంట్లు, సర్పంచ్లు, ఎంపీటీసీలు, వార్డు మెంబర్లు,కార్యకర్తలు, పాల్గొన్నారు.

## ఈనెల 29న సోమవారం కలెక్టరేట్లో ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పబ్లిక్ గ్రీవెన్స్ రిడ్రెస్సల్ సిస్టం)

**అర్జీలను వెబ్సైట్ నందు నమోదు చేసుకోవచ్చు**

**అర్జీలపై సమాచారం కొరకు మీకోసం కాల్ సెంటర్ నెంబర్ 1100 ను సంప్రదించగలరు**

**జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్**




**రాయచోటి, సెప్టెంబర్ 28 ప్రజాజ్యోతి జిల్లా రిపోర్టర్ రాణా ప్రతాప్** ప్రజల నుంచి వారి సమస్యలను స్వీకరించి, వాటిని పరిష్కరించేందుకు ఈనెల 29న సోమవారం ఉదయం 10.00గం.ల నుండి ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పబ్లిక్ గ్రీవెన్స్ రిడ్రెస్సల్ సిస్టం) కార్యక్రమాన్ని అన్నమయ్య జిల్లా కేంద్రం రాయచోటి తో పాటు గ్రామ, మండల, డివిజన్ స్థాయిలో నిర్వహిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. అర్జీదారులు వారి యొక్క అర్జీలను జిల్లా కలెక్టరేట్ కు వచ్చే అవసరం లేకుండా వెబ్సైట్ నందు నమోదు చేసుకోవచ్చని, వారి యొక్క అర్జీల నమోదు మరియు నమోదైన అర్జీల యొక్క ప్రస్తుత స్థితికి సంబంధించిన సమాచారాన్ని తెలుసుకునేందుకు 1100 నెంబర్ను సంప్రదించగలరని ఆ ప్రకటనలో పేర్కొన్నారు. అర్జీదారులు తమ అర్జీలను సంబంధిత గ్రామ, మండల, డివిజన్లలో అధికారులకు ఇవ్వాలి.

# భగత్ సింగ్ 118 వ జయంతి వేడుకలు

**భారత దేశ చరిత్ర పుటల్లో భగత్సింగ్ పేరు సువర్ణ అక్షరాలతోలిఖింపబడాలి**
**జిల్లా కార్యదర్శి జక్కల వెంకటేష్**




**మదనపల్లె సెప్టెంబర్ 28 ప్రజాజ్యోతి జిల్లా రిపోర్టర్ రాణా ప్రతాప్** షహీద్ భగత్ సింగ్ పంజాబ్ రాష్ట్రంలో లోని బంగా గ్రామం లో కిషన్ సింగ్, విద్యావతి దంపతులకు జన్మించారు. చిన్ననాటి నుంచే విప్లవ భావజాలాన్ని పుణికిపుచ్చుకున్న భగత్ సింగ్ అతి తక్కువ వయసులోనే పోరాట పటిమను ప్రదర్శించి విప్లవవీరుడిగా చరిత్ర లో తమ స్థానాన్ని సుస్థిరం చేసుకున్నాడు. తెల్లదొరలు భారత దేశ ప్రజానీకాన్ని పట్టి పీడిస్తున్న తరుణంలో భగత్ సింగ్ వెలుగునిచ్చే ఒక ఆశాకిరణం లా ప్రజలముందు నిలిచాడు. ఈ దేశ సంపద ఈ దేశ ప్రజలకే చెందాలి హరించి వేయబడుతున్న హక్కులు తిరిగీ ఈ దేశ ప్రజలు అనుభవించాలి విదేశీ పెత్తనం ను యెట్టి పరిస్థితుల్లో సహించేది లేదని , అందుకు తమ ప్రాణాలను సైతం త్యాగం చేయడానికి వెనుక ఆడ బోను అనీ ప్రతిన బూనాడు. అందుకోసం దేశంలోని విద్యార్థులు , యువకులు , కార్మికులు,కర్షకులు ఏకతాటిపైకి రావాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉందని నొక్కివక్కాణించాడు. దయ, జాలి, కనికరం చూపని బ్రిటీష్ కుక్కలని తరిమి కొట్టాలంటే విన్నపాలు, ప్రాధేయ పడడం మానేయాలని, అందుకు దెబ్బకు దెబ్బ అనే సిద్ధాంతమే కరెక్ట్ అని భావించాడు. హింసను హింసతోనే ప్రారదూలాలే గానీ, శాంతితో, అహింసతో అది సాధ్యం కాదని చెప్పాడు. ఇలా అయితే ఇంక ఎన్నేళ్ళు అయినా మనం స్వాతంత్ర్య ఫలాలు అనుభవించలేమని వాదించాడు. అందులో భాగంగానే 1828 లో భారతీయ పార్లమెంట్ శాసన సభ సమావేశాలలో తన ఉద్యమ సహచారులయినటువంటి రాజ్ గురు సుఖ దేవ్ లతో కలిసి బాంబులు వేశాడు. అప్పుడు భారతీయ ఉద్యమకారులలో కొందరు భగత్ సింగ్ నిర్ణయాన్ని తప్పు బట్టారు. హింసాయుత విధానాల వల్ల మనం తీవ్రంగా నష్టపోతామని, ఈ మార్గాన్ని ఎంచుకొనే వాళ్ళతో మనం దూరంగా వుండాలని భావించిన ఫలితంగానే అతివాదులు, మితవాదులు అనే రెండు విభాగాలుగా ఉద్యమ కారులు విడిపోవాల్సి వచ్చింది. ఆ అతివాద విధానం తోనే పార్లమెంట్ పై బాంబు దాడి చేయడం జరిగింది. దీన్నీ అత్యంత నేరంగా పరిగణించిన బ్రిటీష్ సర్కార్ 1931 మార్చి 23 న వురి తీయడం జరిగింది.ఆయన్ను వురి తీస్తే ఉద్యమం ఆగిపోతుందని భావించిన బ్రిటీష్ ప్రభుత్వం కు ఆ తరవాత అర్థమయ్యింది అతని మరణం యువతకు, దేశ ప్రజానీకానికి ఒక ఆదర్శం అయ్యిందని ఇక ప్రజాగ్రహం చవిచూడక తప్పదని భావించిన బ్రిటీష్ ప్రభుత్వం చివరకు తోక ముడచక తప్పలేదు.

# రాష్ట్ర ప్రజలకు,వైఎస్ఆర్సిపి కార్యకర్తలకు. అండదండగా డిజిటల్ బుక్ ఏర్పాటు!

**టీడీపీది రెడ్ బుక్....అయితే వైసీపీది డిజిటల్ బుక్!**
**డిజిటల్ బుక్ ప్రారంభోత్సవంలో పాల్గొన్న మాజీ మంత్రి జోగి రమేష్!**




**జి.కొండూరు:(సెప్టెంబర్ 28,ప్రజా జ్యోతి రిపోర్టర్ బి.నాగేశ్వరరావు):**మైలవరం నియోజవర్గ పరిధిలోని ఇబ్రహీంపట్నం వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయం లో..... ఆదివారం మాజీ మంత్రి జోగి రమేష్. ..."డిజిటల్ బుక్ క్యూ....ఆర్ కోడ్" పోస్టర్ ను రిలీజ్ చేసారు. ఇదే తరుణంలో... వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధినేత మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి డిజిటల్ బుక్ ను ఆవిష్కరించడం కడుశోచనీయం! ఈ సందర్భంగా మాజీ మంత్రి జోగి రమేష్ మాట్లాడుతూ... తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వచ్చాకా.. అరాచక పాలన కొనసాగు తుందన్నారు. గత ఎన్నికల ముందు నారా లోకేష్ తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వస్తే రెడ్ బుక్ ... ద్వారా తెలుగుదేశం పార్టీ నేతలను,కార్యకర్తలపై దాడి చేసే, వైఎస్ఆర్సిపి నేతలను కేసు పెట్టడం జరుగుతుందని, ఆనాడే హెచ్చరించారని... దానిలో భాగంగానే తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వచ్చాకా...కావాలని ఉద్దేశంతోనే నేడు రాష్ట్రంలో వైఎస్ఆర్సిపి నేతలపై అక్రమ కేసులు బనాయిస్తూ... కార్యకర్తలపై దాడులు జరుపుతూ,తెలుగుదేశం పార్టీ నేతలు అరాచక పాలన సాగిస్తుందన్నారు.అలాగే అన్యాయానికి గురవుతున్న ప్రతి కార్యకర్త కి తోడుగా ఉంటమని మిమ్మల్ని అన్యాయానికి గురి చేస్తున్న... తెలుగుదేశం పార్టీ ప్రతి ఒక్కళ్ళని డిజిటల్ బుక్ లో పెడితే జగన్ అన్న ప్రభుత్వం రాగానే వాళ్లని వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని, జోగి రమేష్ తెలిపారు.ఈ సందర్భంగానే మైలవరం నియోజకవర్గం వాలంటరీ విభాగ అధ్యక్షులు టి.యల్.రాజు మాట్లాడుతూ... వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ డిజిటల్ బుక్ ను ఏర్పాటు చేయడం, కార్యకర్తలకు ఎంతో ఉపయోగపడుతుందని, ప్రతి వైఎస్ఆర్సిపి కార్యకర్త ధైర్యంతో...ఉత్సాహంతో... పార్టీ పెరుగుదల కోసం కృషి చేస్తామని టి. యల్.రాజు తెలిపారు. ఈ కార్యక్రమంలో...వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జి.రవి కుమార్, తదితరులు పాల్గొన్నారు.

# అన్యాయాలు,అక్రమాలకు చమ రగీతం పలికే ఆయుధం డిజిటల్ బుక్

**వైఎస్ జగన్ నేతృత్వంలో న్యాయయుద్దానికి శ్రీకారం డిజిటల్ బుక్ ప్రారంభం**
**అరాచక పాలనకు పరాకాష్ట కూటమి పాలన**
**ప్రతి కార్యకర్త మొబైల్ లో డిజిటల్ బుక్ యాప్ ఉండాలి: మాజీ ఎమ్మెల్యే వైవిఆర్**




**గుంతకల్లు సెప్టెంబర్ 28 (ప్రజా జ్యోతి):** అన్యాయాలు, అక్రమాలకు చమరగీతం పలికే ఆయుధంగా వైఎస్ఆర్ సిపి అధినేత వైఎస్ జగన్ తీసుకువచ్చిన డిజిటల్ బుక్ మారుతుందని గుంతకల్లు నియోజకవర్గం మాజీ ఎమ్మెల్యే, వైఎస్ఆర్ సీపీ సమన్వయకర్త వై.వెంకట రామి రెడ్డి పేర్కొన్నారు. ఆదివారం గుంతకల్లు పట్టణంలో వై వెంకట్రామిరెడ్డి క్యాంపు కార్యాలయంలో నిర్వహించిన డిజిటల్ బుక్ పోస్టర్ ఆవిష్కరణలో వైయస్సార్సీపి జిల్లా ఉపాధ్యక్షురాలు వై.నైరుతి రెడ్డి, మున్సిపల్ చైర్ పర్సన్ ఎన్.భవాని, వైఎస్ఆర్సిపి నాయకులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే వై.వెంకట్రాంరెడ్డి మాట్లాడుతూ ప్రతి కార్యకర్త, అభిమాని తన మొబైల్ లో డిజిటల్ బుక్ యాప్ ను డౌన్లోడ్ చేసుకుని ప్రజల్లోకి తీసుకువెళ్లే బాధ్యతను తీసుకోవాలని ఆయన పిలుపునిచ్చారు. ఇది కేవలం ఫిర్యాదుల పుస్తకం కాదు, ప్రజల బాధలను వెలికి తీసి వారికి కల్పించే శక్తివంత మైన మార్గదర్శకం అవుతుంద ని తెలిపారు.ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్సిపి పట్టణ మరియు మండల కన్వీనర్లు కౌన్సిలర్లు, సర్పంచులు,ఎంపిటిసిలు, అనుబంధ సంఘ నాయకులు, వార్డు ఇన్చార్జిలు,రైతు సంఘం నాయకులు, పోలింగ్ బూత్ మెంబర్లు,గ్రామ వార్డు మెంబర్లు,మైనార్టీ నాయకులు పాల్గొన్నారు.

## శాప్ డైరెక్టర్ కొవ్వాసు జగదీశ్వరి ని సన్మానించిన...

**రాజమండ్రి ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్**




**పోలవరం ప్రజా జ్యోతి న్యూస్ సెప్టెంబర్ 28** ఈనెల సెప్టెంబర్ 21 నుండి 28వ తారీకు వరకు రాజమండ్రి లోని ఆల్ ఇండియా సీనియర్ ర్యాంకింగ్ బ్యాడ్మింటన్ టోర్నమెంట్ నిర్వహించడం జరిగినది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిధులుగా రాజమహేంద్రవరం ఎమ్మెల్యే మరియు ఆంధ్రప్రదేశ్ స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్ అనిమినీ రవి నాయుడు మరియు ఆంధ్రప్రదేశ్ స్పోర్ట్స్ అథారిటీ డైరెక్టర్ కొవ్వాసు జగదీశ్వరి పాల్గొన్నారు. ఈ కార్యక్రమము నకు విచ్చేసినందుకుగాను రాజమహేంద్రవరం ఎమ్మెల్యే ఆదిరెడ్డి. శ్రీనివాస్, రాష్ట్ర స్పోర్ట్స్ అథారిటీ డైరెక్టర్ కొవ్వాసు. జగదీశ్వరిని, సన్మానించారు.

## మదనపల్లెలో షటిల్ ఆడిన జిల్లా ఎస్పీ



**మదనపల్లె సెప్టెంబర్ 28 ప్రజాజ్యోతి జిల్లా రిపోర్టర్ రాణా ప్రతాప్** అన్నమయ్య జిల్లాలోని మదనపల్లెలో ఆదివారం ఉదయం జిల్లా ఎస్పి ధీరజ్ కునిబిల్లి స్థానికులతో కలిసి షటిల్ ఆడడం జరిగింది. శనివారం రాత్రి ప్రముఖ పర్యాటక కేంద్రమైన హార్సిలి హిల్స్ కు వచ్చిన ఎస్పీ ఉదయాన్నే మదనపల్లె కు చేరుకున్నారు. స్థానిక బెంగళూరు రోడ్డులోని ఇండియన్ యూనియన్ క్లబ్ లో స్థానికులతో కలిసి కొంతసేపు సరదాగా షటిల్ ఆడడం అందరిని ఆశ్చర్యానికి గురిచేసింది. జిల్లా ఎస్పీకి క్రీడల పట్ల మొక్కువ ఉన్నట్లు తెలుస్తోంది.

## వారపు సంతలో వ్యాపారిపై అమానుష దాడి

**చంపేతామని మాస్ వార్ణింగ్ ఇచ్చారంటూ బాధితుని కుటుంబీకుల ఆరోపణ**
**వారం రోజుల క్రితం తనపై ఇదే వ్యక్తులు దాడి చేశారు. తమకు న్యాయం జరగలేదు**
**మరో మారు దాడి చేసి చంపేస్తా మంటూ మాస్ వార్ణింగ్ ఇచ్చారని బాదితుల ఆరోపణ**



**అన్నమయ్య జిల్లా సెప్టెంబర్ 28 ప్రజాజ్యోతి జిల్లా రిపోర్టర్ రాణా ప్రతాప్** అన్నమయ్య జిల్లా మదనపల్లె వారపు సంత వ్యాపారిపై పొరుగు మండి నిర్వాహకులు మూ గుమ్మడిగా దాడి చేసి తీవ్రంగా గాయ పరిచారు. దుకాణం ఖాళీ చేసి వెళ్ళకపోతే చంపేస్తామని మాస్ వార్నింగ్ ఇచ్చారని బాధితుడు ఆరోపించారు.. ఆదివారం సాయంత్రం మదనపల్లె వారపు సంతలో జరిగిన ఘటనపై వివరాలు.. మదనపల్లెకు చెందిన శివశంకర్ (45) పట్టణంలోని వారపు సంతలో షెడ్డు నిర్మించు కొని కూరగాయల వ్యాపారం నిర్వహిస్తున్నాడు. అది ఓర్వలేక పక్కనే ఉన్న ఓ మండి వ్యాపారి తన అనుచరులతో శివశంకర్ పై మూకుమ్మడిగా దాడి చేయించారు. దాడిలో బాధితుడు తీవ్రంగా గాయపడగా అడ్డుకున్న భార్య పైన కూడా ప్రత్యర్థులు దాడి చేసి కొట్టారు. ఇదిలా ఉండగా రక్తం రాకుండా చెంపేసి రండని గతంలో కూడా దాడి చేసినట్లు బాదితుడు ఆరోపించాడు. దాడి ఘటనపై తమకు ఫిర్యాదు చేస్తే దాడికి పాల్పడ్డ వారిపై చర్యలు తీసుకొంటామని టూ టౌన్ సిఐ రాజారెడ్డి తెలిపారు.


## 1985 86 పూర్వ విద్యార్థుల అపూర్వ కలయిక



**బద్వేల్ సెప్టెంబర్ 28 (ప్రజా జ్యోతి న్యూస్)** బద్వేల్ పట్టణంలో లలిత కళాజీరామ పించం వ్యవస్థాపకులు కళా రత్న డాక్టర్ గొల్లపల్లి జయన్న ఆధ్వర్యంలో 1985 86 పూర్వ విద్యార్థుల సమావేశాన్ని ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా గడి పుల్లంరాజు తెలుగు అధ్యాపకులు మరియు సన్మాన గ్రహీతలుగా డివి శివరామకృష్ణ పబ్లిక్ ప్రాసిక్యూటర్, మరియు బార్ అసోసియేషన్ అధ్యక్షులు. మరియు కాకర్ల చెన్నారెడ్డి లైఫ్ ఇన్సూరెన్స్ కార్పొరేషన్ సేల్స్ డివిజన్ కడప, అలాగే సభాధ్యక్షులు సభ నిర్వహణ స్వరాజ్యభూషణ్ మరాఠా రత్న, డాక్టర్ ఎం కె బి ఎన్ ఆర్ సాగర్, పాల్గొన్నారు. మొదటగా పూజ్య గురువుల ఉపన్యాసంతో విద్యార్థులను ఆనందింపజేశారు. అనంతరం పూర్వ విద్యార్థి అయినటువంటి గొల్లపల్లి జయన్న వారి యొక్క చిన్ననాటి జ్ఞాపకాలను సభాముఖంగా తెలియజేశారు. అనంతరం సన్మాన గ్రహీత ప్రముఖ లాయర్, డివి శివరామకృష్ణ చక్కటి ప్రసంగాన్ని అందించి, నేటి సమాజంలో గురువులకు ఇచ్చే గౌరవాన్ని గురించి తెలియజేశారు. అనంతరం కాకర్ల చెన్నారెడ్డి పాల్గొని విద్యార్థి దశలో తను పొందిన అనుభవాన్ని గురించి తెలిపారు, అనంతరం అందరు కలిసి తెలుగు అధ్యాపక గురువైన శ్రీ గడి పుల్లంరాజును శాలువతోను పూలమాలలతోనూ ఘనంగా సత్కరించారు. అనంతరం సన్మాన గ్రహీత లైన శివరామకృష్ణ మరియు కాకర్ల చెన్నారెడ్డి ని లలిత కళాభిరామ పింఛన్ తరుపున శాలువతోను పూలమాలలతో ఘనంగా సన్మానించారు. అందరు కలిసి ఫ్రెండ్స్ అసోసియేషన్ ప్రెసిడెంట్ ఆధ్వర్యంలో గ్రూప్ ఫోటో తీసుకొని ఈ కార్యక్రమాన్ని జయప్రదం చేశారు. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు మరియు రాష్ట్ర అవార్డు గ్రహీత సామ్రాట్ శ్రీ ఎస్ భజన పుల్లయ్య అల్లుడు ప్రసాదరావు పాల్గొన్నారు.

## సూపర్ జీఎస్టీ మరియు సూపర్ 6 పథకాలు విజయవంతం.


**.. మాజీ ఏఎంసీ చైర్మన్ పారేపల్లి రామారావు**




**పోలవరం ప్రజా జ్యోతి సెప్టెంబర్ 28** సూపర్ జీఎస్టీ మరియు సూపర్ 6 పథకాలు విజయవంతం అవడం పై రాష్ట్ర ముఖ్యమంత్రి నారా. చంద్రబాబునాయుడు రాష్ట్రస్థాయి ముఖ్య నాయకులతో నిర్వహించిన కాన్ఫరెన్స్ కాల్ లో ముఖ్యమంత్రి తో రాష్ట్రంలో ఇద్దరు నాయకులకు అవకాశం ఇవ్వడంతో కొయ్యలగూడెం మండలానికి చెందిన టిడిపి సీనియర్ నాయకులు పోలవరం మాజీ ఏఎంసీ చైర్మన్ పారేపల్లి. రామారావుకి, అవకాశం ఇవ్వడం జరిగింది . ఈ సందర్భంగా పారేపల్లి. రామారావు, ముఖ్యమంత్రి నారా. చంద్రబాబు నాయుడు తో మాట్లాడుతూ రాష్ట్ర ప్రజలు జిఎస్టి మార్పులు మరియు రాష్ట్రంలో సూపర్ సిక్స్ పథకాలు అమలుపై ప్రజలు సంతృప్తిగా ఉన్నారని తెలియజేశారు. వెంటనే ముఖ్యమంత్రి ఆయనని అభినందిస్తూ దీనిపై రాష్ట్ర నాయకులు ప్రజల్లోకి మరింత దగ్గరగా ప్రచారం చేయాలని ముఖ్యమంత్రి నారా. చంద్రబాబు నాయుడు పారెపల్లి. రామారావు కి తెలిపారు.

# స్వీట్ మెమోరీస్ గుర్తుకొస్తున్నాయి






**బద్వేల్ సెప్టెంబర్ 28 (ప్రజా జ్యోతి న్యూస్)** బద్వేల్ నియోజకవర్గం పోరుమామిళ్ల పట్టణం లో స్టార్ ఉన్నత పాఠశాలలో పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం వైభ వంగా జరిగింది.2008-09 సంవత్స రం 10 వ తరగతి విద్యార్థులుమొద టి సారిగా కలుసుకొని తమ స్వీట్ మెమోరీస్ గుర్తుచేసుకుంటూ ఒకరి కి ఒకరు ఆప్యాయంగా పలుకరిం చుకుంటూ పాత జ్ఞాపకాలను నెమ రువేసుకున్నారు.పూర్వ విద్యార్థు లు తమ భార్య పిల్లలతో కలసి వచ్చి చిన్న నాటి జ్ఞాపకాలనుపంచు కున్నారు.అనంతరం ఒక్కొక్కరు తాను ఏవిదంగా చదివినది,ఉపా ద్యాయులు కొట్టిన దెబ్బలు,చదివి న చదువులు, చేసే ఉద్యోగాలను అందరికి చెప్పుకొచ్చారు. ఉన్నత స్థానాల్లో ఉన్నామని,అదంతా ఉపా ద్యాయులు నేర్పిన విద్య,క్రమశిక్షణ మాజీ వితాలకు బాటలు వేశాయన్నారు .ఎక్కడ ఉన్నా ఏ స్థాయిలో ఉన్న కన్న తల్లిదండ్రులను,చదువులు చెప్పిన ఉపాధ్యాయులను మరిచి పోవద్దని స్టార్ ఉన్నత పాఠశాల కరస్పాండెంట్ మహమ్మద్ గౌస్, గౌస్ పీర్,ఉపాధ్యాయులు మస్తాన్, బాలస్వామి, విల్సన్, రవి కిషోర్, ఖాదర్ బాషా,గంగయ్య,ఖాదర్ వల్లి, భాస్కర్ లు సూచించారు. ఆపదలో ఉన్నవారికి సహాయం చేసి అందరికి ఆదర్శంగా నిలవా లని కోరారు.అనంతరం గురువుల ను విద్యార్థులు మెమొంటోలు, శాలువాలతో సత్కరించారు. అనంతరం అందరూ సహబంతి భోజనాలు చేశారు. ఈకార్యక్రమం లో పూర్వపు విద్యార్థులు నాయబ్ రసూల్ ,భరత్, సుభాన్, జాఫర్, ప్రియాంక తదితర విద్యార్థులు పాల్గొన్నారు.

# ఒకేషనల్ చదివే విద్యార్థులకు ఆటోమొబైల్ ట్రైనింగ్ ఈ అవకాశం ప్రతి విద్యార్థి సద్వినియోగం చేసుకోండి.



**గోపవరం సెప్టెంబర్ 28( ప్రజా జ్యోతి న్యూస్)** బద్వేల్ లో ఆదివారం నాడు ప్రభుత్వ జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో పదోవ తరగతి విద్యార్థులకు దసరా సెలవుల్లో భాగంగా వొకేషనల్ ఎడ్యుకేషన్ ఇంటర్నల్ షిప్ కార్యక్రమం నిర్వహిస్తోంది .ట్రైనర్ ఎం. అక్షయ్ కుమార్ మార్గద ర్శకత్వంలో విద్యార్థులు కు హెూండా. సుజుకి. హీరో. షోరూముల అధినేతలు ట్రైనింగ్ రూపంలో వారి గ్యారేజ్ లో అవకాశం ఇచ్చినందుకు లక్ష్మీనరసింహ ఆటోమొబైల్స్ . వెంకటేశ్వర ఆటో డెకార్స్ వంటి షోరూమ్స్ అండ్ గ్యారేజీ వారు ముందుకు వచ్చి విద్యార్థులకు ఈ పది రోజుల ప్రత్యేక శిక్షణ కార్యక్రమం ఏర్పాటు చేయడం చాలా సంతోషం ఈ శిక్షణ కార్యక్రమాన్ని డిస్ట్రిక్ట్ జి సి డి ఓ అండ్ వొకేషనల్ విభాగం అధికారి శ్రీమతి దార్ల రూత్ ఆరోగ్యం మేరీ అన్నారు ఈ ట్రైన్ కి సంబంధించి ప్రతి విభాగం పరిశీలించిన ఆమె శిక్షణ తీసుకోవడానికి వచ్చిన విద్యార్థులను ప్రోత్సహించారు. ఈ సందర్భంగా ట్రైనర్ అక్షయ్ కుమార్‌ను అభినందించారు. అలాగేవిద్యార్థులకు ఇలాంటి ప్రత్యక్ష శిక్షణ ఇవ్వడం వలన వర్క్ ఎక్స్పీరియెన్స్ లభించి, చదువుపై ఆసక్తి మరింత పెరుగుతుంది.అని అన్నారు.ఈకార్యక్రమం విజయవంతం కావడానికి సహకరించిన హెడ్‌మాస్టర్ జి.వి. సుబ్బారెడ్డి, ఉపాధ్యాయులు, గ్యారేజ్ షోరూమ్ యజమానులకు ప్రత్యేక అభినందనలు తెలిపారు.

# మాసాపేటలో కొట్టె వారి ఇంటిలో జరిగిన షిర్డీ సాయిబాబా గారి 190 వ జన్మదిన వేడుకల్లో పాల్గొన్న రాష్ట్ర టీడీపీ కార్యనిర్వాహక కార్యదర్శి సుగవాసి ప్రసాద్ బాబు





**రాయచోటి సెప్టెంబర్ 28 ప్రజాజ్యోతి జిల్లా రిపోర్టర్ రాణా ప్రతాప్** రాయచోటి పట్టణం మాసాపేట లో కొట్టె పవన్ కుమార్ కుటుంబం వారి స్వగృహంలో శ్రీ షిర్డీ సాయిబాబా గారి190వ జన్మదినం సందర్భంగా ఏర్పాటుచేసిన పూజ కార్యక్రమానికి రాష్ట్ర టీడీపీ కార్యనిర్వాహక కార్యదర్శి టీటీడీ పాలకమండలి మాజీ సభ్యులు రాయచోటి నియోజకవర్గం టీడీపీ సీనియర్ నాయకులు శ్రీ సుగవాసి ప్రసాద్ బాబు గారిని ఆహ్వానించి స్వామివారికి ప్రత్యేక పూజలు జరిపించి కేక్ కట్ చేసి భక్తులకు పంచిపెట్టారు, ఈసందర్భంగా ప్రసాద్ బాబు గారిని కొట్టె రాఘవ కుటుంబం ఘుజమాల వేసి శాలువా కప్పి సత్కరించారు

# సమాజ శ్రేయస్సు కోసం ప్రతి ఒక్కరూ పాటుపడాలి

మానవత సంస్థ సేవలు ప్రతి ఒక్కరూ ఆదర్శంగా తీసుకోవాలి
వైవిఎన్ఆర్ విద్యాసంస్థలు అధినేత జయప్రకాష్ రెడ్డి(జేపీ), సంకల్ప హాస్పిటల్ వైద్యులు ప్రశేన్ రెడ్డి



**రాయచోటి సెప్టెంబర్ 28 ప్రజాజ్యోతి జిల్లా రిపోర్టర్ రాణా ప్రతాప్** సమాజ శ్రేయస్సు కోసం ప్రతి ఒక్కరు పాటుపడాలని, మానవత సంస్థ సేవలను ప్రతి ఒక్కరు ఆదర్శంగా తీసుకోవాలని కోరారు వైవిఎన్ఆర్ విద్యాసంస్థల అధినేత జయప్రకాష్ రెడ్డి, సంకల్ప హాస్పిటల్ వైద్యులు ప్రశేన్ రెడ్డి. రాయచోటి పట్టణం ప్రతిభ జూనియర్ కళాశాల నందు మానవతా సంస్థ నెలవారి సమావేశమును చైర్మన్ అరమటి శివగంగ రెడ్డి, అధ్యక్షులు అంకం జయచంద్ర రెడ్డి, ఆత్మీయ సహకార కమిటీ చైర్మన్ వెంకటరామిరెడ్డి, ఉమ్మడి జిల్లా అధ్యక్షులు బ్రహ్మానందరెడ్డి ల ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి వైవిఎన్ఆర్ విద్యాసంస్థల అధినేత జయప్రకాష్ రెడ్డి, సంకల్ప హాస్పిటల్ వైద్యులు ప్రశేన్ రెడ్డి లు హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మానవత సంస్థ మంచి దృక్పథంతో కుల మతాలకతీతంగా సేవల అందిస్తుండడం అభినందనీయమన్నారు. విద్యార్థులను ప్రోత్సహించడం వాళ్లలో నైతిక విలువలను పెంపొందించడం చాలా శుభ పరిణామం అన్నారు.అంతేకాకుండా అనారోగ్యంతో ఇబ్బందులు పడుతున్నా వారిని సుదూర ప్రాంతాలకు తీసుకువెళ్లేందుకు ఉచితంగా అంబులెన్స్ సేవలు అందిస్తున్నందుకు వారికి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. అంతేకాకుండా పచ్చదనం పెంపొందేలా మొక్కలు నాటి వాటిని సంరక్షిస్తున్న మానవత కుటుంబ సభ్యులకు ప్రతేక అభినందనలు తెలియజేశారు. కేవలం ఒక సేవకే పరిమితం కాకుండా అనేక సేవా కార్యక్రమాలు అందిస్తూ నియోజకవర్గ వ్యాప్తంగా ప్రజల ఆదరాభిమానాలు పొందుతున్న సంస్థ మానవతా సంస్థేనని కొనియాడారు. భవిష్యత్తులో మానవతా సంస్థ ద్వారా పలు సేవా కార్యక్రమాలు కొనసాగించడానికి తమ వంతు సహాయ సహకారాలు అందిస్తామని ఈ సందర్భంగా వారు తెలియజేశారు.అనంతరం అతిథులుగా హాజరైన వారిని దుస్సాలవాతో సన్మానించి పూలమాలతో సత్కరించి మెమొంటోలను అందజేశారు.ఈ కార్యక్రమంలో గౌరవ సలహాదారులు వెంకటరమణ, సెక్రటరీ సన్నీ నాయక్, మాజీ అధ్యక్షులు గాండ్లపెంట ఖాదర భాష, మాజీ సెక్రెటరీ వెంకటరమణ నాయుడు, సుదర్శన్ రెడ్డి, శివారెడ్డి, గంగాధర్ నాయుడు, భోజనపు శివరామకృష్ణ, తదితర మానవత కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## దొంగతనాల నివారణలో రాయచోటి పోలీసుల క్రియాశీలక ముందస్తు చర్యలు




**రాయచోటి సెప్టెంబర్ 28 ప్రజాజ్యోతి జిల్లా రిపోర్టర్ రాణా ప్రతాప్** రాజశ్రీ అన్నమయ్య జిల్లా ఎస్పీ గారి సూచనల మేరకు రాయచోటి పట్టణంలో దొంగతనాలు నివారణలో భాగంగా రాత్రిపూట అనవసరంగా రోడ్లపై తిరిగే అనుమానితులను మరియు లాడ్జిలలో అనుమానిత వ్యక్తులను సాంకేతికతను ఉపయోగించి పరికరం ద్వారా వారి యొక్క వేలిముద్రలను తీసుకొని తనిఖీ చేయడం జరిగినది. పదేపదే అనవసరంగా రాత్రిపూట పట్టణంలో సంచరించే వ్యక్తులను అనుమానితులుగా విచారించే అవకాశం ఉన్నందున అటువంటి వ్యక్తులు రాత్రిపూట 10 గంటల తర్వాత అనవసరంగా తిరగవద్దని సూచన. అదేవిధంగా ఇంటి యజమానులు నిద్రించు సమయంలో ఇంటి గేట్లు మరియు తలుపులు తాళం వేయకుండా వదిలిపెట్టడం వంటి నిర్లక్ష్యం చేయకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని మరియు ఇంటి పరిసరాలను కవర్ చేసే విధంగా సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని ఎవరైనా అనుమానిత వ్యక్తులు మీ ప్రాంతంలో సంచరిస్తున్నట్లు మీరు గమనిస్తే వెంటనే డయల్ 100 కి కాల్ చేయడం ద్వారా పోలీసులకు సమాచారం ఇవ్వగలరని కోరుచున్నాము.మోటార్ సైకిల్ ను పార్కింగ్ చేసినప్పుడు తప్పనిసరిగా ముందు చక్రానికి లాక్ వేసుకునే విధంగా ఏర్పాటు చేసుకోగలరని కోరుచున్నాము.

## మానవతా ఆత్మీయ కలయిక



**రాయచోటి సెప్టెంబర్ 28 ప్రజాజ్యోతి జిల్లా రిపోర్టర్ రాణా ప్రతాప్** రాయచోటి మానవతా స్వచ్ఛంద సేవా సంస్థ ఆత్మీయ కలయికలో భాగంగా మానవత కుటుంబ సభ్యులైన కోపూరి వెంకటరమణ నాయుడు గారి శ్రీమతి మల్లమ్మ గారిని కలసి వారి ఆరోగ్య యోగక్షేమాలు తెలుసుకోవడమైనది మరియు మానవత సభ్యులైన గుండ్లపల్లి వెంకటేష్ గారి శ్రీమతి పార్వతి గారి ఆరోగ్య యోగక్షేమాలు తెలుసుకోవడమైనది ఈ కార్యక్రమంలో ఆత్మీయ సహకార కమిటీ చైర్మన్ చింతంరెడ్డి వెంకట్రామిరెడ్డి జిల్లా అధ్యక్షుడు యర్రపురెడ్డి బ్రహ్మానందరెడ్డి చైర్మన్ అరమాటి శివగంగిరెడ్డి అధ్యక్షుడు అంకం జయచంద్ర రెడ్డి జిల్లా సెక్రెటరీ వెంకటరమణ నాయుడు డైరెక్టర్ బి వెంకటరమణ మాజీ అధ్యక్షుడు ఖాదర్ బాషా మాజీ సెక్రటరీ సుదర్శన్ రెడ్డి డైరెక్టర్ భోజనం శివరామకృష్ణ బిఏ నాగయ్య మరియు మానత కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## జింక హరిజనవాడ లో శ్రీ వాణి ట్రస్ట్ సహకారంతో నిర్మించిన శ్రీ కోదండ రామాలయం

ప్రతిష్ట కార్యక్రమంలో రాజంపేట శాసనసభ్యులు శ్రీ ఆకేపాటి అమరనాథ్ రెడ్డి





**సుండుపల్లె సెప్టెంబర్ 28 ప్రజాజ్యోతి జిల్లా రిపోర్టర్ రాణా ప్రతాప్** సుండుపల్లె మండలం సానిపాయ గ్రామం జింకా హరిజన వాడ నందు శ్రీ వాణి ట్రస్ట్ సహకారంతో నిర్మించిన శ్రీ కోదండ రామాలయం ప్రతిష్ట కార్యక్రమంలో అన్నమయ్య జిల్లా అధ్యక్షులు రాజంపేట శాసనసభ్యులు శ్రీ ఆకేపాటి అమరనాథ్ రెడ్డి గారు పాల్గొని సీతారామస్వాముల వారిని దర్శించుకొని ప్రజలందరూ సుఖసంతోషాలతో వర్ధిల్లాలని కోరుకున్నారు.ఈ కార్యక్రమంలో వీరబల్లి మండల మాజీ ఎంపీపీ గాలివీటి. విజయభాస్కర్ రెడ్డి గారు,పంచాయతీ రాజ్ విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గాలివీటి. వీరనాగిరెడ్డి గారు,సుండుపల్లి జడ్పీటీసీ ఇస్మాయిల్,వీరబల్లి మండల ప్రధాన కార్యదర్శి సీతారామరాజు,వీరబల్లి మండల కార్యదర్శి బివి రమణ,దేవాలయ స్థల దాత రామచంద్ర నాయుడు,బూత్ కమిటీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రహిమాన్ ఖాన్,సర్పంచులు తాటిగుట్ల.నాగిరెడ్డి, రమా జయచంద్ర,రైతు విభాగం అధ్యక్షులు కసిరెడ్డి. శ్రీరాములు రెడ్డి, అన్నమయ్య జిల్లా సోషల్ మీడియా ప్రెసిడెంట్ నరేష్ స్వామి,రాజంపేట నియోజకవర్గ ఐటీ వింగ్ ప్రెసిడెంట్ ఎంపీటీసీ పురుషోత్తం రెడ్డి,సోషల్ మీడియా రెడ్డెయ్య నాయుడు,అన్నమయ్య జిల్లా ఎస్టి సెల్ అధ్యక్షులు చంద్రా నాయక్,పైడి ఆంజనేయులు, వెంకటయ్య,బుట్టి మాని తిమ్మయ్య,సుధాకర్ నాయుడు,యువ నాయకులు మహేష్ యాదవ్, గుగ్గిళ్ల మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

# సోమల గోపీని పరామర్శించిన జనసేన నేత రామ శ్రీనివాస్



**సుండుపల్లి సెప్టెంబర్ 28 (ప్రజాజ్యోతి జిల్లా రిపోర్టర్ రాణా ప్రతాప్)** అన్నమయ్య జిల్లా టి.సుండుపల్లి మండల పరిధిలో మడితాడు గ్రామపంచాయతీ పరిధిలోని గుట్టకింద రాచపల్లిలో సోమల గోపి ఇటీవల అనారోగ్యంతో టి.సుండుపల్లి మరియు రాయచోటి లో ప్రవేట్ ఆసుపత్రిలలో వైద్య చికిత్స కోసం వైద్యాధికారులను సంప్రదించగా వైద్యశాలలో నాసిరకం మందులు ఇవ్వడంతో అవి వాడటం వల్ల రక్తనాళాలు కలుషితమవ్వడంతో ఆరోగ్యం క్షీణించి ప్రాణాపాయ పరిస్థితులలో హుటాహుటిన తిరుపతి ప్రముఖ ఆసుపత్రిలో చేరి ఉన్నత వైద్యాధికారులచే మెరుగైన చికిత్స మరియు నాణ్యమైన వైద్యం అందించడంతో ఆయన ఆరోగ్యం నిలకడగా కుదుటపడడంతో ఆసుపత్రి నుండి డిశ్చార్జ్ అవ్విన అనంతరం తన స్వగృహంలో విశ్రాంతి తీసుకుంటున్న సందర్భంగా రాజంపేట అసెంబ్లీ మరియు పార్లమెంట్ నియోజకవర్గం జనసేన పార్టీ నాయకులు రామ శ్రీనివాస్ స్థానిక జనసేన శ్రేణులు మరియు మిత్రబృందంతో వెళ్ళి పరామర్శించి మనోధైర్యం కల్పించారు. ఈ సందర్భంగా రామ శ్రీనివాస్ మాట్లాడుతూ ఇటువంటి దుస్థితి మరెవ్వరికి పునరావృతం కాకుండా ఉన్నత స్థాయి ప్రభుత్వ అధికారులు దృష్టి సారించి వెంటనే తగు చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. అదేవిధంగా ఎన్డీయే కూటమి ప్రభుత్వం తరపున అన్ని రకాలుగా అండగా ఉంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి కడపజిల్లా జనసేన మాజీ సోషల్ జస్టిస్ సభ్యులు షేక్ సలీమ్ తదితర జనసైనికులు పాల్గొన్నారు.

# ప్రత్తిపాడు ఎమ్మెల్యే సత్యప్రభ నుండి రెడ్డి అనంతకుమారి, సుబ్రహ్మణ్యంకు శుభాకాంక్షలు




**అన్నవరం ప్రజా జ్యోతి రిపోర్టర్ బి ఎస్ వి ప్రసాద్** కాకినాడ జిల్లా, ప్రత్తిపాడు నియోజకవర్గం బీసీ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ రెడ్డి అనంతకుమారి, టిడిపి పోలిట్ బ్యూరో సభ్యులు రెడ్డి సుబ్రహ్మణ్యంను మర్యాదపూర్వకంగా కలిసిన ఎమ్మెల్యే వరుపుల సత్యప్రభ రాజా,ఆంధ్రప్రదేశ్ బీసీ కోఆపరేటివ్ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్‌గా ఇటీవల బాధ్యతలు స్వీకరించిన శ్రీమతి రెడ్డి అనంతకుమారి మరియు రాష్ట్ర తెలుగు దేశం పార్టీ పోలిట్ బ్యూరో సభ్యులు శ్రీ రెడ్డి సుబ్రహ్మణ్యం గార్లను, కొత్తపేటలోని వారి స్వగృహంలో ప్రత్తిపాడు నియోజకవర్గ శాసన సభ్యురాలు శ్రీమతి వరుపుల సత్యప్రభ రాజా గారు ఆదివారం మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సత్యప్రభ రాజా, అనంతకుమారి గారిని సాంప్రదాయబద్ధంగా సత్కరించి, ప్రజా సేవా రంగంలో కొత్త పదవిని ఒక అవకాశంగా తీసుకొని వెనుకబడిన వర్గాల అభివృద్ధి కోసం మరింత కృషి చేస్తారనే నమ్మకం ఉందన్నారు. అలాగే పార్టీ కార్యక్రమాలలో ఎల్లప్పుడూ చురుకైన పాత్ర పోషిస్తూ, ప్రజలకు అండగా నిలుస్తున్న రెడ్డి సుబ్రహ్మణ్యం సేవలను ప్రశంసించారు. భార్యాభర్తలిద్దరూ ఒకే తాటిపై నడుస్తూ పార్టీ బలోపేతం, ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్న తీరు అందరికీ ఆదర్శప్రాయమని సత్యప్రభ పేర్కొన్నారు

# రద్దయిన ఇంటి నంబర్ తో రిజిస్ట్రేషనెలా?!

**మంచిర్యాల :** చెన్నూర్ పట్టణంలోని భూమిపై కన్నేసిన ఓ కాంగ్రెస్ లీడర్ అక్రమాలకు తెరలేపాడు. ఫేక్ ఇంటి నంబర్‌తో ఆ స్థలాన్ని రిజిస్ట్రేషన్ చేయించి కాజేయాలని చూడగా, బాధితుడు కలెక్టర్‌ను ఆశ్రయించడంతో అసలు బాగోతం బయటపడింది. ఈ విషయ మై విచారణ చేపట్టిన అధికారులు అసలు అక్కడ ఇల్లే లేదని, అక్రమంగా ఇంటి నంబర్ పొందారని నిర్ధారించి, ఆపై ఆన్‌లైన్ నుంచి ఆ ఇంటి నంబర్‌ను తొలగించారు. ఇంత వరకు బాగానే ఉన్నా సదరు 'హస్తం' నేత క్యాన్సల్ చేసిన అదే ఇంటి నంబర్‌తో మరో డాక్యుమెంట్ చేయించగా, ఇక ఏం చేయాలో తోచక బాధితుడు న్యాయం కోసం ప్రాధేయపడుతున్నాడు.



**ఇంటి నంబర్ తొలగించినా..**

మంచిర్యాల సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో జరుగుతున్న అక్రమాలపై గతవారం 'నమస్తే తెలంగాణ' లో 'రూ.40 వేలిస్తే.. ఏ ప్లాటైనా రిజిస్ట్రేషన్' శీర్షికన కథనం ప్రచురితమైంది. ఆ వార్త చూసిన చెన్నూర్‌కు చెందిన ఓ బాధితుడు తనకు న్యాయం జరుగుతుందన్న ఉద్దేశంతో 'నమస్తే తెలంగాణ'ను ఆశ్రయించా డు. ఇటీవల సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో జరిగిన పొరపాటు గురించి వివరించాడు. కలెక్టర్ ఆదేశాలతో రద్దు చేయబడి, ఆన్‌లైన్ నుంచి తొలగించబడిన ఇం టి నంబర్‌ను ఆధారంగా చేసుకొని సబ్ రిజిస్ట్రార్ డా క్యుమెంట్ చేయడంతో ఇబ్బందులు పడుతున్నానని.. తనకు న్యాయం చేయాల్సిన అధికారులే.. అక్రమార్కులు, అధికార పార్టీ నాయకులతో కలిసి తనను మానసిక క్షోభకు గురిచేస్తున్నారంటూ ఆవేదన వ్యక్తం చేస్తున్నాడు. ఇంటి నంబర్‌తో డాక్యుమెంట్ చేసేటప్పుడే ఆ ఇంటి నంబర్ ఆన్‌లైన్‌లో ఉందా.. లేదా.. అసలు అక్కడ ఇల్లు ఉందా.. దానికి సంబంధించిన ఫొటోలు ఏమైనా ఉన్నాయా.. అని చెక్ చేయకుండా సబ్‌రిజిస్ట్రార్ హద్దుల సవరణ చేస్తూ డాక్యుమెంట్ చే యడంతో అక్రమార్కులు రెచ్చిపోతున్నారంటున్నా డు. అసలు ఏం జరిగిందో ఆయన కథనం ప్రకారం..

**కన్నేసిన కాంగ్రెస్ లీడర్..**

చెన్నూర్ అంబేద్కర్ కాలనీలో సర్వే నంబర్ 992/ఏ/1బీ1/2 లో బాసింగాల సాయి జయంత్, తండ్రి భద్రయ్య(బాధితుడు) 435.55 చదరపు గజాల భూమిని బొడ్ల శ్రీరాములు అనే వ్యక్తి వద్ద కొనుగోలు చేశాడు. కాగా, ఈ భూమిపై కన్నేసిన ఓ కాంగ్రెస్ పార్టీ లీడర్.. బొడ్ల సత్యనారాయణ అనే వ్యక్తిని రంగంలోకి దింపాడు. ఎలాంటి డాక్యుమెంట్లు లేనప్పటికీ.. ఈ భూమిలో ఇల్లు ఉన్నట్లు చెన్నూర్ మున్సిపాలిటీ నుంచి ఓ ఫేక్ ఇంటి నంబర్ తెచ్చుకొని దాని ఆధారంగా బొడ్ల సత్యనారాయణ పేరుమీదకు భూమిని రిజిస్ట్రేషన్ చేయించు కున్నాడు. అనంతరం దాని ఆధారంగా సదరు వ్యక్తి నుంచి తనకు ఆ భూమిని విక్రయిస్తున్నట్లు ఆ కాంగ్రెస్ లీడర్ మరో డాక్యుమెంట్ తయారు చేశాడు. ఆపై నేరుగా రంగంలోకి దిగి ఈ భూమి తనదేనంటూ.. ఇక్కడికి నుంచి వెళ్లిపోవాలంటూ హుకుం జారీ చేశాడు. దీంతో ఏం జరిగిందా అని బాధితుడు ఆరా తీశాడు. లేని ఇల్లును ఉన్నట్లుగా చూపించి, ఇంటి నంబర్‌తో రిజిస్ట్రేషన్ చేసుకున్నట్లు నిర్ధారించుకొని మున్సిపాలిటీలో దరఖాస్తు చేశారు. బొడ్ల సత్యనారాయణకు జారీ చేసిన ఇంటి నంబర్ 7-15/1ఏ ఎక్కడ ఉందో చూపించాలని, ఆ ఇల్లు ఉన్న స్థలానికి సంబంధించి యాజమాని సమర్పించిన భూమి హక్కు పత్రాలు కావాలని మున్సిపాలిటీకి బాధితుడు దరఖాస్తు చేసుకున్నాడు. అక్కడ ఎలాంటి పేపర్లు లేవని, తప్పుదోవ పట్టించి ఫేక్ ఇంటి నంబర్ తీసుకున్నారని మున్సిపాలిటీవారు చెప్పడంతో వెంటనే పోలీసులను ఆశ్రయించాడు. దీంతో పోలీసులు సత్యనారాయణను పిలిపించి మీ దగ్గర ఏ పేపర్లు ఉన్నాయో తీసుకురమ్మని అడిగారు. దానికి సదరు వ్యక్తి.. తప్పు జరిగింది.. ఓ కాంగ్రెస్ లీడర్ రూ.80 వేలిస్తే ఇంటి నంబర్ తీసుకొని, దానితో రిజిస్ట్రేషన్ చేసుకున్నాను. నాకు అక్కడ ఎలాంటి భూమి లేదంటూ నిజం ఒప్పుకున్నాడు. ఈ వీడియో రికార్డు సైతం పోలీసుల దగ్గర ఉంది. దీంతో పోలీసుల సూచన మేరకు సత్యనారాయణ మున్సిపాలిటీకి పోయి నాకు ఇల్లు లేదు, ఏం లేదు ఇంటి నంబర్ క్యాన్సల్ చేయమని స్వయంగా మున్సిపల్ కమిషనర్‌కు దరఖాస్తు పెట్టుకున్నాడు.

**కలెక్టర్ ఆదేశాలతో కదిలిన అధికారులు.. చేతులు ఎత్తేసిన సబ్ రిజిస్ట్రార్..**

అధికార పార్టీ నాయకుడి ఒత్తిడితోనో.. మరే కారణంతోనో తెలియదు కానీ మున్సిపాల్ అధికారులు పట్టించుకోకపోవడంతో బాధితుడు నేరుగా కలెక్టర్ కు మార్ దీపక్‌ను కలిసి ఫిర్యాదు చేశాడు. వెంటనే స్పం దించిన కలెక్టర్ ఎంక్వైరీ చేసి, చర్యలు తీసుకోవాలం టూ మున్సిపల్ కమిషనర్‌ను ఆదేశించారు. ఈ మే రకు ఈ ఏడాది మార్చిలో మున్సిపల్ అధికారులు స్వ యంగా వెళ్లి ఎంక్వైరీ చేశారు. అక్కడ ఎలాంటి ఇల్లు లేదని, అక్రమంగా ఇంటి నంబర్ పొందారని గుర్తించి ఇంటి నంబర్‌ను రద్దు చేయడంతో పాటు ఆన్‌లైన్ నుంచి తొలగించారు. ఇక్కడి వరకు బాగానే ఉన్నా.. మార్చిలో మున్సిపల్ అధికారులు క్యాన్సల్ చేసిన అదే ఇంటి నంబర్‌తో బొడ్ల సత్యనారాయణ హద్దులు మారుస్తూ .. మేలో మరోసారి సదరు కాంగ్రెస్ నాయకుడికి మరో డాక్యుమెంట్ చేయించారు. దీంతో కథ మళ్లీ మొదటికి వచ్చింది. విషయం తెలుసుకున్న బా ధితుడు భద్రయ్య సబ్ రిజిస్ట్రార్ దగ్గరకు వచ్చాడు. క్యాన్సలైన ఇంటి నంబర్‌తో డాక్యుమెంట్ ఎలా చేశారని ప్రశ్నించాడు. ఈ విషయం తమకు తెలియదని సబ్‌రిజిస్ట్రార్ చెప్పడంతో ఇంటి నంబర్ మార్చిలో ర ద్దు అయ్యింది. దాని ఆధారంగా మీరు మేలో చేసిన రిజిస్ట్రేషన్ చెల్లదు. కలెక్టర్ ఆదేశాలతో సమస్య పరిష్కారమైతే.. ఆ విషయాన్ని మీ దగ్గర దాచి.. తప్పుదోవ పట్టించిన సత్యనారాయణ, సదరు కాంగ్రెస్ నా యకుడిపై చర్యలు తీసుకోండి. ఆ డాక్యుమెంట్‌ను ర ద్దు చేయండి.. అంటూ సబ్ రిజిస్ట్రార్‌ను బాధితుడు కోరాడు. దీనికి సబ్ రిజిస్ట్రార్ డాక్యుమెంట్‌ను క్యా న్సల్ చేసే అధికారం తనకు లేదని, ఏమైనా ఉంటే కో ర్టు నుంచి తెచ్చుకోవాలంటూ చేతులు ఎత్తేశారంటూ బాధితుడు వాపోతున్నాడు. ఎవరు చేసిన తప్పుకు.. ఎవరు కోర్టుకెళ్లాలి. కలెక్టర్ డైరెక్షన్ ఇచ్చినా అధికారులు ఇలా వ్యవహరించడం ఏమిటని.. ఇంకా ఎన్ని రోజులు కొట్లాడాలంటూ బాధితుడు వాపోతున్నాడు.

**పట్టించుకోని పోలీసులు..**

ఈ వ్యవహారం ముందు నుంచి పోలీసులకు తెలు సు. ఈ మేరకు బొడ్ల సత్యనారాయణపై ఎఫ్ఐఆర్ సై తం చేశారు. కానీ, అక్రమార్కుల నుంచి బాధితుడి భూమికి రక్షణ కల్పించడంతో మాత్రం జాప్యం చేస్తున్నారు. తనకు ఇక్కడ ఎలాంటి భూమి లేదని గతం లో పోలీసుల ముందే సత్యనారాయణ నిజం ఒప్పుకున్నాడు. స్వయంగా ఆయనే వెళ్లి మున్సిపాలిటీలో ఈ మేరకు దరఖాస్తు కూడా ఇచ్చాడు. కానీ, ప్రస్తు తం చేసుకున్న హద్దుల సవరణ డాక్యుమెంట్ ఆధారంగా మరోసారి భూమిలోకి వచ్చారంటూ బాధితు డు వాపోతున్నాడు. పదుల మందిని వెంటబెట్టుకొని వచ్చి భూమిని ఆక్రమించే ప్రయత్నాలు చేస్తున్నారం టూ ఆరోపిసు న్నాడు. ఈ విషయం తెలిసీ కూడా పో లీసులు పట్టించుకో వడం లేదంటున్నాడు. తన భూ మిపై కన్నేసిన కాంగ్రెస్ నాయకుడు మంత్రి వివేక్‌తో సన్నిహితంగా తిరుగుతూ అధికారులను గుప్పిట్లో పెట్టుకున్నాడని ఆరోపిస్తున్నారు. మంత్రి వివేక్ ఇలాంటి వారిని పక్కనపెట్టుకొని, నాలాంటి మ ధ్య తరగతి వ్యక్తులను ఇబ్బందులు గురి చే స్తుంటే ఏం చేయాలో అర్థం కావడం లేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నాడు. ఇప్పటికైనా మంత్రి వివేక్, కలెక్టర్ జోక్యం చేసుకొని తప్పుడు రిజిస్ట్రేషన్‌కు కారకులపై చర్యలు తీసుకోవడంతో పాటు, తన భూమిని తనకు అప్పగించాలంటూ బాధితుడు

## శాకాంబరిదేవి అలంకారంలో దర్శనమిచ్చిన చౌడేశ్వరి దేవి



**మదనపల్లి, సెప్టెంబర్ 28 (ప్రజా జ్యోతి జిల్లా రిపోర్టర్ రాణా ప్రతాప్)** నీరుగట్టు వారిపల్లెలో వెలసిన శ్రీ చౌడేశ్వరి దేవి ఆలయంలో దసరా (శరన్నవరాత్రి) ఉత్సవాలు కన్నుల పండుగలా జరుగు తున్నాయి. ఇందులో భాగంగా ఆరవ రోజైన ఆదివారం శ్రీ చౌడేశ్వరి అమ్మవారు శాకాంబరిదేవి అలంకారంలో భక్తులకు దర్శనమిచ్చారు. ఆలయ అర్చకులు సతీష్ శర్మ ఆధ్వర్యంలో పంచామృతా భిషేకము, తీర్థప్రసాద వినియోగము, అమ్మవారికి ప్రత్యేక అలంకరణ, మహా మంగళహారతిని అత్యంత భక్తిశ్రద్దల నడుమ నిర్వహిం చడం జరిగింది. ఈ సందర్భంగా ఆలయ కమిటీ అధ్యక్షులు పురాణం చంద్రశేఖర్,కమిటీ గౌరవ అధ్యక్షులు మోడెం వెంకటరమణ,గౌరవ ఉపాధ్యక్షులతోపాటు కోశాధికారి రామిశెట్టి రత్నమయ్య, కార్యదర్శి పవన్ కుమార్ మరియు పాలకవర్గ సభ్యులు మాట్లాడుతూ ఈ ఏడాది అమ్మవారి శరన్నవరాత్రి వేడుకలు అంగరంగ వైభవంగా జరుగుతున్నాయన్నారు. విద్యుత్ దీపాలు,అనేక రకాల పుష్పాలతో ఆలయాన్ని శోభాయమానంగా అలంకరించడం జరిగిందన్నారు. శ్రీ చౌడేశ్వరి దేవి ఆశీస్సులతో ప్రజలంతా ఆయురారోగ్యాలు,అష్టైశ్వర్యాలు పొందాలని ఆకాంక్షించారు. అదేవిధంగా భక్తులు నవరాత్రి ఉత్సవాలకు పెద్దఎత్తున తరలివచ్చి తీర్థ ప్రసాదాలు స్వీకరించి అమ్మవారి కృపాకటాక్షాలకు పాత్రులు కావాలన్నారు.

## శ్రీశైలం దేవస్థానం చైర్మన్ పోతుకుంట రమేష్ నాయుడు ను మర్యాదపూర్వకంగా కలిసిన జనసేన టిడిపి నాయకులు



**రాజంపేట సెప్టెంబర్ 28 ప్రజాజ్యోతి జిల్లా రిపోర్టర్ రాణా ప్రతాప్** శ్రీశైలం భ్రమరాంబిక మల్లికార్జున స్వామి దేవస్థానం బోర్డు చైర్మన్ గా ఇటీవల నియమితులైన ఆత్మీయులు సోదర సమానులు శ్రీ పోతుగుంట రమేష్ నాయుడు గారిని అదివారం వారి స్వగృహంలో మర్యాదపూర్వకంగా కలిసి శాలువ కప్పి పుష్పగుచ్ఛం అందజేసిన జనసేన నాయకులు కొట్టే శ్రీహరి, టిడిపి సీనియర్ నాయకులు ఉప్పుశెట్టి రెడ్డేయ్య. ఈ కార్యక్రమంలో బిజెపి సీనియర్ నాయకులు హిమగిరి నాథ్ పాల్గొన్నారు.

## శరభవరం గ్రామంలో విజయదశమి నవరాత్రి బోనాలలో పాల్గొన్న మురళిరాజు



**అన్నవరం ప్రజా జ్యోతి రిపోర్టర్ బివిస్వి ప్రసాద్** కాకినాడ జిల్లా ప్రత్తిపాడు మండలం శరభవరం గ్రామంలో విజయదశమి శరన్నవరాత్రుల సందర్భంగా భవాని భక్తుల ఆధ్వర్యంలో నిర్వహించిన బోనాల పండుగలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, నరసాపురం పార్లమెంటరీ పరిశీలకులు, ఎంఎంఆర్ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ శ్రీ ముదునూరి మురళీకృష్ణం రాజు గారు ఆదివారం ప్రత్యేకంగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా దుర్గమ్మ అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించిన మురళిరాజు, అమ్మవారి గుడికి రూ.5,000 విరాళం అందజేశారు. గ్రామ ప్రజలతో కలసి పండగ సంబరాలను పంచుకుని, బోనాలు సంప్రదాయ పద్ధతిలో జరుగుతున్న తీరు ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో వైసీపీ సీనియర్ నాయకులు రంగనాథం అబ్బాయి, శరభవరం ఎంపీటీసీ అమరాది కాశీ, రాందేవ్ తమ్మారావు, రాందేవ్ రాంబాబు, పడవాడా అమ్మిరాజు, అమరాది రాజా, బొల్లు నాగేశ్వరరావు, జువ్వల దొరబాబు, పోకనాటి వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీలోకి భారీ చేరికలు

**కుత్బుల్లాపూర్ :** తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి వర్యులు రేవంత్ రెడ్డి చేస్తున్న అభివృద్ధి మరియు సంక్షేమ పథకాలకు ఆకర్షితులై దుండిగల్ మున్సిపాలిటీ బౌరంపేట్ (జన్నారం) బి ఆర్ ఎస్ 19 వార్డ్ ప్రెసిడెంట్ సోమరాజు మరియు బీజేపీ పార్టీ నుండి సుమారు 100 మంది కార్యకర్తలు ఎస్సీ సెల్ కన్వీనర్ సాల్మన్ రాజు, బాలరాజ్, కమలమ్మ, వెంకటష్, రాజు ఆధ్వర్యంలో కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి సమక్షంలో పార్టీ కండువా కప్పుకొని పార్టీలో చేరారు. ఈ సందర్భంగా హన్మంతన్న మాట్లాడుతూ ప్రజా సంక్షేమమే ప్రభుత్వం లక్ష్యమని అన్నారు..ఆదేవింధంగా ఎన్నికల ముందు ప్రజలకు ఇచ్చిన హామీ ప్రకారం ఆరు గ్యారెంటీలను ప్రభుత్వం అమ లు చేస్తూ వస్తుందని, తెలిపారు. ప్రతి తెల్ల కార్డుదారునికి సన్న బియ్యం పంపిణీ చేస్తున్న ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వం అని గుర్తు చేశారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న రేషన్ కార్డుల పంపిణీ, ఏ ప్రభుత్వం చేయని పనిని ప్రజా ప్రభుత్వం పేద ప్రజలకు అందించడం జరుగుతుందన్నారు. కాలనీ సంక్షేమ అభివృద్ధి లో తాను ఎల్లప్పుడు ముందు ఉంటానని హన్మంతన్న తెలియచేసారు.

## బిజినెస్

### అండమాన్ లో ఆయిల్ ఇండియాకు జాక్‌పాట్




**న్యూఢిల్లీ:** అండమాన్ తీర ప్రాంత సముద్ర గర్భంలోనూ సహజ వాయువు (గ్యాస్) నిక్షేపాలు బయట పడుతున్నాయి. అండమాన్ దీవుల తూర్పు ప్రాంతంలో తీరానికి 17 కిలోమీటర్ల దూరంలో ఉన్న సముద్రంలో ప్రభుత్వ రంగ కంపెనీ ఆయిల్ ఇండియా లిమిటెడ్ (ఓఐఎల్)కి సహజ వాయువు నిక్షేపాల జాడ లభించింది. ఈ ప్రాంతంలో తవ్విన ఒక అన్వేషణాత్మక బావిలో 295 మీటర్ల లోతులో గ్యాస్ నిక్షేపాల జాడ లభించినట్టు ఓఐఎల్ వెల్లడించింది. అయితే ఈ బావి నుంచి రోజుకు ఎంత మొత్తంలో గ్యాస్ లభించే అవకాశం ఉందనే విషయంపై కంపెనీ ఇంకా ఒక అంచనాకు రాలేదు. నిర్ణీత 2,650 మీటర్లు తవ్వితే గానీ దీనిపై ఒక అంచనాకు రాలేమని అధికార వర్గాలు చెప్పాయి. ఆంధ్రప్రదేశ్, కాకినాడలోని లేబొరేటరీలో జరిపిన పరీక్షల్లో ఈ గ్యాస్‌లో 87 శాతం వరకు మిథేన్ ఉన్నట్టు తేలినట్టు ఆయిల్ ఇండియా తెలి పింది. అండమాన్ దీవులకు సమీపంలో మయన్మార్, ఇండోనేషియా తీరాల్లో ఇప్పటికే భారీ చమురు, గ్యాస్ నిక్షేపాలు బయటపడ్డాయి. దీంతో అండమాన్, నికోబార్ దీవులు, వాటి తీర ప్రాంతంలోనూ భారీగానే చమురు, గ్యాస్ నిక్షేపాలు ఉండే అవకాశం ఉందనే అంచనాలు వెలువడుతున్నాయి. ఇటీవల వెలువడిన 'ఇండియా హైడ్రోకార్బన్ రిసోర్స్ అసెస్‌మెంట్ స్టడీ' నివేదిక ప్రకారం చూసినా, ఈ ప్రాంతంలో దాదాపు 37.1 కోట్ల టన్నుల చమురుకు సమానమైన చమురు, గ్యాస్ నిక్షేపాలు ఉండే అవకాశం ఉందని తెలుస్తోంది. దీంతో ప్రభుత్వ రంగంలోని ఓఎన్‌జీసీ, ఓఐఎల్ కంపెనీలు రూ.3,200 కోట్ల పెట్టుబడితో ఈ ప్రాంత సముద్ర జలాల్లో చమురు, గ్యాస్ నిక్షేపాల కోసం అన్వేషణ ప్రారంభించాయి. కాగా కేంద్ర పెట్రోలియం శాఖ మంత్రి హర్‌దీప్ సింగ్ పురి కూడా అండమాన్ ప్రాంతంలో భారీగానే చమురు, గ్యాస్ నిక్షేపాలు ఉండే అవకాశం ఉందని ఇటీవల వెల్లడించిన సంగతి తెలిసిందే.

### అక్కడ బంగారం ధర రూ.2.23 లక్షలు..!



ప్రపంచవ్యాప్తంగా బంగారం ధరలు రోజురోజుకు పెరిగిపోతున్నాయి. ఇటీవల కాలంలో స్థిర ఆదాయం సమకూర్చే కమోడిటీ మార్కెట్లపైపు పెట్టుబడిదారులు మొగ్గు చూపుతున్నారు. అందులో భాగంగా బంగారం ధరల్లో మార్పులు వస్తున్నాయని నిపుణులు చెబుతున్నారు. అంతర్జాతీయ మార్కెట్లో బంగారం ధర ఔన్స్ కు 3,759 డాలర్ వద్ద ట్రేడవుతోంది. భారత్‌కు సరిహద్దున ఉన్న నేపాల్‌లోనూ బంగారానికి మంచి డిమాండే ఉంటుంది. దీంతో ఇక్కడ బంగారం ధర ప్రస్తుతం టోలాకు (11.66 గ్రాములు) రూ.2,23,200 (నేపాలీ రూపాయలు) లకు చేరింది. భారత రూపాయితో పోలిస్తే నేపాలీ రూపాయి విలువ తక్కువగా ఉంటుంది. ఒక్క భారత రూపాయి 1.6 నేపాలీ రూపాయలకు సమానం. ఇక భారత్ విషయానికి వస్తే బంగారం ధరలు గత వారం రోజులుగా స్థిరమైన పెరుగుదలను చూశాయి. కాలానుగుణ డిమాండ్, స్థూల ఆర్థిక అనిశ్చితి కారణంగా విస్తృత జాతీయ, ప్రపంచ ధోరణికి అనుగుణంగా పసిడి ధరలు ఎగిశాయి. హైదరాబాద్, విజయవాడ, విశాఖపట్నం వంటి నగరాలు సహా రెండు తెలుగు రాష్ట్రాల్లో ప్రస్తుతం 24 క్యారెట్ల బంగారం ధర గ్రాముకు రూ .11,548 వద్ద ఉంది. ఇది వారం క్రితం ఉన్న రూ .11,215 తో పోలిస్తే రూ .333 పెరిగింది. అంటే తులానికి (10 గ్రాములు) రూ.3300 పెరిగి రూ.1,15,480 కి చేరింది. మరోవైపు 22 క్యారెట్ల బంగారం ధర గ్రాముకు రూ.305 పెరిగి రూ.10,280 నుంచి రూ.10,585కు చేరుకుంది. వారం రోజుల్లో తులం బంగారం ధర ఏకంగా రూ.3050 పెరిగి రూ.1,05,850 లకు ఎగిసింది.

# సెలబ్రిటీలకు షాక్ ఇవ్వబోతున్న ఈడీ..!

## రూ.కోట్ల విలువైన ఆస్తులను అటాచ్ చేసేందుకు సన్నాహాలు!

ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ పలువురు క్రీడాకారులతో పాటు నటీనటులకు చెందిన రూ.కోట్ల విలువ చేసే ఆస్తులను స్వాధీనం చేసుకునేందుకు సన్నాహాలు చేస్తోంది. ఆన్‌లైన్ బెట్టింగ్, గేమింగ్ ప్లాట్‌ఫామ్ వన్ ఎక్స్‌బెట్ కు సంబంధించిన కేసులో మనీలాండరింగ్ నిరోధక చట్టం కింద కేంద్ర ఏజెన్సీ ఈ చర్యలు తీసుకోబోతున్నది. ఆ కంపెనీ నుంచి వచ్చిన డబ్బులను చాలామంది సెలబ్రిటీలు ఉపయోగిస్తున్నట్లుగా ప్రాథమిక దర్యాప్తులో వెల్లడైందని ఈడీ అధికారులు పేర్కొన్నారు. చట్టం ప్రకారం.. అటాచ్ చేయబడే ఆస్తుల్లో భారత్‌తో పాటు విదేశాల్లోనూ అనేక ఆస్తులను గుర్తించినట్లు సమాచారం. ఎండార్స్‌మెంట్ ఫీజులను ఉపయోగించడాన్ని చట్టం దృష్టిలో 'క్రిమినల్ ఇన్‌కం' ఈడీ పరిగణిస్తోంది. ఆన్‌లైన్ బెట్టింగ్ కంపెనీల నుంచి వచ్చిన ఎండార్స్‌మెంట్ ఫీజులను ఉపయోగించి అనేక మంది సెలబ్రిటీలు ఆస్తులను కొనుగోలు చేస్తున్నారని ఏజెన్సీ దర్యాప్తులో తేలింది. ఈడీ నిఘాలో ఉన్న ఆస్తుల్లో భారత్‌తో పాటు విదేశాల్లో ముఖ్యంగా యూఏఈలో స్థిరచరాస్తులు ఉన్నాయి. ప్రస్తుతం సెంట్రల్ ఏజెన్సీ ప్రస్తుతం ఆస్తులను పరిశీలిస్తుండగా.. త్వరలోనే తాత్కాలిక అటాచ్‌మెంట్ కోసం ఉత్తర్వులు జారీ చేయనున్నారు. అవసరమైన ఆమోదం కోసం ఈ ఆర్డర్ పీఎంఎల్ఏ అథారిటీకి పంపనున్నారు. ఆమోదం లభిస్తే ప్రత్యేక కోర్టులో ఈడీ చార్జిషీట్ దాఖలు చేయనున్నది. ఆయా ఆస్తులను శాశ్వతంగా జప్తు చేయనున్నారు. అయితే, గత కొద్దిరోజులుగా ఈడీ పలువురు ప్రముఖ క్రికెటర్లతో పాటు




సినీ నటులను ప్రశ్నించిన విషయం తెలిసిందే. ఈడీ జాబితాలో మాజీ క్రికెటర్లు యువరాజ్ సింగ్, సురేష్ రైనా, రాబిన్ ఉతప్ప, శిఖర్ ధావన్, నటుడు సోను సూద్, తృణమూల్ కాంగ్రెస్ మాజీ ఎంపీ మిమి చక్రవర్తి, బెంగాలీ నటుడు అంకుష్ హజ్రా పేర్లు సైతం ఉన్నారు. అదే సమయంలో పలువురు సోషల్ మీడియా ఇన్‌ఫ్లుయెన్సర్లు సైతం ఈడీ రాడార్‌లో ఉన్నారు. ఆన్‌లైన్ బెట్టింగ్ కేసులో వారిని కూడా ఈడీ ప్రశ్నించింది. పీఎంఎల్ఏ సెక్షన్ 50 కింద ఏజెన్సీ ప్రశ్నిస్తోంది. బ్యాంకు ఖాతాలు, లావాదేవీలకు సంబంధించిన పత్రాలను కూడా ఈడీ పరిశీలిస్తున్నది. ఈడీ ఆన్‌లైన్ బెట్టింగ్ కంపెనీని ఎలా సంప్రదించారు? ఏ ఛానెల్ ద్వారా (హవాలా/బ్యాంకింగ్) చెల్లింపు జరిగింది? భారతదేశంలో లేదా విదేశాల్లో చెల్లింపులు జరిగాయా? ఆర్థిక లావాదేవీ సమయంలో భారత్‌లో ఆన్‌లైన్ బెట్టింగ్ చట్టవిరుద్ధమని తెలుసా? అని ఈడీ ఆయా సెలబ్రెటిలను ప్రశ్నించింది. ఆన్‌లైన్ బెట్టింగ్ కోసం ఉపయోగించే ప్లాట్‌ఫారమ్‌లు, కంపెనీల నుంచి పొందిన ఎండార్స్‌మెంట్ ఫీజుల ద్వారా సంపాదించిన ఏదైనా ఆస్తి నేరం మార్గంలో వచ్చిన ఆదాయమేనని ఈడీ వర్గాలు పేర్కొంటున్నాయి. ఏజెన్సీ ఆయా ఆస్తులను స్వాధీనం చేసుకుని నిందితులపై కఠిన చర్యలు తీసుకోనున్నది. బాలీవుడ్ నటి ఊర్వశి రౌతేలా సైతం భారత్ %ూఅవశదీవ్% బ్రాండ్ అంబాసిడర్‌గా ఉన్న విషయం తెలిసిందే. ఈ కేసులో ఈడీ ఆమెకు సైతం సమన్లు జారీ చేసింది. ఊర్వశి విదేశీ పర్యటనలో ఉన్నందున ఈడీ విచారణకు హాజరు కాలేదు. అదే సమయంలో పలువురు ఆటగాళ్లతో పాటు నటీనటులు వాంగ్మూలం ఇవ్వలేదు. భారత్‌లో ఆన్‌లైన్ బెట్టింగ్ నియంత్రణలో ఉంది. %ూఅవశఎవ్% ద్వీప దేశమైన కురాకోలో నమోదైన కంపెనీ. వెబ్‌సైట్, మొబైల్ యాప్ దాదాపు 70 భాషల్లో అందుబాటులో ఉంది. రూ.వేలకోట్ల విలువైన బెట్టింగ్ జరిగే ఈ ప్లాట్‌ఫామ్‌పై ఇప్పటి వరకు ఈడీ నేరుగా ఎలాంటి వ్యాఖ్యలు చేయలేదు. కానీ, ఇటీవల భారత ప్రభుత్వం ఆన్‌లైన్ గేమింగ్‌ను నిషేధిస్తూ ఒక చట్టాన్ని చేసింది. ఓ అంచనా ప్రకారం.. నిషేధానికి ముందు భారతదేశంలో దాదాపు 22 కోట్ల మంది వినియోగదారులు వివిధ ఆన్‌లైన్ బెట్టింగ్ యాప్‌లకు కనెక్ట్ అయ్యారు. ఇందులో సగం క్రమం తప్పకుండా యాక్టివ్‌గా ఉండేవారని సమాచారం.

# ఒక్క క్లిక్ చాలు.. వెంటనే చేతిలో ఫొటో

మునుపటి రోజుల్లో ఫొటో అంటే ఒక్క క్లిక్ చాలు. వెంటనే ఆ ఫొటో చేతిలోనే ఉండేది. వేలకొద్దీ బ్లర్‌లు, సెల్ఫీ డిలీట్స్, ఎడిట్స్ ఏమీ ఉండేవి కాదు. ఆ మ్యాజిక్‌ను మళ్లీ మన చేతిలో తేవడానికి వచ్చింది %-% ఇన్స్టాక్స్ మినీ ఇవో ప్రీమియం ఎడిషన్! ఇది కేవలం కెమెరా మాత్రమే కాదు, ప్రింటర్ కూడా. ఒక్క క్లిక్‌తో ఫొటో తీయవచ్చు, అదే క్షణంలో ప్రింట్ చేసుకోవచ్చు. పది లెన్స్ ప్రభావాలు, పది ఫిల్మ్ ప్రభావాలు %-% మొత్తం వంద రకాల మూడ్‌లలో మీ ఫోటోలు తీర్చిదిద్దుకోవచ్చు. రెట్రో లుక్ డిజైన్, డయల్స్‌తో పాత కెమెరా ఫీల్‌కు కొత్త స్పర్శ ఇస్తుంది. అంతేకాదు, డైరెక్ట్ ప్రింట్ ఫీచర్‌తో మొబైల్ నుంచి ఫోటోలు నేరుగా ప్రింట్ చేయవచ్చు. ధర రూ. 19,999. రోజుల్లో స్కూల్ నుంచి వచ్చి బ్యాగ్ మూలన పడేసి, భోజనం కూడా మరచిపోయి గేమ్ కన్సోల్ ఆన్ చేసిన క్షణాలు గుర్తున్నాయా? మారియోలో ప్రిన్సెస్ కోసం పరిగెత్తిన ఆ ఉత్సాహం, కాంట్రాలో లైఫ్ పోయినప్పుడు మనసులో పడిన ఆ బాధ%-% ఇవన్నీ మళ్లీ నిజం కానున్నాయి. 'బెలోక్సీ ఎ5 హ్యాండ్‌హెల్డ్ గేమ్ కన్సోల్' అంటే కేవలం ఒక గాడ్జెట్ కాదు, అది 90ల నాటి బాల్యపు మజాను తిరిగి మన చేతిలో పెట్టే జాదూ బాక్స్. ఇందులో ఏకంగా 500 క్లాసిక్ గేమ్స్. చేతిలో పట్టుకుని ఆడినా సరే, టీవీకి కనెక్ట్ చేసి పెద్ద స్క్రీన్‌పై ఆడినా సరే, ఆ పాత రెట్రో ఫీల్ కచ్చితంగా వస్తుంది. రాత్రిళ్లు దుప్పట్లో దాక్కుని, లైట్ ఆఫ్ చేసి ఆడిన ఆ సీక్రెట్ మజాను కూడా ఇది మళ్లీ జ్ఞాపకం చేస్తుంది. ధర కేవలం రూ.758 మాత్రమే!

**అప్పటి రోబో పెట్!**

ప్రస్తుత పిల్లలు ఆడుతున్న ఆర్టిఫిషియల్ రోబో ఫ్రెండ్స్, డిజిటల్ టాయ్స్ కంటే బెటర్‌గా అప్పట్లో ఒక నిజమైన డిజిటల్ ఫ్రెండ్ ఉండేది. అది అప్పటి అందరి ఫేవరెట్ పెట్%-% టమాగొచ్చి! అప్పట్లో అది కేవలం ఒక గేమ్ కాదు, నిజంగా మనకున్న డిజిటల్ పెట్ ఫ్రెండ్. దానికి తిండి పెట్టాలి, స్నానం చేయించాలి, బయటికి తీసుకెళ్లాలి, ఆటలు ఆడించాలి%-% ఇవన్నీ మన బాధ్యతే! ఇప్పుడా పెట్ కొత్త కలర్ స్క్రీన్, టచ్ బటన్స్, కెమెరా, గేమ్స్ అన్నీ కలిపి మరింత అప్‌డేట్ అయి మన చేతిలోకి వచ్చేసింది%-% బాండై అమెరికా టమాగొచ్చి పిక్స్ %-% స్కై పర్పుల్ ఎడిషన్! ఇందులో మీరు మీ పెట్‌తో




సెల్ఫీలు తీయొచ్చు, వంటలు చేయించవచ్చు, ఫ్రెండ్స్ టమాగొచ్చిలతో కలిసి ప్లే డేట్స్‌కి వెళ్లొచ్చు, గిఫ్ట్‌లు మార్చుకోవచ్చు. పదిహేడుకు పైగా గేమ్స్‌లో ఆడి పాయింట్స్ సంపాదించి, మీ పెట్‌కి కావలసిన ఫర్నిచర్, ఫుడ్, యాక్సెసరీస్ కొనిపెట్టొచ్చు. ధర రూ.9,831.

# తిలక్ వర్మ అదరహో... ఆసియా కప్ మనదే..

- ఫైనల్లో పాక్‌పై టీమిండియా థ్రిల్లింగ్ విక్టరీ!
- ఆసియా కప్ 2025 ఫైనల్లో పాకిస్థాన్‌పై భారత్ ఘన విజయం
- 5 వికెట్ల తేడాతో గెలిచి ఛాంపియన్‌గా నిలిచిన టీమిండియా
- నాలుగు వికెట్లతో పాక్‌ను దెబ్బతీసిన స్పిన్నర్ కుల్దీప్ యాదవ్
- అజేయ అర్ధశతకంతో జట్టును గెలిపించిన తిలక్ వర్మ
- కీలక సమయంలో రాణించిన శివమ్ దూబే
- దుబాయ్ వేదికగా జరిగిన ఉత్కంఠభరిత ఫైనల్




ఆసియా కప్ 2025లో భారత జట్టు ఛాంపియన్‌గా అవతరించింది. దుబాయ్ అంతర్జాతీయ క్రికెట్ స్టేడియంలో ఆదివారం జరిగిన ఉత్కంఠభరిత ఫైనల్ మ్యాచ్‌లో చిరకాల ప్రత్యర్థి పాకిస్థాన్‌పై 5 వికెట్ల తేడాతో టీమిండియా అద్భుత విజయం సాధించింది. బౌలింగ్‌లో కుల్దీప్ యాదవ్ మాయాజాలం చేయగా, బ్యాటింగ్‌లో యువ ఆటగాడు తిలక్ వర్మ అజేయ హాఫ్ సెంచరీతో జట్టును విజయతీరాలకు చేర్చాడు. 147 పరుగుల ఛేజింగ్ లో టీమిండియా 19.4 ఓవర్లలో 5 వికెట్లకు 150 పరుగులు చేసింది. 147 పరుగుల సాధారణ లక్ష్యంతో బరిలోకి దిగిన భారత్‌కు ఆరంభంలోనే గట్టి ఎదురుదెబ్బ తగిలింది. అభిషేక్ శర్మ (5), కెప్టెన్ సూర్యకుమార్ యాదవ్ (1), శుభ్‌మన్ గిల్ (12) స్వల్ప స్కోర్లకే పెవిలియన్ చేరడంతో 20 పరుగులకే 3 వికెట్లు కోల్పోయి కష్టాల్లో పడింది. ఈ క్లిష్ట సమయంలో తిలక్ వర్మ (69 నాటౌట్), సంజూ శాంసన్ (24)తో కలిసి ఇన్నింగ్స్‌ను చక్కదిద్దే ప్రయత్నం చేశాడు. శాంసన్ ఔటయ్యాక క్రీజులోకి వచ్చిన శివమ్ దూబే (33)తో కలిసి తిలక్ వర్మ కీలక భాగస్వామ్యం నెలకొల్పాడు. దూబే కేవలం 22 బంతుల్లో 2 ఫోర్లు, 2 సిక్సర్లతో వేగంగా ఆడి మ్యాచ్‌ను భారత్ వైపు తిప్పాడు. చివర్లో దూబే ఔటైనా, తిలక్ వర్మ సంయమనంతో ఆడి జట్టును గెలిపించాడు. పాక్ సీనియర్ పేసర్ హారీస్ రవూఫ్ విసిరిన చివరి ఓవర్లో టీమిండియా విజయానికి 10 పరుగులు అవసరం కాగా... తిలక్ వర్మ ఓ సిక్సర్ కొట్టడంతో మ్యాచ్ భారత్ వైపు మొగ్గింది. రింకూ సింగ్ విన్నింగ్ షాట్ గా ఫోర్ కొట్టడంతో భారత్ టోర్నీ విజేతగా అవతరించింది. అంతకుముందు టాస్ గెలిచి బౌలింగ్ ఎంచుకున్న భారత్... పాకిస్థాన్‌ను కట్టడి చేసింది. పాక్ ఓపెనర్లు సాహిబ్జాదా ఫర్హాన్ (57), ఫఖర్ జమాన్ (46) రాణించినా, మిగతా బ్యాటర్లు విఫలమయ్యారు. ముఖ్యంగా భారత స్పిన్నర్ కుల్దీప్ యాదవ్ 4 ఓవర్లలో 30 పరుగులిచ్చి 4 కీలక వికెట్లు పడగొట్టి పాక్ పతనాన్ని శాసించాడు. అతనికి తోడుగా జస్ప్రీత్ బుమ్రా, అక్షర్ పటేల్, వరుణ్ చక్రవర్తి తలా రెండు వికెట్లు తీయడంతో పాకిస్థాన్ 19.1 ఓవర్లలో 146 పరుగులకే ఆలౌట్ అయింది. భారత బౌలర్ల సమష్టి ప్రదర్శన, ఆ తర్వాత తిలక్ వర్మ బాధ్యతాయుతమైన ఇన్నింగ్స్‌తో టీమిండియా ఆసియా కప్‌ను కైవసం చేసుకుంది. భారత్ ఆసియా కప్ గెలవడం ఇది 9వ సారి కావడం విశేషం. కాగా, ఈసారి ఆసియా కప్ లో భారత్, పాకిస్థాన్ జట్లు మూడు సార్లు తలపడగా, అన్నింటా భారత జట్టే విజయం సాధించింది. ఆసియా కప్ చరిత్రలో భారత్-పాక్ జట్లు ఫైనల్ లో తలపడడం ఇదే మొదటిసారి కాగా, భారత్ తన ఆధిపత్యాన్ని నిరూపించుకుంది.

## స్పోర్ట్స్

### టీమిండియాకు ఇద్దరు కొత్త సెలక్టర్లు



భారత పురుషుల సీనియర్ క్రికెట్ జట్టు సెలక్షన్ కమిటీలో రెండు మార్పులు జరిగాయి. ఎస్.శరత్, సుబ్రతో బెనర్జీ స్థానాల్లో ఇద్దరు టీమిండియా మాజీ క్రికెటర్లు సెలక్టర్లుగా నియమితులయ్యారు. అజిత్ అగార్కర్ నేతృత్వంలోని సెలక్షన్ కమిటీలో ప్రజ్ఞాన్ ఓజా, రుద్ర ప్రతాప్ సింగ్ చేరారు. ముంబైలో ఆదివారం జరిగిన భారత క్రికెట్ నియంత్రణ మండలి సర్వసభ్య సమావేశంలో బోర్డు ప్రజ్ఞాన్ ఓజా, ఆర్పీ సింగ్‌ల నియామకాన్ని ఖరారు చేసింది. కాగా ఖాళీ అయిన సెలక్టర్ల పోస్టులకు ఈ నెల ఆరంభంలో బీసీసీఐ దరఖాస్తులు ఆహ్వానించిన విషయం తెలిసిందే.

**అర్హతలు ఇవే**

బీసీసీఐ నిబంధనల ప్రకారం.. సెలక్టర్‌గా ఎంపిక కావాలంటే.. అంతర్జాతీయ స్థాయిలో కనీసం ఏడు టెస్టులు లేదంటే 30 ఫస్ట్‌క్లాస్ మ్యాచ్‌లు లేదా 10 వన్డేలు, 20 ఫస్ట్‌క్లాస్ మ్యాచ్‌లు ఆడి ఉండాలి. అంతేగాక ప్రొఫెషనల్ క్రికెట్‌కు రిటైర్మెంట్ ప్రకటించి కనీసం ఐదు సంవత్సరాల వ్యవధి పూర్తై ఉండాలి. అంతేకాదు గత ఐదేళ్ల కాలంలో బీసీసీఐకి సంబంధించిన ఏ క్రికెట్ కమిటీలోనూ భాగమై ఉండరాదు.

**ఇద్దరూ టీమిండియా బౌలర్లే**

ఇక ఒడిశాకు చెందిన 39 ఏళ్ల ప్రజ్ఞాన్ ఓజా టీమిండియా తరఫున 24 టెస్టులు, 18 వన్డేలు, ఆరు టీ20 మ్యాచ్‌లు ఆడాడు. ఈ ఎడమచేతి వాటం స్పిన్నర్ టెస్టుల్లో 113, వన్డేల్లో 21, టీ20లలో పది వికెట్లు పడగొట్టాడు. 2008 నుంచి 2013 వరకు అంతర్జాతీయ క్రికెట్ ఆడిన ఓజా.. 2015లో ఐపీఎల్‌కు రిటైర్మెంట్ ప్రకటించాడు. మరోవైపు.. ఉత్తరప్రదేశ్ లెఫ్టార్మ్ పేసర్ ఆర్పీ సింగ్ అంతర్జాతీయ స్థాయిలో 14 టెస్టులు, 58 వన్డేలు, 10 టీ20లు ఆడి.. ఆయా ఫార్మాట్లలో 40, 69, 15 వికెట్లు కూల్చాడు. 2005లో టీమిండియా తరఫున అరంగేట్రం చేసిన ఆర్పీ సింగ్.. 2011లో భారత్ తరఫున చివరి మ్యాచ్ ఆడేశాడు. ఇక 2016లో ఐపీఎల్‌కు కూడా గుడ్‌బై చెప్పేశాడు.


**వారికి మొండిచేయి**

ఈ నేపథ్యంలో అన్ని అర్హతలు కలిగి ఉన్నందున ప్రజ్ఞాన్ ఓజా, ఆర్పీ సింగ్ టీమిండియా జాతీయ సెలక్టర్లుగా ఎంపికయ్యారు. సౌత్ జోన్ నుంచి ఓజా దరఖాస్తు చేసుకోగా.. సెంట్రల్ జోన్ నుంచి ఆర్పీ సింగ్ సెలక్టర్ రేసులో నిలిచాడు. వీరితో పాటు ప్రవీణ్ కుమార్, అమేయ్ ఖురాసియా, ఆశిశ్ విన్‌స్టన్ జైదీ, శక్తి సింగ్ పోటీ పడగా.. ఓజా, ఆర్పీ సింగ్ మాత్రమే సఫలమయ్యారు.


# కామెంటరీ బాక్స్‌లోనూ మహిళలే..

# మిథాలీ, అంజుమ్ చోప్రాకు ఛాన్స్

మహిళల వన్డే ప్రపంచ కప్ పోటీలకు కౌంట్‌డౌన్ మొదలైంది. మరో రెండు రోజుల్లో అహ్మదాబాద్ స్టేడియం వేదికగా మెగా టోర్నీ ప్రారంభం కానుంది. మహిళా సాధికారితను చాటేలా ఈ ప్రపంచకప్‌ను నిర్వహించాలని అంతర్జాతీయ క్రికెట్ మండలి భావిస్తోంది. అందుకే.. ఇప్పటికే పూర్తిగా మహిళా అంపైర్లు, రిఫరీలతో కూడిన బృందాన్ని ఎంపిక చేసింది. ఇప్పుడు కామెంటటేర్స్‌గానూ అతివలకే పెద్ద పీట వేసింది ఐసీసీ. భారత వెటరన్ మిథాలీ రాజ్‌తో పాటు పలువురు మాజీ క్రికెటర్లు తమదైన వ్యాఖ్యానంతో అభిమానులను అలరించనున్నారు. భారత్, శ్రీలంక ఆతిథ్యమిస్తున్న వరల్డ్ కప్ పోటీలతో మహిళా క్రికెట్‌లో కొత్త అధ్యాయం మొదలపెట్టింది ఐసీసీ. విజేతలకు ఇచ్చే ప్రైజ్‌మనీని భారీగా పెంచడమే కాకుండా పూర్తిగా మహిళా బృందంతో కూడిన అంపైర్లు, రిఫరీలను ఎంపికచేసింది. ఇక కామెంటరీ బాక్స్‌లోనూ మహిళలకే అధిక ప్రాధాన్యం ఇచ్చింది. ఈసారి మెగా టోర్నీ మ్యాచ్‌ల సందర్భంగా మాజీ క్రికెటర్లు తమదైన విశ్లేషణతో సందడి చేయనున్నారు. ఇందులో టీమిండియా మాజీలు మిథాలీ రాజ్, సనా మిర్, అంజుమ్ చోప్రా లకు



చోటు దక్కింది. వరల్డ్ కప్ విజేతలైన మెల్ జోన్స్, ఇషా గుహ, స్టాసీ అన్ కింగ్, జులియా ప్రైస్‌కూడా కామెంటరీ ప్యానెల్‌లో ఉన్నారు. 'స్వదేశంలో వరల్డ్ కప్ మ్యాచ్‌లను వీక్షించడం నిజంగా గొప్ప అనుభూతి. ప్రపంచ క్రికెట్లో ఇదొక వేడుక మాత్రమే కాదు భావితరం అమ్మాయిలకు స్ఫూర్తిగా నిలిచే టోర్నీ. మాజీ క్రికెటర్‌గా ప్రపంచ కప్‌లో భాగం కావడంచాలా సంతోషంగా ఉంది. కామెంటరీ బాక్స్ నుంచి ఆటకు సంబంధించిన అప్‌డేట్స్ పంచుకునేందుకు ఉత్సాహంగా ఎదురుచూస్తున్నా' అని మిథాలీ వెల్లడించింది. ప్రపంచ కప్ కామెంటేటర్స్ బృందంలోకి వరల్డ్ కప్ హీరోలను తీసుకుంది ఐసీసీ. వీళ్లలో దినేశ్ కార్తిక్, అరోన్ ఫించ్, కార్లోస్ బ్రాత్‌వైట్ వంటి పలువురు దిగ్గజ ఆటగాళ్లు ఉన్నారు. అలానే.. రెగ్యులర్ కామెంటేటర్లు కటే మార్టిన్, ఇయాన్ బిషప్, నాటాష ఫర్రంట్, రస్సెల్ అర్నాల్డ్.. నటాలీ జెర్మనోస్, అలాన్ విల్కిన్స్, కాస్ నాయుడు, రౌనక్ కపూర్, జతిన్ సప్రూలు సైతం తమ కామెంటరీతో ఫ్యాన్స్‌ను అలరించనున్నారు.




# ధన పిశాచి వచ్చేస్తుంది..

## సుధీర్ బాబు జటాధర నుంచి సోనాక్షి సిన్హా లుక్ వైరల్

హిట్టు, ప్లాపులతో సంబంధం లేకుండా చేసే యాక్టర్లలో ఒకరు టాలీవుడ్ నటుడు సుధీర్ బాబు ఈ టాలెంటెడ్ యాక్టర్ నటిస్తోన్న సూపర్ న్యాచురల్ థ్రిల్లర్ జటాధర వెంకట్ కల్యాణ్ కథనందిస్తూ దర్శకత్వం వహిస్తున్నాడు. ఈ మూవీ నవంబర్ 7న తెలుగు, హిందీ భాషల్లో గ్రాండ్‌గా విడుదల కానుంది. కాగా మేకర్స్ తాజాగా ఈ మూవీ సాంగ్ అప్‌డేట్ అందించారు. ఈ విజయదశమి అక్టోబర్ 1 ధన పిశాచి వస్తుంది. చెడు నయా అవతారాన్ని చూసేందుకు రెడీగా ఉండండి.. అంటూ మేకర్స్ సోనాక్షి సిన్హా పోస్టర్‌ను విడుదల చేశారు. పోస్టర్ చూస్తుంటే ఇందులో సోనాక్షి సిన్హా డబ్బు పిచ్చి ఉన్న వ్యక్తి పాత్రలో కనిపించబోతున్నట్టు తెలుస్తోంది. మొత్తానికి తాజా లుక్‌తో సినిమాపై హైప్ అమాంతం పెంచేస్తున్నారు మేకర్స్. ఇటీవలే ఈ మూవీ నుంచి సోల్ ఆఫ్ జటాధర ట్రాక్ ప్రోమోను విడుదల చేయగా.. ఓం నమ : శివాయ్ అంటూ సాగుతున్న ప్రోమో గూస్‌బంప్స్ తెప్పిస్తోంది. ఇప్పటికే లాంచ్ చేసిన పోస్టర్లలో ఓ వైపు శివుడు మరోవైపు చేతిలో త్రిశూలాన్ని పట్టుకున్న సుధీర్‌బాబు, ఇంకోవైపు ఉగ్రరూపంలో కనిపిస్తున్న సోనాక్షి సిన్హా లుక్స్ సినిమాపై అంచనాలు పెంచేస్తున్నాయి. ఈ మూవీలో బాలీవుడ్ భామ సోనాక్షి సిన్హా ఫీ మేల్ లీడ్ రోల్ పోషిస్తుండగా.. శిల్పా శిరోద్కర్ కీలక పాత్రలో నటిస్తోంది.

# ఫ్యామిలీతో కలిసుండట్లే.. సెపరేట్‌గా జీవిస్తున్నా..




మెగా హీరో వరుణ్ తేజ్– లావణ్య త్రిపాఠి ఈ మధ్యే పేరెంట్స్‌గా ప్రమోషన్ పొందారు. ఈ జంటకు మగపిల్లాడు జన్మించాడు. అత్తగా ప్రమోషన్ పొందడంతో నిహారిక ఆనందానికి అవధుల్లేకుండా పోయాయి. తాజాగా ఓ ఇంటర్వ్యూలో పాల్గొన్న నిహారిక అత్తగా ఫుల్ బిజీ అయ్యానంటోంది. ఆమె మాట్లాడుతూ.. మా అన్నకు కొడుకు పుట్టినప్పటినుంచి నాకెవరూ పనులు చెప్పడం లేదు.

సెపరేట్‌గా ఉంటున్నా..

ఎందుకంటే నేనెప్పుడూ వాడిని ఎత్తుకునే ఉంటున్నాను. లేకపోతే నీళ్లు తీసుకురాపో, ఆ పని చేయి అంటూ ఏదో ఒకటి చెప్తూనే ఉంటారు. వాడు పెద్దయ్యాక యాక్టర్ అవుతానంటే మాత్రం కచ్చితంగా నా బ్యానర్‌లోనే సినిమా తీస్తాను. ప్రస్తుతం నేను సెపరేట్‌గా ఉంటున్నాను. అలా అని కుటుంబానికి దూరంగా ఉండను. రెండురోజులకోసారైనా కచ్చితంగా ఇంట్లోవాళ్లందరినీ కలుస్తాను. ఎందుకంటే వీళ్లే నా జీవితం. హీరోయిన్‌గా సినిమా చేస్తా కుటుంబసభ్యుల ముందుకు వెళ్లానంటే నా ఒత్తిడినంతా మర్చిపోతాను. నా మొదటి సినిమా 'ఒక మనసు'లో నేనంత బాగా నటించలేదు. ఆ మూవీ కోసం నేను చాలా కష్టపడ్డాను. కానీ, అప్పుడు నాకు 20 ఏళ్లే! హీరోయిన్‌గా ఏదైనా మంచి సినిమా ఆఫర్ వస్తే చేయాలనుకుంటున్నాను. ఈ మధ్య వచ్చినవాటిలో మిరాయ్ మూవీ నచ్చింది. ఇటీవలే పుస్తకాలు చదవడం కూడా మొదలుపెట్టాను అని నిహారిక చెప్పుకొచ్చింది.

# పవర్ స్టార్ మానియా ..

## రెండు రోజుల్లో వంద కోట్ల కలెక్షన్స్ రాబట్టిన ఓజీ



పవర్ స్టార్ పవన్ కల్యాణ్ లేటెస్ట్ గ్యాంగ్‌స్టర్ డ్రామా బాక్సాఫీస్ వద్ద సెన్సేషన్ క్రియేట్ చేస్తోంది. భారీ అంచనాల నడుమ రిలీజ్ అయిన ఈ సినిమా, తొలి రోజు నుంచే పవర్‌ఫుల్ కలెక్షన్లతో దూసుకెళ్తోంది. అభిమానులు ఎంతగానో ఎదురుచూసిన ఈ చిత్రానికి అనూహ్యమైన స్పందన లభిస్తోంది. ఫస్ట్ డే ప్రీమియర్స్‌తో కలిపి %ా+% సినిమా వరల్డ్‌వైడ్ ?154 కోట్ల గ్రాస్ కలెక్షన్స్ నమోదు చేయడం పవన్ కెరీర్‌లోనే సరికొత్త రికార్డుగా నిలిచింది. బిగ్గెస్ట్ ఓపెనింగ్ డే గ్రాస్ కలెక్షన్స్‌లో పవన్‌కి ఇదే అత్యధికం. రెండు రోజుల ఇండియా కలెక్షన్స్ చూస్తే.. ప్రీమియర్స్ కలెక్షన్: ?21 కోట్లు, ఫస్ట్ డే (గురువారం): ?63.75 కోట్లు, సెకండ్ డే (శుక్రవారం): ?19.25 కోట్లు మొత్తంగా 2 రోజుల్లో ఇండియాలో నెట్ కలెక్షన్లు: ?104 కోట్లు.ఈ ఫీటుతో పవన్ తన కెరీర్‌లోనే వేగంగా ?100 కోట్ల క్లబ్‌లోకి ఎంట్రీ ఇచ్చిన హీరోగా నిలిచారు. పవన్ కల్యాణ్ క్రేజ్ దేశాన్ని దాటి విదేశాల్లోనూ స్పష్టంగా కనిపిస్తోంది. ఓవర్సీస్ బాక్సాఫీస్ వద్ద %ా+% తొలి రోజు నుంచే 4 మిలియన్ డాలర్ల మార్క్ అందుకొని, రెండో రోజు 4.2 మిలియన్ డాలర్స్ దాటి దూసుకెళ్తోంది. త్వరలోనే 5 మిలియన్ మార్క్ చేరే అవకాశం ఉందని ట్రేడ్ వర్గాలు విశ్లేషిస్తున్నాయి. డైరెక్టర్ సుజీత్ పవన్ ఫ్యాన్స్‌కు కావాల్సినటువంటి స్టైల్, యాక్షన్, ఎమోషన్ అన్నీ సమతుల్యంగా మిళితం చేశారు. పవన్ యాక్టింగ్, ఆయన గంభీరత, స్టైల్ స్క్రీన్ మీద చూసి చప్పట్లు కొట్టించేలా ఉన్నాయి. పవర్‌ఫుల్ డైలాగ్స్, ఎలివేషన్స్‌కు ఎస్.ఎస్. తమన్ అందించిన బ్యాక్‌గ్రౌండ్ స్కోర్, పాటలు గూస్‌బంప్స్ తెప్పించాయి. పవన్ సరసన ప్రియాంక మోహన్ కథానాయికగా నటించగా, విలన్ పాత్రలో ఇమ్రాన్ హష్మీ నటించి మెప్పించారు. ప్రకాష్ రాజ్, అర్జున్ దాస్, శ్రియా రెడ్డి, హరీష్ ఉత్తమన్ ముఖ్య పాత్రల్లో నటించారు.ఈ రికార్డ్ పట్ల సోషల్ మీడియాలో ఫ్యాన్స్ తెగ సంతోషం వ్యక్తం చేస్తున్నారు. "ఇది మాస్ రాంపేజ్%ొ% రికార్డుల మోత" అంటూ కామెంట్స్ చేస్తున్నారు. "ఇదే పవన్ మ్యానియా అంటూ రచ్చ చేస్తున్నారు.



# 'స్పిరిట్' వైరల్.. ప్రభాస్ తండ్రిగా 'స్టార్ హీరో'!

హీరో ప్రభాస్ డైరెక్టర్ సందీప్‌రెడ్డి వంగా కాంబినేషన్‌లో వస్తున్న భారీ చిత్రం 'స్పిరిట్'... ఈ ప్రాజెక్ట్ గురించి ప్రకటన వచ్చిన సమయం నుంచి ఎలాంటి వార్త వచ్చినా సరే క్షణాల్లోనే వైరల్ అయిపోతుంది. అయితే, తాజాగా ఈ చిత్రానికి సంబంధించిన ఒక వార్త సోషల్ మీడియాలో ట్రెండ్ అవుతుంది. ఈ మూవీలో ప్రభాస్ తండ్రిగా మెగా హీరో నటించబోతున్నట్లు వార్తలు వస్తున్నాయి. ఈ సినిమాలో త్రిప్తి డిమ్రి హీరోయిన్‌గా నటిస్తున్న విషయం తెలిసిందే. సోషల్ మీడియాలో వస్తున్న తాజా నివేదికల ప్రకారం.. స్పిరిట్ చిత్రంలో మెగాస్టార్ చిరంజీవి నటిస్తున్నారని తెలుస్తోంది. ఈ ప్రాజెక్ట్ షూటింగ్ కోసం ఇప్పటికే ఆయన డేట్స్ ఇచ్చారని, ఈ సినిమాలో ప్రభాస్ తండ్రిగా ఆయన కనిపిస్తారని సమాచారం. ఇందులో ఆయన పాత్రకు చాలా ప్రాముఖ్యత ఉంటుందని టాక్. సందీప్‌రెడ్డి యానిమల్ సినిమాలో కూడా తండ్రి పాత్రకు చాలా ఎక్కువ ప్రాధాన్యతే ఉంటుంది. ఇదే క్రమంలోనే స్పిరిట్ మూవీలో ప్రభాస్ ఫాదర్ పాత్రకు కూడా ఎక్కువ స్పేస్ ఉంటుందని ఇండస్ట్రీలో ప్రచారం ఉంది. సందీప్ రెడ్డికి ఇష్టమైన నటుడు చిరంజీవి ఆయనతో ఒక ఫుల్ లెన్త్ సినిమా ఛాన్స్ వస్తే చేయాలని ఉందని కూడా చెప్పారు. ఇంతలో ఇలా స్పిరిట్‌లో చిరు భాగమైతే ఆయన సంతోషానికి హద్దులు ఉండవని చెప్పవచ్చు. సందీప్ ఆఫీస్‌తో పాటు తన ఇంట్లో కూడా చిరు ఫోటో ఉంటుంది. అంతలా మెగాస్టార్‌ను సందీప్‌రెడ్డి ఇష్టపడుతాడు. చిరంజీవి కూడా సందీప్, ప్రభాస్ ఇద్దరినీ చాలా ఇష్టపడుతారు. ఈ కాంబినేషన్ సెల్యులాయిడ్‌పై స్థిరపడితే.. ఇంకేముంది బాక్సాఫీస్ కలెక్షన్స్ మోత మోగాల్సిందే.. ఈ కాంబినేషన్ సినిమా వ్యాపారం పరంగా కూడా పాన్ ఇండియా రేంజ్‌లో చాలామందిని ఆకర్షిస్తుంది. అదనంగా, ఈ చిత్రంలో ప్రభాస్, సంజయ్ దత్ అన్నదమ్ములుగా కనిపిస్తారని ప్రచారం కూడా జరుగుతోంది. వారిద్దరూ ఇప్పటికే రాజా సాబ్ కోసం పనిచేస్తున్నారు. ఇప్పుడు, అందరి మనస్సులో వచ్చే పెద్ద ప్రశ్న ఏమిటంటే, చిరంజీవి ఈ చిత్రంలో భాగం కావడానికి ఖచ్చితంగా అంగీకరిస్తారా? ఇదే సందేహం చాలామందిలో ఉంది. నిజమే అయితే, ఫ్యాన్స్‌కు పండగే అవుతుంది. ప్రస్తుతానికి విశ్వంభర, మన శంకర వర ప్రసాద్ సినిమాలతో చిరంజీవి బిజీగా ఉన్నారు. రామ్ చరణ్, సందీప్ కాంబినేషన్‌లో ఒక సినిమా రానుందన కూడా కొద్దిరోజులుగా ప్రచారం ఉంది. అయితే, పెద్ది సినిమా తర్వాత ఈ మూవీ ఉంటుందని టాక్.



# అనుదీప్‌తో సినిమా చేస్తున్నా.. కామెడీ చేయడం చాలా కష్టమైన పని

శ్రీవిష్ణు నటించిన అల్లూరి సినిమాతో తెలుగు ప్రేక్షకులకు హాయ్ చెప్పింది అస్సామీ సుందరి కయాదు లోహర్ . ఈ ఏడాది ప్రదీప్ రంగనాథన్ నటించిన డ్రాగన్ మూవీతో కోలీవుడ్‌లోకి ఎంట్రీ ఇచ్చింది. ఈ ముద్దుగుమ్మ జాతిరత్నాలు డైరెక్టర్ అనుదీప్‌తో సినిమా చేస్తుందట. ఈ విషయాన్ని ఓ ఇంటర్వ్యూలో షేర్ చేసుకుంది. అంతేకాదు కామెడీ చేయడం ఎంత కష్టమో చెప్పింది కయాదు లోహర్. నేను అనుదీప్ డైరెక్షన్‌లో వస్తోన్న ఓ సినిమాలో నటిస్తున్నా. ఈ మూవీ పూర్తిగా కామెడీ బ్యాక్‌డ్రాప్‌లో సాగుతుంది. సినిమాలోని చాలా డైలాగ్స్ షూటింగ్ స్పాట్‌లో ఆలోచించి రాసినవే. ప్రతీ ఐదు నిమిషాలకోసారి వచ్చే సీన్ కొత్తగా చాలా ఎంటర్‌టైనింగ్‌గా ఉంటుందంటూ చెప్పుకొచ్చింది కయాదు లోహర్. కామెడీ చేయడం చాలా కష్టమైన పని. ఎందుకంటే నేను అనుదీప్ సార్‌తో ఓ సినిమా చేస్తున్నా. కామెడీ చాలా కష్టమని తెలుసుకున్నా. ఎందుకో నాకు తెలియదు కానీ దానికి భాష కూడా ముఖ్యమే. మీకు భాష తెలిసినప్పుడు దాని అర్థమేంటో.. ఆ సంస్కృతి ఏంటో మీకు తెలుస్తుంది. తద్వారా కామెడీ కూడా సహజంగానే వస్తుంది. సంస్కృతితోపాటు ప్రేక్షకుల నాడి తెలుసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉంటుంది. నాకు నవ్వించే స్వభావం ఉందని నమ్ముతా. కానీ కామెడీ చేయాల్సి వస్తే మాత్రం అది చాలా కష్టమైన పని. అది షూటింగ్ చేసేటప్పుడు చాలా చాలా కష్టంగా ఉంటుంది. ప్రతీ పంచ్ సరిగ్గా వేయాలి.. ప్రతీ టేక్‌ను సరైన విధంగా వచ్చేలా చూసుకోవాలి. కామెడీ అనేది స్క్రిప్ట్‌పై ఆధారపడే కాకుండా స్పాట్‌లో ఆయన (అనుదీప్)చాలా డైలాగ్స్‌తో రాస్తుంటారు. నాకు ఒక డైలాగ్ ఉందంటే మళ్లీ ఐదు నిమిషాల తర్వాత మరో డైలాగ్ వస్తుంటుంది. ఈ సంభాషణలు, కామెడీ ప్రతీ సారి కొత్తగా మారుతూనే ఉంటాయి. ఒక నా భాష (అస్సామీ)లో కామెడీ చేస్తే అంత కష్టం కాదు. కానీ వేరే భాషలో చేయాలంటే చాలా కష్టం అంటూ చెప్పుకొచ్చింది కయాదు లోహర్. ఇప్పుడీ కామెంట్స్ నెట్టింట వైరల్ అవుతుండగా.. ఇంతకీ అనుదీప్ కయాదు లోహర్‌ను ఎలా చూపించబోతున్నాడన్నది సర్వత్రా ఆసక్తి నెలకొంది. కయాదు లోహర్ 2021లో ముగిల్‌పేట అనే కన్నడ మూవీతో ఇండస్ట్రీలోకి ఎంట్రీ ఇచ్చింది. ఆ తర్వాత మలయాళంలో పాథోన్‌పథం నూట్టుండు సినిమాలో నటించిన ఈ బ్యూటీ అనంతరం శ్రీ విష్ణు సరసన 'అల్లూరి' చిత్రంతో టాలీవుడ్‌లోకి ఎంట్రీ ఇచ్చింది. మరోవైపు మరాఠీలో కూడా నటించింది.

Printed and Published by V. Srinivas Reddy on behalf of M/s Sai Krishna Publications, Owned by M/s Sai Krishna Publications Printed at Sree Seshasai Enterprises, Plot No. 98/1, Co-operative Industrial Estate, IDA, Gandhinagar, Quthbullapur Mandal, Medchal-Malkajgiri Dist, Telangana. Published at Plot No. 3, Flat No.13, Surya Saroj Apartments, HUDA Complex, Saroornagar Ranga Reddy District.(Hyd) - 500 035, Telangana. Editor : V. SRINIVAS REDDY, cell:9440231967 RNI No. APTEL/2010/36516, prajajyothiadilabad@gmail.com